

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శుక్రవారం 25-7-2025 పేజీలు: 20




## నిర్వాహకుల నీచక బుద్ధి..!

- దేముడు పేరుతో దందా లో సిద్ధహస్తులు
- నమూనా ఆలయ నిర్వహకుల టార్గెట్ కోట్లాది రూపాయలు..?
- సీతారాముల కళ్యాణం నిర్వహణ టిక్కెట్ల ద్వారా భారీ వసూళ్లు..?
- ఇప్పటికే ఎంట్రీ టికెట్ ద్వారా రూ.5 కోట్లు వసూలు చేసిన నిర్వాహకులు ?
- కొంతమంది బ్రోకర్లకు లంచాలు..
- ఆలయ సెట్ నిర్మాణంలో పెట్టుబడి పెడితే రెండంతలు వస్తుందని ఎరా
- ఒక వ్యక్తి దగ్గర రూ. 32 లక్షలు దోపిడీ
- తాజాగా విశాఖలో కూడా నిర్వాహకులపై కేసులు నమోదు
- ముందస్తు బెయిల్ కోసం ప్రయత్నాలు

7వ పేజీలో



రూ. 32 లక్షలు నష్టపోయిన బాధితుడు




## ఇచ్ఛాపురం పోస్టాఫీసులో రూ. కోట్లలో స్వాహా?

**శ్రీకాకుళం/టెక్కలి, జూలై 24, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఇండియన్ పోస్టల్ సర్వీస్ అంటే ప్రజలకు ఒక ప్రగాఢ విస్వాసం. ఆ సంస్థలో పొదుపు చేస్తే భద్రత, బ్యాంకుల కంటే అధిక వడ్డీ వస్తుందని ప్రజలు ఇండియన్ పోస్టాఫీస్ శాఖల్లో ఫిక్సిడ్ డిపాజిట్లు, ఆర్డీలు, ఇన్సూరెన్సు వంటి పథకాల కింద డబ్బులను దాచుకుంటూ వస్తున్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేస్తూ, ప్రతిష్టాత్మకమైన సంస్థకు చెడ్డపేరు తెస్తూ అర్ధరాత్రే కోటీశ్వరులవ్వాలన్న అత్యాశ, దుర్బుద్ధి కలిగిన కొంతమంది ఉద్యోగులు ' కంచే చేనుమేసిన చందాన' అడపాదడపా నిధులను స్వాహా చేస్తూ పట్టుబడి ఉద్యోగాలను సైతం కోల్పోయిన వారు న్నారు. ఇటు వంటి సంఘటనలు టెక్కలి హెడ్పోస్టాఫీసు పరిధిలో ఉన్న కొన్ని సబ్ పోస్టాఫీసుల్లోను టెక్కలి హెడ్ పోస్టాఫీసులో గతంలో జరిగిన సందర్భాలు లేక పోలేదు. ఇదిలా ఉండగా తాజాగా ఇచ్ఛాపురం సబ్ పోస్టాఫీసులో కోట్లాది రూపాయలు గోల్మాల్ చేసి డబ్బులను స్వాహా చేసినట్టు అత్యంత విశ్వసనీయంగా తెలిసింది. ఈ కుంభకోణంలో సూత్రధారులు పాత్రధారులుగా ఉన్న 5 గురి సిబ్బందిని విధుల నుండి తాత్కాలికంగా తప్పించి సిబిఐతో విచారణ చేయిస్తున్నట్టు తెలుస్తోంది. ఇందులో ప్రధాన పాత్రధారులుగా ఉన్న ఉద్యోగుల్లో వాటాలు కుదరక 15 రోజుల క్రితం ' పబ్లిక్ గ్రీవె న్స్ సెల్ ' ఫిర్యాదు చేయయడంతో విషయం వెలుగులోకి వచ్చినట్టు తెలుస్తోంది. సూప రింటిండెంట్ ఆఫ్ పోస్టల్ శ్రీకాకుళం రంగంలోకి దిగి ధర్యాప్తును ముమ్మరం చేసినట్టు తెలుస్తోంది. కేంద్ర ప్రభుత్వ సంస్థ కనుక ఇటువంటి అవకతవలు జరిగితే సిబిఐ రంగంలో దిగి నేర పరిశోధన చేస్తుందని పోస్టల్ వర్గాలు పేర్కొంటున్నాయి.

### స్వాహా జరిగిందిలా?

సాంకేతికత అభివృద్ధిలో బాగంగా బ్యాంకుల మాదిరి పోస్టాఫీసుల్లో సైతం నెట్ బ్యాంకింగ్, ఆన్లైన్ ద్వారా డిపోజిట్లు, విత్డ్రా చేసుకొనే వీలును వినియోగదార్లకు పోస్టల్ శాఖ కల్పించింది. ఇదే అదునుగా భావించి కంప్యూటర్ పరిజ్ఞానం బాగా ఉండి నిధులు స్వాహా చెయ్యాలన్న (తరువాయి 2వ పేజీలో)

## మలేరియా, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



2వ పేజీలో

ప్రకాశరావుపేట వీధుల్లో సందర్శించి పారిశుధ్య పరిస్థితులను పరిశీలించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్

పితానిదిబ్బ అంగన్వాడీ చిన్నారులతో, ప్రకాశరావుపేట పాఠశాల విద్యార్థులతో మాటామంతి

అల్లిపురం అర్బన్ పీహెచ్సీ సందర్శన, రికార్డుల తనిఖీ.. రోగులతో వైద్య సేవలపై ఆరా




## యువకుడుపై ఖాకీ థర్డ్ డిగ్రీ.?

2వ పేజీలో



2వ పేజీలో

## జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

మేయర్ పీలా

## విశాఖ మెట్రోకు తొలి అడుగు..

నేడు టెండర్ల ప్రక్రియ ప్రారంభం



6వ పేజీలో

(మొదటి పేజీ తరువాయి)

## రూ. కోట్లలో స్వాహా

దురాశ పరులైన ఒకరిద్దరు ఉద్యోగులు ఇతర సిబ్బందితో చనువుగా ఉంటూ వారి ఐడిల ద్వారా, లేదా కొందరు ఔట్సోర్సింగ్ సిబ్బందిని వినియోగించుకొని డెడ్లైన (లావాదేవీలు జరగని) అకౌంట్లను బతికించి ఆ అకౌంట్ల ద్వారా వారికి అనుకూలంగా ఉన్న లేదా వారి బ్యాంక్ అకౌంట్లకు డబ్బులను మళ్లించారు. ఈ పద్ధతి ద్వారా ఎంత కాలంగా, ఎన్ని కోట్లు స్వాహా చేశారో తెలియాల్సి ఉంది. దర్యాప్తులో భాగంగా గత ఆరు నెలల అకౌంట్లను పరిశీలించగా రెండున్నర కోట్లకు పైగా స్వాహా చేశారని ప్రాథమికంగా గుర్తించినట్టు విశ్వసనీయంగా తెలుస్తోంది. అయితే ఈ డబ్బులు వ్యక్తులు దాచుకు న్న డిపాజిట్ల నుండా లేదా ప్రభుత్వ నిధుల నుండా అని తేలాల్సి ఉంది. గతంలో టెక్కలి హెడ్పోస్టాఫీసులో ఒక ఉద్యోగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం వంటి నిధులను స్వాహా చేసి తుదకు రికార్డులనే తగల బెట్టినట్టు గతంలో ప్రచారం జరిగింది. ఏది ఏమైనా పోస్టల్ శాఖపై ఉన్న విశ్వసనీయతను కాపాడుతూ, ప్రజల నిధులకు భరోసా ఇచ్చి, తప్పుచేసి న వారి నుండి స్వాహా చేసిన డబ్బును రాబట్టుకొని భవిష్యత్లో ఎవరూ ఇటివంటి దురాగ తాలకు పాల్పడేందుకు భయపడేలా చట్టపరమైన చర్యలు తీసుకోవలసి ఉంది.

### వార్షిక తనిఖీలు, పర్యవేక్షణ ఏమైనట్టు? :

జిల్లా ఉన్నతాధికారులు, డివిజన్ స్థాయి అధికారులు వార్షిక తనిఖీల్లో భాగంగా సబ్ పోస్టాఫీసులను, బ్రాంచి పోస్టాఫీసులను తనిఖీ చేస్తుంటారు. ఈ తనిఖీలు తూతూ మంత్రంగా జరగడంతో 'చేతులు కాలాక ఆకులు పట్టు కున్న 'చందంగా ఉద్యోగులు చేసిన అవినీతి ఆలస్యంగా వెలుగులోకి వచ్చినా ఆశించిన ప్రయోజనం దక్కడం లేదన్న విమర్శలు ఉన్నాయి. వార్షిక తనిఖీలు అన్నికోణాల్లో పగడ్బందీగా జరిగితే ప్రజా ధనానికి భద్రత ఉంటుందని పలువురు భావిస్తున్నారు.

## జీవీఎంసీ ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా కాపాడండి

### మేయర్ పీలా

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)



జీవీఎంసీ ఆస్తులు అన్యా క్రాంతం కాకుండా కాపా డాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధి కారులను ఆదేశించారు. గురువారం ఆయన జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జీవీఎంసీ ముఖ్య పట్టణ ప్రణాళిక అధికారి ప్రభాకర్ లతో కలిసి జీవీఎంసీ ప్రధాన కార్యాలయం సమావేశ మందిరంలో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా కాపాడవలసిన బాధ్యత పట్టణ ప్రణాళిక అధికారుల పై ఉందని తెలిపారు. జి వి ఎం సి పరిధిలో జోనల్ వారీగా ఎన్ని ఖాళీ స్థలాలు, పార్కులు ఉన్నాయని, వాటిలో ఆక్రమణకు గురైన స్థలాలు, కోర్టు కేసులు , తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అన్ని జోన్లలో కలిపి 48 కోర్టు కేసులకు సంబంధించిన పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కోర్టు కేసులు ఉన్న స్థలాల యొక్క డాక్యుమెంటేషన్ సరైన పద్ధతిలో కోర్టులో ప్రవేశ పెట్టడం ద్వారా ఆయా స్థలాలను మనం కాపాడుకోగలుగుతామని పేర్కొన్నారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాల పరిరక్షణకు ఆయా జోనల్ అధికారులు బాధ్యత తీసుకొని పరిరక్షించాలన్నారు. ఫుట్ పాతులు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నందున చాలావరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ఫుట్ పాత్ ల ఆక్రమణలను వెంటనే తొలగించాలని మేయర్ ఆదేశించారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీ ఆస్తుల పరిరక్షణకు పట్టణ ప్రణాళిక అధికారులు కృషి చేయాలని, ఖాళీ స్థలాలు, పార్కులు ఆక్రమణ జరగకుండా కాపాడాలని, కోర్టు కేసులో ఉన్న స్థలాల యొక్క వివరాల తోపాటు ఆక్రమణ జరిగిన ప్రాంతాల యొక్క ఫొటోలు మేయర్ తో కలిసి పరిశీలించడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రక్కన ప్రభుత్వ స్థలం ఆక్రమించి వ్యాపారాల నిర్వహిస్తున్న వారికి భారీ స్థాయిలో అపరాధ రుసుము వసూలు చేసి ఆయా దుకాణాలను తొలగించాలని, భవన నిర్మాణదారులు రోడ్డుపై నిర్మాణ సామాగ్రి అయిన రాళ్లు,ఇసుక, సిమ్మెంటు వంటివి వేసేవారి నుండి అపరాధ రుసుము వసూలు చేసి వెంటనే ఆ డెబ్రిస్ ను తొలగించాలని ఆదేశించారు. ఆక్రమణలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో చాలా ఫిర్యాదులు వస్తున్నందున ఆక్రమణలపై ప్రత్యేక దృష్టి చారించి వాటిని నియంత్రించాలని అధికారులను ఆదేశించారు. లే అవుట్ లలో జీవీఎంసీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా పార్కులు, జిమ్ లు,ఆట స్థలాలు, టెన్నిస్ కోర్టు లాంటివి ఏర్పాటు చేసి ఫీజులు వసూలు చేసే వాటిని గుర్తించి వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.

# యువకుడుపై ఖాకీ థర్డ్ డిగ్రీ?

- కేసులో ముద్దాయి కి చిత్ర హింసలు..!
- వైద్యులు పరీక్షలలో బయట పడ్డ థర్డ్ డిగ్రీ!
- న్యాయమూర్తి ముందు తనపై జరిగిన దాడిని వివరించిన యువకుడు..!!
- పోలీసుల తీరుపై మండిపడిన జడ్జి..?
- అదేమీ లేదని చెప్పుకొస్తున్న పోలీసులు
- ఇద్దరు అధికారుల మధ్య కోల్డ్ వార్‌తో సీపీకి తలనొప్పులు
- రచ్చ రచ్చ చేసింది పోలీసులే అంటూ పోలీసు గోడలు ఆరోపణ..!

(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

విశాఖ పోలీసుల తీరుపై రాను రాను విమర్శలు ఎక్కువవుతున్నాయి. సిపి ఆదేశాలను పక్కనపెట్టి ఇష్టానుసారంగా పోలీసు సిబ్బంది వ్యవహరిస్తున్నారు. పోలీస్ స్టేషన్ కు ఏదైన ఫిర్యాదు వచ్చినప్పుడు రెండు వైపుల నుంచి విచారణ జరపాల్సిన పోలీసులు ఒకరి వైపే అనుకూలంగా వ్యవహరిస్తూ మరొకరిని టార్గెట్ చేస్తూ వస్తున్నారు. ఈ సందర్భంలో పోలీసు అధికారులు అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారు. చట్టాన్ని పూర్తిస్థాయిలో తమ చేతుల్లోకి తీసుకొని దూకుడుగా వ్యవహరిస్తున్నారు. ఇటువంటి పోలీసు అధికారులు నగరంలో ఆయా పోలీస్ స్టేషన్లలో ఉండటం విచారకరం. తాజాగా కొందరు పోలీసులపై కూడా ఇటువంటి ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఓ బాలికను ప్రేమ పేరుతో వేధిస్తున్నాడని బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో సదరు యువకుడు పై పొక్సో కేసు నమోదుచేసిన పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉంది కానీ అసలు విషయం స్టేషన్లోనే జరిగింది. ఆ స్టేషన్లో పోలీసు సిబ్బంది ఆ యువకుడి చిత్ర హింసలు కు గురి చేసి పరుసంగా కాలితో అక్కడ తన్నినట్లు ఆరోపణలు వస్తున్నాయి.ఈ కేసులో ముద్దాయిని కోర్టులో హాజరు పరిచినప్పుడు ముద్దాయి తనపై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించారని తన మర్మాంగంపై కాల్చి కాలితో తన్నారని వివరించినట్లు సమాచారం!! దీంతో న్యాయమూర్తి సీరియస్ అయ్యి పోలీసుల దాష్టికాన్ని ప్రశ్నించినట్లు భోగట్టా.స్టేషన్లో ముద్దాయిలపట్ల ఇలా వ్యవహరించడం సరికాదంటూ మొట్టికాయలు పెట్టినట్లు తెలుస్తోంది.ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి,నిజ నిర్ధారణ జరిగితే పోలీసుల పై కూడా కేసులు నమోదు చేయాలని న్యాయమూర్తి ఆదేశించినట్లు సమాచారం!! దీంతో పోలీసులు తల పట్టుకోవడం జరిగింది. విషయం నగర పోలీస్ కమిషనర్ దృష్టికి వెళ్లడంతో ఆయన కూడా మండిపడినట్లు తెలుస్తుంది. పోలీసులపై గతంలో కూడా పలు ఆరోపణలు వచ్చాయి.నిందితుల పట్ల చాలా నిర్దయగా ప్రవర్తిస్తూ, వారిని టార్చర్ పెడుతూ ఉంటారని, స్వయంగా బాధితులు చెబుతున్నారు. ఇప్పుడు తాజాగా ఈకేసు పోలీసు స్టేషన్ పోలీసులకు మరో సమస్య చుట్టుకుంది.

### అసలేం జరిగిందంటే..

రంగరీజు వీధిలో ఉంటున్న గుజ్జి చంద్రశేఖర రెడ్డి చిన్న కుమార్తె(16) బీవీకే కళాశాలలో ఇంటర్మీడియట్ రెండవ సంవత్సరం చదువుతుంది. అదే ప్రాంతంలో ఉంటున్న మహంతి రామకృష్ణ అనే యువకుడితో సన్నిహితంగా మెలుగుతూ వస్తుంది. ఈ క్రమంలోనే ఈనెల 20న ఆ యువకుడు మద్యం మత్తులో వారి ఇంటికి వచ్చి తాను ప్రేమిస్తున్న మీ చిన్న అమ్మాయిని తనతో పాటుగా బయటకి పంపించాలని వీరంగం చేశాడు.బాలిక కుటుంబ సభ్యులు గట్టిగా నిలదీసి అడిగేసరికి ఆ యువకుడు అక్కడి నుంచి వెళ్లిపోయాడు. వెంటనే బాలిక తల్లిదండ్రులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. విచారణ చేసిన పోలీసులు ఆ యువకుడిపై పొక్సో కేసు నమోదు చేశారు. అతనిని అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు.

### యువకుడి మర్మాంగాన్ని కాల్చిన పోలీసులు ?..

తమ అదుపులో ఉన్న ఆ యువకుడు పై పోలీసులు థర్డ్ డిగ్రీ ఉపయోగించారని ఆరోపణలు వచ్చాయి. స్టేషన్ అధికారి ఆదేశాలతో అక్కడ పని చేస్తున్న రైటర్ ఆ యువకుడు మర్మాంగంపై అగర్బత్తి తో కాల్చి తర్వాత అక్కడే కాలితో తన్నినట్లు నిందితుడు చెప్పినట్లు తెలుస్తోంది!! కోర్టులో హాజరు పరిచే ముందు ఆ యువకుడిని కేజీహెచ్ తరలించి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కు ఆ యువకుడు తనపై జరిగిన థర్డ్ డిగ్రీ పేరిట తనపై జరిగిన దాడి మొత్తం చెప్పడం జరిగింది. డాక్టర్ కూడా ఇతని ప్రైవేట్ పార్ట్ పై గాయాలు ఉన్నట్లు లిఖిత పూర్వకంగా ఇచ్చినట్లు తెలుస్తోంది. సదరు నిందితుడు కూడా కోర్టులో ఇదే విషయాన్ని న్యాయమూర్తి ముందు వెల్లడించనట్లు సమాచారం. థర్డ్ డిగ్రీ పేరుతో పోలీసులు చేసిన దాష్టికంపై న్యాయమూర్తి ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది!.

### పోలీసులపై విచారణ జరపాలి.?..

థర్డ్ డిగ్రీ పేరుతో నిందితుడి ప్రైవేట్ పార్టును గాయపరిచిన పోలీసులు పూర్తిస్థాయిలో అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకొని నిందితులను ఇష్టం వచ్చినట్లు వేధించడంతో ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు నిగ్గి తేల్చి సంబంధిత పోలీసులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు కోరుతున్నాయి!!

### సీపీ చర్యలు తీసుకుంటారా ?

చాక్లెట్ సీఐకు సీపీ చాలా అనుకూలంగా ఉంటారనే విమర్శలు వస్తున్నాయి. అందువల్ల సిపి ఈ ఘటనపై స్పందించిన పోలీసులపై పెద్దగా ఎటువంటి చర్యలు తీసుకోవడం జరగదు అంటూ పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. చాక్లెట్ సీఐ ను ఏరి కోరి మరి వేరే స్టేషన్ నుంచి తీసుకువచ్చిన రైటర్ ఈ వ్యవహారంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అతనే ఆ యువకుడు మర్మాంగంపై అగరబత్తితో కాల్చి, కాలితో తన్నినట్లు తెలుస్తుంది. ఇదే విషయాన్ని ఆ యువకుడు కేజీహెచ్ లో పరీక్షించిన డాక్టర్ ముందు అలాగే కోర్టులో జడ్జి ముందు స్పష్టం చేసినట్లు తెలుస్తోంది.

సిపి దీనిపై స్పందించి ఆరోపణలు ఎదుర్కొంటున్న స్టేషన్ రైటర్ తో పాటు అలాగే చాక్లెట్ సీఐపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉందా అనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి.వాస్తవానికి ఏసిపి..సీఐ ల మధ్య పెద్ద కోల్డ్ వార్ నడుస్తోందని అక్కడ సిబ్బందే గుసగుసలాడు కుంటున్నారు.ఫాక్స్ కేసులో ఏసిపి స్థాయి అధికారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలి.. అలాగే నిందితులను పరిధి పోలీసులు కోర్టు కు అప్పజెప్పే వరకు చాలా బద్రం గా వ్యవహరించాలి..కానీ మర్డర్ కేసులో ముద్దాయి లేక రౌడీ షీటర్ లపై థర్డ్ డిగ్రీ ఉపయోగించి ఎంత దారుణంగా కొట్టడం పై నేడు మరోసారి విశాఖ సీపీ చెడ్డ పేరు తీసుకొచ్చారు..!ఇప్పటికైనా ముగ్గురు అధికారులపై చర్యలు తీసుకోవాలని స్టేషన్ మళ్ళీ ప్రక్షాళన చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## మలేరియా, ఇతర సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**విశాఖపట్నం, జూలై 24, మేజర్ న్యూస్:** వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అధికారులను, వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. పారిశుద్ధ్య చర్యలు పక్కాగా చేపట్టాలని, డ్రెయిన్లు ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా మలేరియా వ్యాప్తి చెందకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని చెప్పారు. గురువారం స్థానిక ప్రకాశరావుపేట వీధుల్లో జీవీఎంసీ ప్రధాన మెడికల్ అధికారి నరేశ్ కుమార్, ఇతర అధికారులు, వైద్య సిబ్బందితో కలిసి పర్యటించిన జిల్లా కలెక్టర్ అక్కడ పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల కూడా సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. ఈ క్రమంలో దోమలు వ్యాప్తి చెందకుండా స్ప్రేయింగ్, ప్రాథమిక వైద్య సేవలు, పారిశుద్ధ్య చర్యలపై కలెక్టర్ సమీక్షించారు. క్రమం తప్పకుండా అన్ని రకాల చర్యలు చేపడుతున్నారా లేదా అనే అంశాలను ఆరా తీశారు. తరచూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, పరిస్థితులను బేరీజే వేసుకొని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. మలేరియా వ్యాప్తి కారకాలపై ప్రధాన దృష్టి సారించాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రకాశరావుపేటలోని జీవీఎంసీ ప్రాథమికోన్నత పాఠశాలను డీఈవో ఎన్. ప్రేమ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ సందర్శించారు. అక్కడ పరిస్థితులను గమనించారు. విద్యార్థులకు అందుతున్న బోధన తీరును పరిశీలించారు. రెండో తరగతి, పదో తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా ముచ్చటించిన ఆయన లెర్నింగ్ ఔట్ కమ్స్ పై ఆరా తీశారు. ఈ క్రమంలో రెండో తరగతి విద్యార్థిని చేత ప్రాథమిక సంఖ్యలను బోర్డుపై రాసి చదివించారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కలెక్టర్ అల్లిపురం పరిధి భీమ్ నగర్ లో ఉన్న అర్బన్ పీహెచ్సీని సందర్శించారు. మందులు, సిబ్బంది విధులకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. సమయపాలన పాటించాలని, రోగులకు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం సమీపంలోని పితానిదిబ్బ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులతో కాసేపు ముచ్చటించారు. పిల్లలకు నాణ్యమైన పౌష్టికాహారం అందజేయాలని నిర్వాహకులను ఆదేశించారు. సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ తో పాటు జీవీఎంసీ ప్రధాన మెడికల్ అధికారి నరేశ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్. ప్రేమ్ కుమార్, ఐసీడీఎస్ పీడీ, స్థానిక జెడ్.సి. ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.




## మాజీమంత్రి , శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ చొరవతో చెర్లోపలి ఉడా లేఔట్‌కు మోక్షం



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 24, మేజర్‌న్యూస్:** మాజీమంత్రి అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కృషితో ఏళ్ల తరబడి తమకు న్యాయం చేయాలని అంటూ తిరిగిన చెర్లోపల్లి లేఔట్ రైతులకు మంచి జరిగింది. ఇన్నాళ్టికి వారి కష్టాలు తీరే అవకాశం వచ్చింది. చెర్లోపల్లి లేఔట్ తిరిగి విఎంఆర్డిఏ లేఔట్ నిర్మాణానికి గురువారం కేబినెట్ లో ఆమోదం తెలిపిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. దీంతో తిరనున్న రైతుల 18 ఏళ్ల నిరీక్షణ.అనకాపల్లి నియోజకవర్గం, అనకాపల్లి పట్టణంలో గల చెర్లోపలి ఖండం విఎంఆర్డిఏ లేఔట్ గత 18 సంవత్సరాలనుండి అపరిస్కృతంగా వున్న ఈ సమస్య పై శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ బాధ్యతయుతంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తోను, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తోను, పట్టణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ తోను మాట్లాడి రైతులు 18 ఏళ్లుగా పడుతున్న ఇబ్బందులు, కష్టాలు గురించి వారికి వివరించి ఈ సమస్యకు పరిస్కారం చూపాలని కోరారు. 18 సంవత్సరాల కిందట 2007 లో ఉడా కి రైతులకు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ల్యాండ్ పులింగ్ లో 58 ఎకరాలకు గాను 48 ఎకరాల రైతులు భూములు ఇచ్చారు. గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఇప్పుడు విఎంఆర్టిఏ ఆ లేఔట్ నీ అభివృద్ధి చేయనున్నారు, అలాగే గతంలో జరిగిన 25 ఎకరాల ల్యాండ్ అక్విగేషన్ పై కూడా ఒక కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతులతో చర్చలు జరుపనున్నారు. అనకాపల్లి పట్టణంలోనే అపరస్కృతంగా నిలిచిపోయిన చెర్లోపల్లి లేఔట్ పనులు ప్రారంభించడానికి కృషిచేసిన ఎమ్మెల్యే కొణతాల తో పాటు అందరికీ అనకాపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ అధికార ప్రతినిధి దూలం గోపి, నూకంబికా అమ్మవారి దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీనూ, తెలుగుదేశం పార్టీ నాయకులు బిఎస్ ఎం.కె జోగినాయుడు,ఎన్టీఆర్ ఆసుపత్రి డైరెక్టర్ ఆళ్ల రామచంద్ర రావు,జనసేన పార్టీ నాయకులు బుద్ధ శ్రీను తదితరులు తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

## 9 చైన్ స్నాచింగ్ కేసుల్లో ముగ్గురు నిందితుల అరెస్టు



**కశింకోట, జులై 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలోని కశింకోట,ఎలమంచిలి,ఎస్ రాయవరం,మాకవరపాలెం, బుచ్చయ్యపేట మండలాల పోలీస్ స్టేషన్లు పరిధిలో 9 చైన్ స్నాచింగ్ దొంగతనాలకు సంబంధించి ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.వారి వద్ద నుంచి 26 లక్షల రూపాయలు విలువ చేసే 26 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. కశింకోట పోలీస్ స్టేషన్లో జరిగిన మీడియా సమావేశంలో అనకాపల్లి డి.ఎస్.పి శ్రావణి వివరాలు వెల్లడించారు. నర్సీపట్నం దగ్గర శివపురం గ్రామానికి చెందిన కర్రీ నాని రెడ్డి (31),ఎస్ రాయవరం మండలం వాకుపాడు గ్రామానికి చెందిన తారుతురి రమేష్ (30), మరో మైనర్ బాల నేరస్థుడు కలిసి ఐదు పోలీస్ స్టేషన్ల పరిధిలో 9 చైన్ స్నాచింగ్లు చేశారని వివరించారు. రోడ్డుపై నడిచే ఒంటరి మహిళలను టార్గెట్ చేసి నిందితులు చైన్ స్నాచింగ్ కు పాల్పడ్డారని వివరించారు. దొంగతనాలు కేసులు త్వరితవేగంగా ఛేదించడంలో ఎస్సైలు కే లక్ష్మణరావు, ఎం మనోజ్ కుమార్, కానిస్టేబులు డి. గోపి, బండారు శ్రీనివాసరావు, జి శ్రీనివాసరావు, బి. ఉమామహేశ్వం రావు, ఐటీ కోర్ కానిస్టేబుల్ బి దిలీప్ కుమార్ తో మూడు టీములుగా విభజించి కశింకోట నుండి నర్సీపట్నం వరకు ఉన్న సీసీ కెమెరాలు పరిశీలించిన మీదట 23 రోజుల్లో దొంగతనాలకు పాల్పడ్డ ముద్దాయిలను పట్టుకోవడంలో విజయం సాధించారని డిఎస్పి శ్రావణి తెలిపారు.

# స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై అపోహలొద్దు

## ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి ప్రసాద్



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 23, మేజర్‌న్యూస్:** విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటువంటి అపోహలు అవసరం లేదని, వీటి వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ జి ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ మేరకు స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడిస్తూ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో మార్చాలనే ప్రతిపాదనకు 2021 ఫిబ్రవరి లో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందని పేర్కొన్నారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్ 2021 ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగిన (హై వేల్యూ) గృహ వినియోగదారులకు కూడా అమర్చుతున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు.

ఎలాంటి అదనపు ఛార్జీల ఉండవు.స్మార్ట్ మీటర్ ఏర్పాటు సమయంలో వినియోగదారులు వాటి ఖరీదుకానీ, ఛార్జీలు కానీ, మామూళ్లు కానీ చెల్లించవలసిన అవసరం లేదని ఎస్ ఈ తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి ఇన్స్టాల్ మెంట్లు వసూలు చేయమని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారులపై విపరీత భారాలు పడతాయనే ఆందోళన అవసరం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పాత మీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు.

మరింత పారదర్శకత పెరుగుతుందిపాత మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా మరింత పారదర్శకత పెరుగుతుందని ఎస్ ఈ పేర్కొన్నారు. వినియోగదారులకు ప్రస్తుత విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, వినియోగాన్ని సరిపోల్చుకోవడానికి స్మార్ట్ మీటర్లు సహకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ కన్స్యూమర్ యాప్ ద్వారా 24%ఇ%7 కనెక్ట్ అయి ఉంటాయని, ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని చెప్పారు. పైగా అధిక వినియోగాన్ని నియంత్రించుకొంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకొనేందుకు సహకరిస్తాయని అన్నారు. పవర్ ట్రిప్ అయిన సమయంలో త్వరితగతిన గుర్తించి తద్వారా విద్యుత్ సరఫరాను వేగంగా పునరుద్దరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో వినియోగదారులకు సహాయపడటానికి సంబంధించిన వివిధ రకాల స్మార్ట్ వినియోగ అలెర్టను ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు. టారిఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) వారు నిర్ణయించిన టారిఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని పేర్కొన్నారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్ కు చేరవేస్తామని చెప్పారు. ఈ-బిల్ లో వినియోగదారులు వినియోగించిన యూనిట్లు, వాటికి చెల్లించవలసిన ఛార్జీలు మొదలైన వివరాలు సవివరంగా తెలియ చేస్తామన్నారు. విద్యుత్ వినియోగం, ఖర్చుపై పూర్తి నియంత్రణ వినియోగదారుల చేతుల్లో ఉండటం వలన విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో స్మార్ట్ మీటర్లు వినియోగదారులకు సహాయకరిస్తాయన్నారు.టోల్ ఫ్రీ నెంబర్ 1912 స్మార్ట్ మీటర్ ఏర్పాటుకు సంబంధించిన సందేహాల నివృత్తికోసం వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించవచ్చని ఎస్ ఈ జి ప్రసాద్ తెలిపారు.

# హైడ్రో పవర్ ప్లాంట్ అనుమతులు తక్షణమే రద్దు చేయాలి

- మొండికేస్తే ప్రభుత్వాల అంతు చూస్తాం
- సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరావు
- చింతలపూడిలో భారీ బహిరంగ సభ



**దేవరాపల్లి, జులై 24, మేజర్‌న్యూస్:** గిరిజనుల జీవితాలను సర్వనాశనం చేసే హైడ్రో పవర్ ప్లాంట్ కోసం ఇచ్చిన అనుమతులను, జీవో నెంబర్ 51 ని తక్షణమే రద్దు చేయాలని సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. అదానికి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ పేరుతో అమ్మకానికి పెట్టడంపై ప్రజా పోరాటం సాగిద్దామని ఆయన పిలుపునిచ్చారు. అనంతగిరి, దేవరాపల్లి మండలాల పరిసరాలలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతిలిస్తూ ప్రభుత్వం జారీచేసిన జీవో నెంబర్ 51ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండిగా వ్యవహరిస్తే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని శ్రీనివాసరావు హెచ్చరించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టులను వ్యతిరేకిస్తూ గిరిజనులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా దేవరాపల్లి మండలంలోని చింతలపూడిలో గురువారం మధ్యాహ్నం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. వెంకన్న అధ్యక్షతన భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడీ, పవన్ కళ్యాణ్ చేతిలో చాక్లెట్ పెడితే మోడీ దత్తపుత్రుడుకు ప్రజల భూములు దారాదత్తం చేస్తున్నాడని అన్నారు. ఆదాని ఎక్కడ అడుగుపెడితే అక్కడ ఆ ప్రాంతమంతా సర్వనాశనం అవుతుందన్నారు. అనంతగిరి మండలంలో 250 పాఠశాలలో భవనాలు లేక రేకుల షెడ్ లో పాఠాలు చెప్తున్నారని, భవనాల కట్టడానికి ప్రభుత్వం వద్ద డబ్బు లేదు గాని ఆదానికి భూములు అప్పగించడానికి మాత్రం ప్రభుత్వం ఉరకలేస్తుందన్నారు. కొండలు, పచ్చని పంటలతో ఉన్న ప్రాంతాలన్నీ ఆదాని చేతిలో పడితే ఇక అంతే సంగతులు అన్నారు. అందరూ ఐకమత్యంగా ఉంటే మన హక్కులను, భూములను కాపాడుకోగలమని అన్నారు. నరేంద్ర మోడీ ఎక్కడెక్కడ భూములు ఉన్నాయో ఆ భూములన్ని ఆదానికి రాసి ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నారన్నారని ఆరోపించారు. ఐకమత్యంతోనే వారి అంతు తేలుద్దామని అన్నారు. మీ పోరాటాలకు సిపిఎం ఎప్పుడు అండగా నిలుస్తుందని గిరిజనులకు హామీ ఇచ్చారు. సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె లోకనాథం మాట్లాడుతూ గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని అడిగితే ఆదానికి భూములు కట్ట పెట్టడానికి చూస్తున్నారని విమర్శించారు. ఆదాని వస్తే ఈ కొండలు, భూములు ఆదాని కొండలు అయిపోతాయని, ఎన్నికల ముందు నాయకులు ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన తర్వాత ప్రజల నడ్డి విరుస్తున్నారని అన్నారు. గ్రామాల్లో ప్రజల అభిప్రాయ సేకరణ చేసిన తర్వాతే పవర్ ప్లాంట్ అనుమతులు ఇవ్వాలన్నారు. లేదంటే ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నట్లేనని దుయ్యబట్టారు. ఎంత మంది సీఎంలు వచ్చిన ప్రజల భూములు కార్పొరేట్ సంస్థలకు దారాదత్తం చేయడానికి చూస్తున్నారని, ఎన్ని ప్రభుత్వాలు మారిన పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. మారిక చింతలపూడి గిరిజనులను మోసం చేస్తే తగిన గుణపాఠం చెప్తామని అన్నారు. హైడ్రో పవర్ ప్లాంట్ 51 జీవోను రద్దు చేస్తున్నట్లు అన్ని గ్రామసభల్లో తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఏ ఎస్ ఆర్ పాడేరు జిల్లా కార్యదర్శి పి. అప్పల నరసయ్య, అనంతగిరి జడ్పిటిసి దీసరి గంగరాజు, అనకాపల్లి జిల్లా కార్యదర్శి జి. కోటేశ్వరరావు, దేవరాపల్లి మండల కార్యదర్శి బి.టి దొర, సర్పంచులు, దమ్మంగి బోడెమ్మ, రామకృష్ణ, గిరిజన సంఘ నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పార్కు పనులు ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తాం: గిరిజనులు



**రామభద్రపురం, జూలై 24, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కాకర్లవలస, కారేడువలస గ్రామాల్లో జరుగుతున్న ఎంఎస్ఎంఈ పనులు ఆపకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని గిరిజనులు హెచ్చరించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో గురువారం ఏపీఐఐసీ అధికారులు, ప్రజాప్రతినిదులు, వామపక్ష నాయకులు, గురిజనులతో తహీల్దార్ అజా రఫీ జాన్ చర్చలు జరిపారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ 2015లోని ఏపీఐఐసికి సుమారు 187 ఎకరాలు ప్రభుత్వం కేటాయించిందని, ఆ భూముల్లోనే గిరిజనులు పంటలు సాగుచేసుకుంటున్నారని తెలిపారు. అయితే ఒక సంస్థకు కేటాయించిన భూములను గిరిజనులు ఆక్రమించుకొని సాగుచేయడం సరైన పద్దతి కాదని, అప్పట్లో ఈ భూమికోసం ఏపీఐఐసీ సుమారు రూ.7 కోట్లు చెల్లించిందని తెలిపారు. అటువంటి భూమిని తమకు కావాలని కోరడంతో సమంజసంగా లేదని తేల్చి చెప్పారు. అంతేకాకుండా కాకర్లవలస, కారేడువలస గిరిజనులకు 2021లో రిజర్వు ఫారెస్టుకు సంబంధించి భూములు కేటాయించి ఆరోవోఏ పట్టాలు పంపిణీ చేశారు. వాటిని సాగుచేయకుండా ఏపీఐఐసీకి కేటాయించిన భూముల్లో పంటలు సాగుచేయ డం సరైన పద్దతి కాదని తేల్చి చెప్పారు. అయితే ఏపీఐఐసీకి కేటాయించక ముందే తాము ఈ భంజరు భూములను సాగుచేసుకుంటున్నామని, దానిపై వేలాది రూపాయల మదుపులు పెట్టి పంటలు వేసుకొని జీవనం సాగిస్తున్నామని, నిరుపేద గరిజనులమైన మాకు ఆ భూమిపై పూర్తిహక్కులు ఉన్నాయని తౌడమ్మ అనే గిరిజన మహిళ వాదించారు. మాకు తెలియకుండా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా అప్పట్లో రెవెన్యూ అధికారులు ఏపీఐఐసీకి ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. ఏదిఏమైనప్పటికీ ఆ భూములను తాము వదులుకునే ప్రసక్తి లేదని కరాకండిగా చెప్పారు. సుమారు 60 కుటుంబాలు ఆ భూములను తాతముత్తాతల నుంచి సాగుచేసుకుంటున్నామని, అటువంటి భూములను తమ నుంచి స్వాధీనం చేసుకోవడానికి అధికారులు చర్యలు తీసుకుంటే ఆత్మహత్యలే శరణ్యమని తెలిపారు. ఇప్పటికే తాము సాగుచేసుకుంటున్న భూమిలో జేసీబీ సాయంతో మొక్కలను ధ్వంశంచేశారని తెలిపారు. సీఐటీయు నాయకుడు బలసా శ్రీను మాట్లాడుతూ జేసీబీతో తొలగించిన భూములకు నష్టపరిహారం చెల్లించడమే కాకుండా ప్రస్తుతం గిరిజనులు సాగుచేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని తెలిపారు. అలాగే ఆ గ్రామాల సర్పంచ్ మజ్జి రాంబాబు మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల నిర్వాహకం వలన గిరిజన ఎలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, సాగుచేసుకుంటున్న భూముల లబ్దిదారులకు నోటీసులు ఇవ్వకుండా ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. దీనిపై జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసామని, అప్పటి వరకు ఈ ఎంఎస్ఎంఈ పార్కు పనులు నిలుపుదల చేయాలని కోరారు. ఎస్ఐ ప్రసాదరావు మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చూడాల్సిన బాధ్యత తన ఏపై ఉందని, ఈ విషయంలో అందరూ సమంయమనం పాటించాలన్నారు. మిర్తివలసకు చెందిన షణ్ముఖరావు, గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో బంగారు భవిష్యత్

**మెరకముడిదాం, జూలై 24, మేజర్ న్యూస్:** మండలంలోని చినబంటుపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు ఆధ్వర్యంలో గురువారం ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఆల్తి. రాంబాబు, సహచర ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి బడి ఈడు పిల్లలపై ఆరాతీశారు. అటువంటివారిని పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు చెప్పారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతున్న విషయాన్ని వారికి వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వమే యూనిఫామ్, షూస్, బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేస్తున్న విషయాన్ని వారికి గుర్తుచేస్తూ, ప్రైవేటు పాఠశాలలకు మించిన సౌకర్యాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విషయాన్ని వారికి తెలిపారు. విశాలమైన తరగతి గదులు, ఆటస్థలం, మధ్యాహ్న భోజన పథకం, రక్షితనీరు, కంప్యూటర్ బోధన వంటివి ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విషయాన్ని పాఠశాలలో చేరబోయే విద్యార్థుల తల్లిదండ్రులు కు వివరించారు. చక్కని బోధనతో విద్యార్థుల భవిష్యత్తుకు ప్రభుత్వ పాఠశాలలు పునాది వేస్తున్నాయని చెప్పారు. బడిబాట కార్యక్రమానికి స్థానికుల నుంచి మంచి స్పందన కనిపించింది.




## రోగ నిర్ధారణలో సహాయపడే అత్యాధునిక వైద్య పరికరాలు



**నెల్లిమర్ల, జూలై 24, మేజర్ న్యూస్:** నేడు కొత్త కొత్త రోగాలను గుర్తించడంలో అత్యాధునిక వైద్యపరికరాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎన్. రాజు అన్నారు. గురువారం సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన -ఇన్నేవేషన్స్ ఇన్ హెల్త్ కేర్ స్మార్ట్ అండ్ అడ్వాన్స్ డ్ అప్లికేషన్స్ అంతర్జాతీయ సదస్సుకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అత్యాధునిక వైద్యపరికరాల రూపకల్పనలో ఇంజనీరింగ్, వైద్య రంగాలు కలసి పనిచేయడం వల్ల అది సాధ్యపడుతుందన్నారు. రానున్న కాలంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కూడా కీలక పాత్ర పోషించనుందన్నారు. ఇక్కడ ఇంజనీరింగ్ విద్యతోపాటు పారా మెడికల్ అండ్ అల్లీడ్ హెల్త్ సైన్స్ కోర్సులు నిర్వహిస్తొన్నందున ఈ సదస్సు విద్యార్థులకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి మాట్లాడుతూ ఇటువంటి సదస్సులు పరిశోధకులకు, విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. అనంతరం ఛాన్సలర్, వైస్ ఛాన్సలర్ చేతుల మీదుగా -ఇన్నేవేషన్స్ ఇన్ హెల్త్ కేర్: స్మార్ట్ అండ్ అడ్వాన్స్ డ్ అప్లికేషన్స్ -అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. సౌదీ అరేబియా ఖాసిమ్ యూనివర్శిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ నవీన్ కుమార్ చల్లా మాట్లాడుతూ ప్రపంచ జనాభా 800 కోట్లలో దాదాపు 13 శాతం మంది మధుమేహం బారిన పడుతున్నారని వారిలో 7 శాతం మంది కంటి చూపును కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా మధుమేహగ్రస్తులలో రెటినోపతిని గుర్తించగలిగితే కంటి చూపు కోల్పోకుండా వారిని కాపాడగలమన్నారు. రానున్న కాలంలో ఏ రకమైన టెక్నాలజీ అందుబాటులోకి రానున్నదీ వక్తలు ఎ.ఎం.సి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ పి.అప్పారావు, మోడ్రన్ టెస్ట్ సెంటర్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ రాజేంద్ర మిశ్రా వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ పల్లవి, డీన్ డాక్టర్ విజయ్ బాబు, డాక్టర్ నాగ, డాక్టర్ నూకరాజు తదితరులతోపాటు సెంచూరియన్ విశ్వవిద్యాలయం విద్యార్థులు, విజ్ఞాన్ విశ్వవిద్యాలయం, గీతం విశ్వవిద్యాలయం, రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాల, మోహన్ బాబు విశ్వవిద్యాలయం నుంచి పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలకు తావివ్వద్దు



**చీపురుపల్లి, జూలై 24, మేజర్ న్యూస్:** పట్టణంలోని లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై ఎల్ దామోదర్ రావు హెచ్చరించారు. గురువారం పట్టణ పరిధిలోని పలు లాడ్జీలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. శాంతి భద్రతల దృశ్య చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులకు లాడ్జి లో గదులు అద్దెకు ఇస్తే చర్యలు తప్పవన్నారు. అనుమానస్పద వ్యక్తులు ఎవరైనా లాడ్జిలో గది కోసం వస్తే తమకు సమాచారం అందజేయాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు ఆయన సూచించారు.

## సేవలతోనే ఉన్నత స్థితి

### దోమతెరలను పంపిణీ చేసిన కారుణ్య సంస్థ



**రామభద్రపురం, జూలై 24, మేజర్ న్యూస్:** సమాజానికి నిస్వార్థంగా సేవలందించే సంస్థ లైన, వ్యక్తులైన ఉన్నత స్థితిలో అందరి మన్నలను పొందుతుంటారని బొబ్బిలి ఉపఖజానాధికారి వెంకట పద్మనాభం అన్నారు.గురువారం నాయుడువలస యెస్ సి కాలనీ వాసులకు బొబ్బిలి కి చెందిన ప్రముఖ సామాజిక సేవా సంస్థ కారుణ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంస్థ చైర్మన్ జె రాజు ఆర్థిక సహకారంతో సమకూర్చిన దోమతెరలు ను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 30వేలు విలువచేసే 70 దోమతెరలను ముఖ్య అధితిగా హాజరైన యెస్ టి ఓ పద్మనాభం, చైర్మన్ జె సి రాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యెస్ టి ఓ మాట్లాడుతూ సొంతలాభం కొంత మాని ..పొరుగువానికి తోడు పడవోయ్ అని చెప్పిన గురజాడ వారి సందేశాన్ని కారుణ్య సంస్థ నిర్వహిస్తుందన్నారు. ఇటీవలే పేద బాలికల విద్యాభివృద్ధికి 30 వేల తో సైకిళ్లను కారుణ్య సంస్థ చైర్మన్ జె సి రాజు సమకూర్చారన్నారు. వ్యాధులు, రోగాలు ప్రబలే ఈ కాలంలో దోమల వల్ల సంభవించే వ్యాధుల నియంత్రణకు దోమతెరలు పంపిణీ చేయటం అభినందనీయమని అన్నారు.జె సి రాజు మాట్లాడుతూ దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, బోధకాలు, ఎల్లో ఫీవర్ టైఫాయిడ్ తదితర ప్రాణాంతక జ్వరాల బారిన పడి పేద కుటుంబాలు ఆర్థికంగా చితికి పోతున్నాయని ,దోమల బారిన పడకుండా దోమతెరలు పంపిణీ చేస్తున్నామన్నారు.వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామ రాజు, ఏ ఎన్ ఎమ్ భవాని, పెద్దలు గురువులు , పైడి తల్లి తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ టీచర్లకు ఘన సత్కారం



**మెరకముడిదాం, జూలై 24, మేజర్ న్యూస్:** సమాజంలో ఉపాధ్యాయవృత్తికి సాటిరాగలదేదీలేదని పలువురు వక్తలు పేర్కొన్నారు. మండలంలోని చినబంటుపల్లి ప్రాథమికోన్నత పాఠశాల నుంచి ఇటీవల బదిలీ అయిన రెడ్డి నారాయణరావు, ప్రసాద్, ఉపాధ్యాయిని త్రివేణి లను పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర పి ఆర్ టి యు అసోసియేట్ అధ్యక్షులు, ఆల్తి రాంబాబు మాట్లాడుతూ, ఉద్యోగ జీవితంలో బదిలీలు సాధారణమని పేర్కొన్నారు. పనిచేసిన కాలంలో ఈ ముగ్గురు ఉపాధ్యాయులు చక్కని పనితీరుతో అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవరచి వారిని మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని తపించేవారని ప్రధానోపాధ్యాయులు రాంబాబు కొనియాడారు. ఈ సందర్భంగా రఘు మాస్టారు మాట్లాడుతూ, బదిలీ అయిన ఉపాధ్యాయులు విద్యార్థులతో నిత్యం మమేకమై వారిని సత్ప్రవర్తన దిశగా నడిపారని అన్నారు. ప్రసాద్ మాస్టారు విద్యార్థుల్లో దాగివున్న నైపుణ్యాన్ని గుర్తించి పదును పట్టారని అభినందించారు. అప్పలనాయుడు మాస్టారు మాట్లాడుతూ, బదిలీ అయిన ముగ్గురు ఉపాధ్యాయులు నిబద్ధత, సమయపాలనలో ఆదర్శంగా ఉండేవారని గుర్తు చేసుకున్నారు. ప్రసాద్ మాస్టారు రీసోర్స్ పర్సన్ గా కూడా బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వహించారని అన్నారు. అనంతరం, బదిలీ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంబాబు, అప్పలనాయుడు మాస్టారు సహా రఘునాథరాజు, సూర్య కుమారి, చంద్రశేఖర్, కబీర్, శంకరరావు, విద్యార్థులు పాల్గొన్నారు. తమకు జరిగిన సన్మానంపై బదిలీ ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.




## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ప్రజాసేవతో "ప్రజల ఋణం" తీర్చుకుంటాను

### - శాసనసభ్యులు గొండు. శంకర్



**గార, జూలై 24, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం అభివృద్ధిని రానున్న రోజులలో చూస్తారని, నగరాలకు దీటుగా గ్రామాలను కూడా అభివృద్ధి చేస్తామని, నియోజకవర్గ శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. సుపరిపాలన తొలి అడుగులో భాగముగా కళింగపట్నం 67వ బూతు, వమరవల్లి, తొనంగి గ్రామాలలో ఇంటింటికీ వెళ్లి, ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ, గ్రామాలలో చేయవలసిన పనులను పరిశీలించారు. అనంతరం గ్రామాలలో ఉండే సమస్యలను, ప్రజా సమస్యలను అడిగి, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయో, లేదో తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తామని, ఎటువంటి సమస్యనైనా, ఎప్పుడైనా, ఎక్కడైనా నాకు తెలియజేస్తే, సమస్య పరిస్కారమయ్యేవిధంగా చూస్తానన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే, మన ఆరోగ్యాలు బాగుంటాయని, ఇంట్లో వ్యర్థాలను బయటగాని, కాలువాలలోగాని వెయ్యకుండా, గ్రామ పరిధిలో, పంచాయతీ సిబ్బంది అమర్చిన చెత్తబుట్టలో వెయ్యాలని, అప్పుడే సుందరగ్రామంగా చూడవచ్చన్నారు. కేంద్రంలో బీజేపీ సహకారంతో, రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా.చంద్రబాబు నాయుడు మంచి ఆలోచనలతో, ఉపముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కళ్యాణ్, మంత్రి నారా.లోకేష్ చొరవతో కూటమిప్రభుత్వం అభివృద్ధిపదంలో నడుస్తుందని, ప్రజలు నమ్మకంతో మమ్మల్ని గెలిపించారని, ప్రజాసేవతో ఆ ఋణం తీర్చుకుంటామన్నారు. ఏడాదిపాలనలో ఎంత అభివృద్ధి చేసామో ప్రజలందరికీ తెలుసని, రానున్న కాలంలో కూటమిప్రభుత్వం అభివృద్ధివైపు పరుగులు తీస్తూ, నవ్యఆంధ్రదిశగా ముందుకువెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గార మండల అధ్యక్ష బృందం, మండల టీడీపీ నాయకులు, గ్రామ, పంచాయతీ అధికారులు, టీడీపీ కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కూటమితో గ్రామాలలో సుపరిపాలన



**మెలియాపుట్టి, జులై 24, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ద్వారా గ్రామాలలో సుపరిపాలన జరుగుతోందని మెలియాపుట్టి మండల టిడిపి అధ్యక్షుడు నంబాల వెంకటరావు అన్నారు. గురువారం మెలియాపుట్టి మండలంలోని బాణాపురం గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటా కరపత్రాలు అందజేసి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలంలో ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు, దీపం పథకం,త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాలు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కల్పించనున్నారు. కూటమి ప్రభుత్వం పాలన పై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పాతపట్నం ఏఎంసి చైర్మన్ బైరసింగి దినకర్, కదంబల పైడిరాజు, తెలుగు యువత అధ్యక్షుడు బసవ పరమేశ్వర రెడ్డి, మాజీ సర్పంచ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# పొందూరు, మందస అవుట్ పోస్టు టెండర్లు ఓపెన్ చేసిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం,జూలై,24, మేజర్ న్యూస్: అగ్నిమాపక కార్యాలయాలు నిర్వహణకు పొందూరు, మందస అవుట్ పోస్ట్ టెండర్లు కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సమక్షంలో ఓపెన్ చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమక్షంలో ఓపెన్ చేసి వీటిలో తక్కువ ఉన్న టెండర్లను ఖరారు చేశారు. పొందూరు ఫైర్ అవుట్ పోస్టుకు ధరఖాస్తులు 6 రాగా, మందస ఫైర్ అవుట్ పోస్టుకు 3 ధరఖాస్తులు వచ్చాయి. ఇందులో పొందూరు అవుట్ పోస్టు నిర్వహణకు గొలువి శ్రీనివాసరావు రూ.15,50,000/-లు, కె. సూర్యనారాయణ 16,80,000/-లు, సిహెచ్. రామ్మోహనరావు రూ.16,90,000/-లు, బి. అనంతరావు రూ.15,76,789/-లు, సెబీర్ బేగం రూ.17,89,999/-లు, ఎ. సూర్య ప్రకాష్ రావు రూ.20,00,000/-లతో ధరఖాస్తులు వచ్చాయి. ఇందులో అవుట్ పోస్టు నిర్వహణ తక్కువ ఉన్న గొలువి శ్రీనివాసరావు (రూ.15,50,000/-లు) పేరును ఖరారు చేశారు. మదస అవుట్ పోస్టు నిర్వహణకు జి. ఇందుమతి రూ.16,00,000/-లు, కె. సూర్యనారాయణ రూ.17,50,000/-లు, పి. కృష్ణారావు రూ.19,71,000/- లతో ధరఖాస్తులు రాగా ఇందులో అవుట్ పోస్టు నిర్వహణ తక్కువగా ఉన్న జి. ఇందుమతి (రూ.16,00,000) పేరును ఖరారు చేశారు. ఈ ఐదు సంవత్సరాలు అవుట్ పోస్టు నిర్వహణ అంతా టెండర్లు ఖరారు చేసిన వారే చూసుకోవాలన్నారు. ఈ టెండర్ల ఓపెన్ కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ జిల్లా అధికారి జె. మోహనరావు, అటవీ శాఖ సబ్ డిఎఫ్ఓ నాగేంద్ర, అగ్నిమాపక శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మహిళలను మోసం చేసిన చంద్రబాబు

### - పేరడ తిలక్



**సంతబొమ్మాళి, జులై 24, మేజర్‌న్యూస్:** రైతులను, మహిళలను చంద్రబాబు మోసం చేసి తీవ్ర ఇబ్బందుల్లోకి నెట్టారని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి పేరాడ తిలక్ అన్నారు. మండలంలో బోరుభద్ర గ్రామంలో పంచాయితీ ఇంచార్జ్ మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కెళ్ళి జగన్నాయకులు (గోవింద్) ఆధ్వర్యంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. నియోజవర్గ ఇన్చార్జ్ తిలక్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి రైతులు మహిళలు సంక్షేమం కోసం నిరంతరం పాటు పడ్డారని. చంద్రబాబు ఎన్నికల్లో అబద్ధపు హామీలుతో ప్రజలను మోసం చేశారని ఎన్నికలు జరిగి సుమారు ఏడాదిన్నర గడుస్తున్న ప్రజా సంక్షేమానికి సంబంధించిన పథకాలు అమలు చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అబద్ధపు హామీలపై తెలుగుదేశం నాయకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బుడమోహన్ రెడ్డి, ఎంపీపీ ప్రతినిధి మెరుగు అప్పారావు, వైస్ ఎంపీపీ నక్క భీమారావు, మార్పు నాగభూషణ్ ఎంపిటిసి చింతాడు చిన్నారావు, బుసకల లక్ష్మీకాంతం, సుగురామిరెడ్డి, జీరు బాబురావు, జోగి రాములమ్మ, సూరాడ రాజారావు, నక్కట్ల నరేష్, సోషల్ మీడియా కన్వీనర్ తిప్పన మణికంఠ రెడ్డి, ముద్దపు ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, జూలై 24, మేజర్‌న్యూస్:** కత్తిరివానిపేట క్యాంప్ కార్యాలయంలో .మబగాం గ్రామానికి చెందిన లింగుభేరి భూలోకరరావు,లావేటి హర్ష పందిరి నగేష్ కి అనారోగ్యం కారణంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేసిన చెక్కుల ను ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు గొప్ప మానవత్వం కలిగిన వ్యక్తి అన్ని విధాలుగా సహకరిస్తుండడం గొప్ప విషయం అని పేర్కొన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఎందరో పేదలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందుతున్నాయని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాయ రవి, కాయ గోవింద , మెండ రమణ ,దుంగ సీతారాం , వెలమల రామారావు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ మెట్రోకు తొలి అడుగు..

## నేడు టెండర్ల ప్రక్రియ ప్రారంభం

## వీఎంఆర్డీఏ నుండి నిధులు ఇచ్చేలా ప్రణాళికలు




**విశాఖపట్నం, జూలై 24, మేజర్‌న్యూస్:** ఏపీ లో విజయవాడ, విశాఖపట్నంలో మెట్రో రైలు ప్రాజెక్టులకు రంగం సిద్ధమైంది.కూటమి సర్కార్ మరో కీలక ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం టెండర్లు పిలవాలని చంద్రబాబు ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నం విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టుకులకు శుక్రవారం టెండర్లను ఆహ్వానించనుంది.ప్రాజెక్టు అంచనా వ్యయంలో నలభై శాతం పనులకు శుక్రవారం టెండర్లను ఆహ్వానించాలని ప్రభుత్వం సన్నసిద్ధమైంది. 21,616 కోట్ల రూపాయలతో విశాఖపట్నం, విజయవాడల్లో మెట్రో రైలును ఏర్పాటు చేయాలని ప్రాధమికంగా అంచనా వేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల 50..50 భాగస్వామ్యంతో మెట్రో ప్రాజెక్టుల నిర్మాణాలు చేపట్టనున్నారు. విశాఖ మెట్రోకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వాటాగా రూ.4,101 కోట్లు ఇవ్వాలని ప్రభుత్వం బావిస్తుంది. విశాఖ మెట్రోకు వీఎంఆర్డీఏ నుంచి నిధులు తీసుకొనేలా నిర్ణయించింది. విజయవాడ మెట్రోకు సీఆర్డీఏ నుంచి నిధులు ఇవ్వాలని, సీఆర్డీఏ నుంచి 3,497 కోట్లు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రూ.10,118 కోట్లతో విజయవాడ మెట్రో రైలు ప్రాజెక్టకు, రూ.11,498 కోట్లతో విశాఖ మెట్రో రైలుకు టెండర్లను పిలవనుంది.దీనితో విశాఖ స్మార్ట్ సిటీ లో మెట్రో రైలు పరుగులు కు కూటమి ప్రభుత్వం తొలి అడుగు వేయనుంది.

# 162 అక్రమ మద్యంపట్టుకున్న టాస్కోఫోర్స్..



**విశాఖపట్నం, జూలై 24, మేజర్‌న్యూస్:** విశాఖ లో అక్రమ మద్యం జోరు ఆగడం లేదు.పగలు రాత్రి అని తేడా లేకుండా విచ్చలవిడిగా మద్యం ఏరులై పరుతుంది.దీనితో టాస్కోఫోర్స్ పోలీసులు అక్రమ మద్యం పై నిఘా పెట్టారు.అనధికారికంగా బెల్ట్ నిర్వహిస్తున్న మాఫీయా పై ఉక్కుపాదం



మోపారు.గురువారం సాయంత్రం ఆనందపురం సిరాల పాలెం గ్రామంలో బంగారురాజు అనే వ్యక్తి నుండి 162 అక్రమ మద్యం బొటల్స్ ఉన్నట్లు గుర్తించి టాస్కోఫోర్స్ దాడులు నిర్వహించింది.దాడుల్లో 162 మద్యం బొటల్స్ ను స్వాధీనం చేసుకొని నిందితుడు బంగారు రాజు ను ఆ ఆనందపురం పోలీసులకు టాస్కోఫోర్స్ పోలీసులు అప్పగించారు.దీనితో ఆనందపురం పోలీసులు విచారణ మొదలుపెట్టారు.

# జోన్-2 కు అసిస్టెంట్ కమిషనర్ నాగేంద్ర కుమార్ నియామకం

## జెడ్సీ కనక మహాలక్ష్మిని కలసిన ఏసీ- నాగేంద్ర కుమార్



**మధురవాడ, జూలై 24, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్-2 అసిస్టెంట్ కమిషనర్, రెవెన్యు అధికారిగా టి.నాగేంద్రకుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఈమేరకు జోనల్ కమిషనర్ కె.కనక మహాలక్ష్మిని ఆమె చాంబర్లో మర్యాద పూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. ఈయన కొవ్వూరు మున్సిపల్ కమిషనర్గా పనిచేసి బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఈయన గతంలో పలాస, కాశీబుగ్గ తదితర చోట్ల కమిషనర్గా బాధ్యతలు నిర్వహించారు. కాగా జోన్-2 ఇన్చార్జ్ ఆర్వోగా గాజువాక ఆర్వో రామ్ నారాయణ బాధ్యలు నిర్వహించే వారు. ప్రస్తుతం ఆయన గాజువాక జోన్ బాధ్యతలు మాత్రమే చూస్తారు. ఆయన స్థానంలో నరేంద్ర కుమార్ విధులు నిర్వహిస్తారని తెలిపారు.

# చిన గంట్యాడ బీసీ కాలనీలో ఎమ్మెల్యే పల్లా పర్యటన



**గాజువాక, జులై 24, మేజర్‌న్యూస్:** సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా చిన గంట్యాడ ఎస్సీ కాలనీ లో గురువారం గాజువాక శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పర్యటించారు. బీసీ కాలనీలో ఉన్నటువంటి రోడ్డులు , కాలువలు, కల్వర్టులు పరిశీలించి, పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తామని, కొత్తగా చేయవలసిన పనులు ఏమైనా ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామని ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. 72వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు లక్ష్మారావు , సిహెచ్ కన్నారావు , వార్డు సెక్రటరీ మాధవరావు, నర్సింగరావు, ఎస్ టి ఎస్ సి సెల్ ప్రెసిడెంట్ ములకలపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గాజువాక శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం హయాంలో అభివృద్ధిలో దూసుకుపోతుందని, మీకు ఎటువంటి సమస్యలను నా దృష్టి తీసుకురావాలని తక్షణమే ఆ సమస్యను పరిష్కరించి ముందుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా చిన గంట్యాడ ఎస్టి, ఎస్సీ అధ్యక్షుడు ములకలపల్లి రాజు ఎమ్మెల్యే పల్లా. శ్రీనివాసరావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో 72వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు, మరియు బీసీ కాలనీ ఎస్టి ఎస్సి అధ్యక్షులు ములకలపల్లి రాజు, వినయ్, దేవి ,వరలక్ష్మి, దేవుడమ్మ , గౌరమ్మ మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మాజీ మంత్రులను కలిసిన సత్యాల వెంకట్



**ఆరిలోవ, జూలై 24, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు వైసీపీ అధ్యక్షులుగా సత్యాల వెంకట్ నియమితులైన సందర్భంగా వార్డు వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘ అధ్యక్షులు తో మాజీ మంత్రి శాసనమండలి సభ్యులు బొత్స సత్యనారాయణ, మాజీ మంత్రి అనకాపల్లి జిల్లా అధ్యక్షులు గుడివాడ అమర్నాథ్, వైఎస్ఆర్ సిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, శాసన మండల సభ్యురాలు వరదు కళ్యాణి, మాజీ ఉపముఖ్యమంత్రి కర్ణం ధర్మశ్రీ నుమర్యాదపూర్వకంగా కలసి సాలువతో సత్కరించారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని సత్యాల వెంకట్ పేర్కొన్నారు. సత్యాల సాగరిక, యూత్ ప్రెసిడెంట్ బంగారు రాజు, బేతా దుర్గారావు, బెవర జగదీష్ కాకర గోవిందు, వంకర బాబురావు, పాండ్రంగి శ్రీను, సూక్ సురేష్, భాగ్యరాజ్, గురజాపు రాము, పోలా రావు, ఎ. అప్పారావు,చిట్టి కామేష్,గంగరాజు,మేరీ, పర్వీన్ ఖాన్, కృష్ణ,లక్ష్మి కార్యకర్తలు పాల్గొన్నారు.

# విమ్స్‌కు వెంటిలేటర్ వితరణ



**ఆరిలోవ జులై 24, మేజర్‌న్యూస్:**విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ కు ఇండస్ ఆసుపత్రి వెంటిలేటర్ వితరణ చేసింది. ఈ మేరకు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబుకు ఇండస్ ఆస్పత్రి ఎండి డాక్టర్ శ్రీధర్ వెంటిలేటర్ ను అందజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ రాంబాబు మాట్లాడుతూ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను వెంటిలేటర్ ను వితరణ చేయటం అభినందనీయమన్నారు. అత్యవసర చికిత్స కోసం వచ్చే రోగులకు వెంటిలేటర్ ఎంతో అవసరమని తమ వద్ద ఉన్న వెంటలెటర్ కు అదనంగా మరో వెంటిలేటర్ అందుబాటులోకి రావడం సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇండస్ ఆసుపత్రి సీఈఓ చంద్రమౌళి, జీఎం ఆపరేషన్స్ సుధీర్ పాల్గొన్నారు.

# ప్రభుత్వ సామాజిక భవనం పక్కదారి

## కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన ఒమ్మి శ్రీను



**ఆరిలోవ, జులై 24, మేజర్‌న్యూస్:** ప్రజల అవసరాల కోసం ప్రతి గ్రామంలో సామాజిక భవనాలను ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో ఆ భవనాలను కొంతమంది గ్రామస్తులు పక్కదారి పట్టిస్తున్నారు. జీవీఎంసీ 10 వ వార్డు రవీంద్ర నగర్ కొండవాలు ప్రాంతం శాంతినగర్ గ్రామ ప్రజలకు సంబంధించిన సామాజిక భవనాన్ని గాంధీనగర్ చెందిన కొంత మంది వ్యక్తులు శాంతినగర్ ప్రజల అవసరాలకు చెందినవ్వకుండా రాజకీయ నాయకుల అండదండలతో భవనాన్ని సొంతం చేసుకుని దానిని 20 వేలకు అద్దెకి ఇచ్చుకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ప్రజల సామా జిక అవసరాలకు దక్కనివ్వకుండా దానిపై వ్యాపారం చేస్తు, వాడుకుంటు న్నారని శాంతినగర్ గ్రామ అధ్యక్షులు ఒమ్మి శ్రీను జీవీఎంసీ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు, ఆ సామాజిక భవనాన్ని మా గ్రామ ప్రజల అవసరాల కోసం వినియోగించుటకు మాకు అప్పగించాలని వినతి పత్రాన్ని అందజేశారు.

# కాలభైరవ స్వామికి ఆషాడ మాసం బహుళ అమావాస్య సందర్భంగా అభిషేకం ప్రత్యేక పూజలు



**గాజువాక, జులై 24, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65వ వార్డు పరిధి వాంబే కాలనీ ప్రాంతంలో ఉన్న గరుడాద్రి కొండపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అమావాస్య పురస్కరించుకొని ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్యంలో జరిగిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తుల పాల్గొని కాలభైరవ స్వామికి అభిషేకాలు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ బహుళ అమావాస్య సందర్భంగా కాలభైరవ స్వామికి సందర్భంగా ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించడం జరిగినది అని తెలిపారు. ఆషాడ మాసం బహుళ అమావాస్య సందర్భంగా పునరాశి నక్షత్రం పూర్వం రాజులు రాజేష్ శ్యామల హెూమాలు ఎంత ప్రతిష్టతిగా నిర్వహించేవారు కాశీలో విశ్వేశ్వర స్వామి, శ్రీశైలంలో మల్లికార్జున స్వామి, ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించేవారు అని అంతటి ప్రతిష్టాత్మకంగా నిర్వహించే అమావాస్య ఈరోజు కాలభైరవ స్వామికి ఎంతో ఇష్టమైన రోజు అమావాస్యని చెప్పేరు. అమావాస్యలలో ఎంతో శక్తివంతమైనదిగా మన పెద్దలు చెబుతారని అన్నారు.

# నిర్వాహకుల నీచక బుద్ధి.!

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

ఇటీవల కాలంలో దేవుడి పేరు చెప్పుకొని, ప్రజలను మోసం చేసి, వారి నుంచి భారీగా డబ్బులు వసూళ్లు చేసి, బాగా ఆస్తులు కూడగట్టుకున్న వాళ్లు ఎక్కువైపోయారు. ఎక్కడ చూసినా ఈ బాపతు వాళ్లే ఎక్కువగా కనిపిస్తున్నారు. వాళ్లకు ఇదొక వ్యాపారంగా మారింది.దేవుడు అనే సెంటిమెంట్తో ప్రజలను బోల్తా కొట్టించి, వారిని మోసం చేయడమే పనిగా పెట్టుకున్నారు. రాజకీయ నేతల అండదండలతో తమ అరాచకాలను కొనసాగిస్తున్నారు. పోలీసుల సహకారంతో తమ దందా సాగిస్తున్నారు. తాము చేస్తున్నది తప్పు అని తెలిసినప్పటికీ కూడా ఎటువంటి భయం లేకుండా,నిర్లజ్జగా వ్యవహరిస్తున్నారు. దేవుని పేరుతో దందా సాగిస్తున్నారు.విశాఖ బీచ్ రోడ్డులో పార్క్ హోటల్ పక్కన ఏర్పాటు చేసిన శ్రీ గరుడ అయోధ్య రామ మందిర నమూనా ఆలయ నిర్వహకుల దందా తాజాగా తెరపైకి వచ్చింది.తాము చేస్తున్నది సరైనదే అంటూ తమ తప్పును కప్పిపుచ్చుకునేందుకు ఇటీవల ప్రెస్ మీట్ పెట్టి తప్పును ఒప్పుగా చూపించే ప్రయత్నం చేశారు.అయితే వారి ప్రయత్నం బెడిసి కొట్టింది.మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానం చెప్పకుండా బిక్క మొహం వేశారు.తమ పిఆర్ఓ చేత మీడియా ప్రతినిధులపై అసందర్భ ప్రగల్బాలు పలికేలా చేశారు. చివరికి మీడియా సమావేశం మధ్య నుంచే వాళ్లు వెనుతిరిగారు. భద్రాచలం దేవస్థానం అనుమతులు లేకుండా ఆ దేవస్థానం అస్తాన పండితులచే ఇక్కడ నమూనా ఆలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహిస్తామనే ప్రచారమే వివాదానికి దారి తీసింది.




### నిర్వహకులపై కాకినాడలో చీటింగ్ కేసులు..?

ఈ నమూనా ఆలయ నిర్వహకులపై ఇప్పటికే కాకినాడ జిల్లాలో చీటింగ్ కేసులు నమోదైనట్లు తెలుస్తుంది..? విశాఖలో ఏర్పాటు చేయబోయే శ్రీ గరుడ రామమందిర నమూనా ఆలయానికి పెట్టుబడి పెడితే తిరిగి రెండింతలు లాభాలు వస్తాయని పలువురికి ఆశ చూపించారని ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. అయితే కొందరు మాత్రం వీరు చెప్పేది ఏ మాత్రం సాధ్యం కాదని పెట్టుబడులు పెట్టకుండా తప్పించుకున్నారు. కానీ కాకినాడకు చెందిన ఒక వ్యక్తి మాత్రం వీరి ప్రలోభాలకు తలోగ్గి పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాడు. పెట్టుబడి పెట్టిన తర్వాత తీరా అతనిని పట్టించుకోవడం మానేశారు. దీంతో సదరు వ్యక్తికి అనుమానం వచ్చి చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగినట్లు సమాచారం.

### 32 లక్షల రూపాయలు దోపిడీ..!!

నమూనా ఆలయ నిర్మాణానికి ఒక వ్యక్తి నుంచి పెట్టుబడి పేరిట ఈ ఆలయ నిర్వహకులు 32 లక్షలు దోచుకున్నారు.

అయోధ్య రామ నమూనా మందిరం వివాదం కేసులో ఈ ట్విస్ట్ ఇటీవల వెలుగులోకి వచ్చింది. దేవుడి పేరుతో వ్యాపారమే లక్ష్యం గా రెచ్చిపోయిన నిర్వాహకుడు దుర్గా ప్రసాద్ తీరుపై సర్వత్ర విమర్శలు వస్తున్నాయి. దేవుడి పేరుతో బిజినెస్ చేసేందుకు అమాయకులకు ఎరగా వాడుకుంటున్న వైనంపై పలువురు మండిపడుతున్నారు.పెట్టుబడి పెడితే రెట్టింపు ఆదాయం వస్తుందని మోసాలకు పాల్పడుతున్న నిర్వాహకుడు దుర్గాప్రసాద్ తీరును ఎండ గడుతున్నారు. నిర్వాహకుడు వంగలపూడి దుర్గాప్రసాద్ తనను ఏ విధంగా మోసం చేశాడో సెల్ఫీ వీడియా ద్వారా కాకినాడకు చెందిన బుద్ధ గణేష్ అనే యువకుడు తెలియజేయడం జరిగింది. అయోధ్య రామ్ నమూనా సెట్ లో పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు ఇస్తానని నమ్మబలికిన దుర్గా ప్రసాద్ తీరా సదరు వ్యక్తిని మోసం చేసిన వైనంపై బాధితుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాడు. అతని వద్ద నుండి నిర్వాహకుడు దుర్గాప్రసాద్ రూ. 32 లక్షలు ఖర్చు పెట్టించి తర్వాత తనకేమి తెలియనట్లు వ్యవహరించాడు. కాకినాడ జిల్లా ఎస్పీ ఆఫీస్ లో గ్రీవెన్స్ లో బాధితుడు బుద్ధా గణేష్ ఈ విషయమై ఫిర్యాదు చేయడం జరిగింది.

### విశాఖలో ఇప్పటికే చీటింగ్ కేసు నమోదు.. ముందస్తు బెయిల్ కోసం తంటాలు..!

దేవుడు పేరుతో వ్యాపారం చేస్తున్న ముగ్గురు నిర్వాహకులపై ఇప్పటికే విశాఖ 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో చీటింగ్ కేసు నమోదు చేయడం జరిగింది.

ప్రధాన నిర్వాహకుడు దుర్గాప్రసాద్, రాజా, గరుడ ప్రసాద్ లపై 318(4)ఆర్/డబ్ల్యూ 3(5) బి ఎన్ ఎస్ కింద కేసు నమోదు చేయడం జరిగింది.అయితే కేసు నుండి తప్పించుకొని ప్రయత్నంలో ముందస్తు బెయిల్ కోసం నానా తంటాలు పడుతున్నట్లు తెలుస్తోంది..!! సెట్ నిర్మాణానికి అవసరమైన డబ్బులను అమాయకుల నుండీ వసూలు చేసి మోసగించారు. పెట్టిన పెట్టుబడికి రెట్టింపు డబ్బులు ఇస్తానని బురిడి కొట్టించారు. ఈ నెల 29 న భద్రాచలం వేద పండితులచే సీతారాముల కళ్యాణం నిర్వహించి సొమ్ము చేసుకోవడానికి ప్లాన్ చేశారు.

### రూ. కోటి 80 లక్షల ఆదాయమే వారి టార్గెట్ ?..

నమూనా ఆలయ మందిరంలో శ్రీ సీతారాముల కళ్యాణం నిర్వహించడం ద్వారా కోటి రూపాయలకు పైగా డబ్బు సంపాదించాలనే నిర్వాహకులు ప్లాన్ చేశారు. దీనిలో భాగంగానే రూ. 3000 టికెట్ పెట్టీ సుమారు 6000 జంటలతో కళ్యాణం నిర్వహించడానికి మాస్టర్ ప్లాన్ కూడా చేశారు. ఈ టికెట్స్ ద్వారా వచ్చే ఆదాయం సుమారు రూ. కోటి 80 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.సీతారాముల కళ్యాణం సంబంధించి పోస్టర్లు,ఫ్లెక్సీలతో జోరుగా ప్రచారం చేపట్టారు. ఇంస్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్లతో సోషల్ మీడియాలో కూడా విస్తృత ప్రచారం నిర్వహించారు.సెట్ నిర్మాణం తర్వత 50 రోజుల్లోనే సుమారు ఐదు కోట్ల బిజినెస్ జరిగినట్లు సమాచారం.కొంతమంది బ్రోకర్లు కూడా తమ వాటాలు పంచుకొని దేముడు పేరుతో దోపిడీ దొంగలతో చేతులు కలిపేశారు.

## సీపీ తగు చర్యలు తీసుకోవాలి

ఈ కేటుగాళ్లు పై సిపి తెగల చర్యలు తీసుకోవాలంటూ పలువురు భక్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. నమూనా ఆలయానికి ఎంట్రీ ఫీజు ద్వారా ఇప్పటివరకు సుమారు ఐదు కోట్ల మేర భక్తుల నుంచి వసూలు చేసినట్లు ఆరోపిస్తున్నారు. అలాగే ఈనెల 29న నిర్వహించబోయే శ్రీ సీతారాముల కళ్యాణం ద్వారా మరో కోటి రూపాయలకు పైగా ఆదాయం సంపాదించాలని టార్గెట్గా పెట్టుకున్నారని ఆరోపిస్తున్నారు. దేవుడు పేరు చెప్పుకొని చేస్తున్న అరాచకాలపై ప్రభుత్వం కూడా స్పందించాలని కోరారు. ఇటువంటి వారిపై కేసులు నమోదు చేయడమే కాకుండా వారిని అదుపులోకి తీసుకొని కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## విపత్తులకు ధీటుగా పౌరులు సిద్ధంగా ఉండాలి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, జూలై 24, మేజర్ న్యూస్:** విపత్తుల పట్ల నగర ప్రజలు జాగ్రత్తలు వహించాలని, విపత్తులకు దీటుగా పౌరులు సిద్ధంగా ఉండాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. గురువారం ఆయన 3వ జోన్ పరిధిలోని ద్వారకా నగర్ లో జీవీఎంసీ, విపత్తు నిర్వహణ ఆర్థిక నిధులతో సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ సంయుక్తంగా నిర్వహించిన సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం నకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ ఇటీవల తరచుగా ఏదో విధమైన విపత్తులు జరుగుతున్నాయని వాటిని ధీటుగా ప్రతిస్పందించి ఎదుర్కొనేందుకు పౌరులు సిద్ధంగా ఉండే విధంగా ఈ సివిల్ డిఫెన్స్ వాలంటీర్స్ బేసిక్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షణలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సివిల్ డిఫెన్స్ ఆర్గనైజేషన్ శిక్షణా శిబిరం ద్వారా 70 మంది వాలంటీర్లకు 20 రోజులు పాటు సెర్చ్ & రెస్క్యూ ఆపరేషన్లు, ప్రధమ చికిత్స, అగ్నిమాపక చర్య, వార్డెన్ సర్వీసెస్ కమ్యూనికేషన్ మొదలైనవి విపత్తుల సమయములో ఏ విధంగా స్పందించాలనే కార్యకలాపాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అత్యవసర సమయాలలో స్పందించి ప్రజలను సురక్షితంగా కాపాడడంతోపాటు ప్రభుత్వ అధికారులకు కావలసిన విధంగా సహకారాన్ని అందించడానికి ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నగరంలోని పలు ప్రాంతాలకు చెందిన యువత, నేవీ సిబ్బంది ఈ శిబిరంలో శిక్షణ పొందారని తెలిపారు. ఈ సివిల్ డిఫెన్స్ వాలంటీర్లు కోవిడ్ 19, ఎల్జీ పాలిమర్స్ ఆపరేషన్, సింధూర్ యొక్క బ్లాక్ అవుట్ మరియు విమాన విపత్తులకు సంబంధించి మాకు డ్రిల్ ను ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మరియు డిప్యూటీ సివిల్ డిఫెన్స్ కంట్రోలర్ మధుసూదన్ రావు, రిటైర్డ్ డిఎం ఓహెచ్ రామారావు, ఏ డి ఎఫ్ ఓ వరప్రసాద్, పోలీస్ శాఖ అధికారులు , జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన గంటా



**విశాఖపట్నం, జూలై 24, మేజర్ న్యూస్:** ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న భీమిలి నియోజకవర్గానికి చెందిన 8 మందికి ఎంవీపీ కాలనీలోని నివాసంలో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు రూ.6.14 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం అందజేశారు. 5 వార్డు బొట్టవానిపాలెంకు చెందిన నమ్మి వెంకట సాయి హేమంత్ కు రూ.1.29 లక్షలు, 6 వ వార్డు పీఎం పాలెంకు చెందిన మొజ్జాడ ఇందిరకు రూ.1.17 లక్షలు, ధూళిపూడి ఆంజనేయులకు రూ. 80 వేలు, కొరజంగి సూరిబాబుకు రూ. 75 వేలు, పద్మనాభం మండలం మద్ది గ్రామానికి చెందిన బుగత సన్యాసినాయుడికి రూ. 84 వేలు, 8 వ వార్డు ఎన్టీఆర్ కాలనీకి చెందిన నక్క ప్రభాకర్ రావుకు రూ. 50 వేలు, ఆనందపురం మండలం పాలవలస గ్రామానికి చెందిన కొల్లి శ్రీనుకు రూ. 35 వేలు చెక్కులను ఇచ్చారు. ఆపదలో ఉన్న వారిని ప్రభుత్వం ఎప్పుడూ ఆదుకుంటుందని ఈ సందర్భంగా గంటా చెప్పారు.

## ప్రజలకు అండగా ప్రభుత్వం: గంటా



**విశాఖపట్నం, జూలై 24, మేజర్ న్యూస్:** పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పద్మనాభం మండలం సుంకరపేటలో ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని ఎన్నికల్లో వైసీపీ విష ప్రచారం చేసిందన్నారు. అధిక పెన్షన్.. ఇంట్లో పిల్లలందరికీ తల్లికి వందనం.. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు.. ఇలా చెప్పిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల మన్ననలు పొందామని తెలిపారు. మొదటి ఏడాదిలో అందించిన సంక్షేమ పథకాలతో పాటు.. చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పథకాలు అందుతున్నాయా, లేదా అని ఆరా తీయడం సహా స్థానికంగా ఉన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు.

## కమిషనర్‌కు వినతిపత్రం అందజేత



**విశాఖపట్నం, జూలై 24, మేజర్ న్యూస్:** విశాఖపట్నంలోని జి.వి.ఎం.సి ప్రధాన కార్యాలయంలో, పార్టీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు ఆధ్వర్యంలో మాజీ శాసన సభ్యులు తైనాల విజయ కుమార్, డిప్యూటీ మేయర్ కటమురి సతీష్ , జి.వి.ఎం.సి ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావుతో కలిసి జి.వి.ఎం.సి కమిషనర్ కలసి వినతిపత్రం సమర్పిచారు . పార్టీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు మాట్లాడుతూ .. ఏప్రిల్ నెలలో జరిగిన మేయర్ అవిశ్వాస ఎన్నికల్లో వై.యస్.ఆర్ పార్టీపై గెలిచిన కొందరు వార్డు కార్పొరేటర్లు పార్టీ విప్ ను ధిక్కరించి ఓటు వేసిన కారణంగా వారిని వార్డు కార్పొరేటర్లుగా అనర్హులుగా ప్రకటించాలని అప్పటి సమావేశపు ప్రోసిడింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టరుని పార్టీ విప్ ను ధిక్కరించిన వార్డు కార్పొరేటర్లుపై చట్ట ప్రకారం ఈ నెల 14 తేదిన వారి వివరణ కోరుతూ 7 రోజులో వివరణ ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది. అని ఈ విషయంపై జరుతున్న జాప్యంను హైకోర్టు నందు పిటిషన్ సమర్పించడం ద్వారా ప్రశ్నించడం జరిగింది. మెంబర్లు ఇచ్చిన వివరణ పై తుది నిర్ణయం తీసుకోవలసిందిగా హైకోర్టు వారు సంబంధిత కేసు తుది తీర్పు ఇవ్వడం జరిగింది. కావున పార్టీ విప్ ను ధిక్కరించిన అందరూ వార్డు కార్పొరేటర్లుగా చట్ట ప్రకారం అనర్హులు అని , అందువలన స్టాండింగ్ ఎన్నికలో వారి పేరులేకుండా మరో ఓటరు లిస్టు ఇవ్వవాలని లేదా నోటీసుపై తుది నిర్ణయం తీసునేవరకు స్టాండింగ్ కమిటీ ఎన్నికల నోటిఫికేషన్ నిలుపుదల చేయవలసినదిగా కోరడమైనది అని అన్నారు .

# పీఎం జన్మాన్ గృహ నిర్మాణాలు వేగవంతం చేయాలి

## కలెక్టర్ శ్యామ్ ప్రసాద్



**గుమ్మలక్ష్మీపురం, జూలై 24, మేజర్ న్యూస్:** గిరిజనుల జీవనోపాధికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని, భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాలను ఈ నెలాఖరులాగా సిద్ధం చేయాలని పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ అన్నారు. గుమ్మ లక్ష్మీపురం ఏజెన్సీలో గురువారం పర్యటించారు. ముందుగా ఇరిడి పంచాయతీ, కన్నయ్య గూడ పిటీజి గిరిజన గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పీఎం జన్మన్ గృహ నిర్మాణ లబ్ధిదారులతో మాట్లాడారు. ఇంటి నిర్మాణాలు ఏ స్థాయిలో ఉన్నాయి, మెస్త్రీల దొరుకుతున్నారా లేదా బిల్లులు మంజూరు అయినదీ లేనిది అడిగి తెలుసుకున్నారు. మూడు నెలలు లోగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేయకపోతే బిల్లులు నిలుపుదల చేస్తామని అన్నారు. సాధ్యమైనంత త్వరగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని సూచించారు. వీడి వీకే గ్రూపు సభ్యులకు ఉపాధి కోసం పిండి మిల్లు, ఇస్తరాకులు తయారీ వంటి చిన్న తరహా పరిశ్రమల యూనిట్లు మంజూరు చేస్తామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు దరఖాస్తు చేసుకుంటే యూనిట్లు మంజూరు చేస్తామని అన్నారు. అవసరం అనుకుంటే గ్రామంలో కమ్యూనిటీ భవనం నిర్మిస్తామన్నారు. తమ గ్రామానికి రక్షిత మంచినీటి ట్యాంక్ ను మంజూరు చేయాలని గిరిజనుల కోరారు.రూ. 17 లక్షలతో ట్యాంక్ బోరు మంజూరైనట్లు ఆర్డబ్ల్యూఎస్ డిఈఈ నాగేశ్వరరావు కలెక్టర్ కు తెలిపారు. అనంతరం ఆయన అంగన్వాడి కేంద్రానికి వెళ్లి చిన్నారులతో ముచ్చటించారు. వారు మాట్లాడిన భాషలోనే ఆటపాటలతో విద్యాబోధన చేపట్టాలని అన్నారు. గర్భిణీలు, ఐ రిస్క్ గర్భిణీలను గుర్తించి పౌష్టికాహారం అందించాలన్నారు. గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనం పెచ్చులు ఊడుతుందని గ్రామస్తులు కలెక్టర్ వివరించారు.అలాగే భద్రగిరి పి.టి.జి గురుకుల బాలికల పాఠశాలను సందర్శించి పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.కష్ట పడి చదవాలి అన్నారు. సిక్ రూమ్ పరిశీలించారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అనంతరం భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. రోజువారి ఓపి వివరాలు, అందుతున్న సేవలు పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల ఆసుపత్రిని సందర్శించి పనులను పరిశీలించారు. డ్రైనేజీ, రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. అదనప భవనం నిర్మాణానికి స్థలం కావాలని ప్రిన్సిపల్ శ్రీవరం కలెక్టర్ ను కోరారు. స్థలం ఇచ్చేందుకు దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ డిడి కృష్ణవేణి, ఐసిడిఎస్ పిడి టి. కనక దుర్గ, గృహ నిర్మాణ శాఖ పిడి డాక్టర్. ధర్మ చంద్ర రెడ్డి, ఎంపిడిఒ త్రివిక్రమ్ రావు, తాసిల్దార్ శేఖర్, ఎంఈఓ చంద్రశేఖర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెత్తను సంపద తయారీ కేంద్రాల్లో వేయాలి



**గరుగుబిల్లి, జూలై 24, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో సేకరించిన చెత్తను పంచాయతీల పరిధిలో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి వెల్ల డించారు. మండల పరిధిలోని ఉద్దవోలు గ్రామ పంచాయతీలో గురువారం గ్రామ పంచాయతీ సర్పంచ్ వావిలపల్లి భూదేవితో కలిసి చెత్త నుండి సంపద కేంద్రమును పరిశీలించారు. ఈసందర్భంగా ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్ట డం జరిగిందన్నారు.గ్రామ పంచా యతీలు చెత్త నుండి సంపద తయా రీ కేంద్రాల ద్వారా ఆదాయము సమ కూర్చుకోవాల్సి ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాలని తెలిపారు.గ్రామ పంచా యతీ సర్పంచ్ వావిలపల్లి భూదేవి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో గ్రామ పంచాయతీ పరిధిలో వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్య మెరుగు పరచడం జరుగుతుందని పేర్కొన్నారు.ఈపరిశీలనలో ఈ వో పి ఆర్ డి ఎల్ గోపాలరావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, తదితరులు పాల్గొన్నారు.




# 104 సంచార వైద్య శిబిరం



**సీతానగరం, జూలై 24,న మేజర్ న్యూస్:** రోగులకు తనిఖీలు చేస్తున్న వైద్య పరికరాల పనితీరు సక్రమంగా ఉండాలని అలాగే పంపిణీ చేస్తున్న మందులు కూడా రోగులకు అందేలా చూడాలని జిల్లా ప్రోగ్రాం అధికారి పి.ఎల్ రఘు సూచించారు. మండలం చినభోగిలి గ్రామంలో గురువారం 104 సంచార వైద్య శిబిరాన్ని జిల్లా ప్రోగ్రాం అధికారి పి.ఎల్ రఘు అకస్మికంగా సందర్శించారు. రోగులకు నిర్వహిస్తున్న వైద్య తనిఖీళ్ళతో పాటు చికిత్సను పరిశీలించారు. జ్వరాలు ప్రబలే అవకాశముండడంతో రక్త నమూనాలు సేకరించి పరీక్షలు కూడా నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా గ్రామాల్లో ఫీవర్ సర్వే పక్కగా చేపట్టి, జ్వర లక్షణాలున్న వారిని త్వరగా గుర్తించాలని స్పష్టం చేశారు. వాహనంలో ఉండే ఈసీజీ యంత్రం పనితీరుతో పాటు మందుల కొరత లేకుండా చూడాలని ఆదేశించారు. రోగుల తనిఖీలను ఆన్లైన్లో పొందుపరచాలని, అలాగే దీర్ఘకాలిక వ్యాధుల చికిత్సలు కూడా నెలవారీ సక్రమంగా 104 వాహనాల్లో జరగాలని, అధిక రక్తపోటు మధుమేహం తదితర మందులు రోగులకు సక్రమంగా పూర్తిస్థాయిలో అందాలన్నారు. ప్రజలకు సేవలు అందిస్తున్న 104 పనితీరు మెరుగుపడాలని సూచించారు. అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులకు సూచించారు. సీతానగరం పిహెచ్సి వైద్యాధికారి డా. ఉషారాణి, వైద్య సిబ్బంది 104 సిబ్బంది పాల్గొన్నారు.

# కోన యువకుడు కేరళలో ఆత్మహత్య



**మక్కువ, జూలై 24,మేజర్ న్యూస్:** పార్వతీపురం మండలం జిల్లా , మక్కువ మండలం, కోన గ్రామానికి చెందిన యువకుడు కేరళ రాష్ట్రం కాసరగోడ్ లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యులు , గ్రామస్తులు దించిన వివరాల ప్రకారం.. కోన గ్రామానికి చెందిన మడక గోవర్ధన రావు (28) అవివాహిత యువకుడు కేరళ రాష్ట్రం కాసరగోడ్ జిల్లా కేంద్రంలో గల ఒక ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నారు. తనతో దబ్బగెడ్డ గ్రామానికి గ్రామానికి చెందిన తమ స్నేహితుడు కలసి ఒకే రూంలో ఉంటున్నట్టు తెలిసింది. స్నేహితులు స్వగ్రామానికి రావడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం రాత్రి తను నివాసం ఉంటున్న రూం లో ఫ్యాన్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు మరో చోట ఉన్న స్నేహితుడు చూచి, కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియ రాలేదు. అంది వచ్చిన కుమారుడు అకారణంగా ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో తల్లిదండ్రులు రామకృష్ణ , చిన్నమ్మలతో పాటు కుటుంబ సభ్యులు బోరున విలపిస్తున్నారు.

# పాఠశాల భవనం మంజూరుకు కృషి



**సీతంపేట, జూలై 24, మేజర్ న్యూస్:** ఐటీడీఏ పరిధిలోని జీపీఎస్ పాఠశాలల్లో శిథిలావస్థ దశలో ఉన్న పాఠశాలలకు పక్కా భవనాలు మంజూరుకు కృషి చేస్తామని ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు అన్నారు. గురువారం ఆయన సీతంపేట మండలంలోని ఎగువదారబ జీపీఎస్ పాఠశాలలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పక్కా భవనాల మంజూరుకు ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని అవి త్వరగా మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన కొనసాగించాలని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సీఆర్టీ ఉపాధ్యాయుడు ఎటువంటి అనుమతులు లేకుండా గైర్హాజరు కావడం గమనించి ఆయనకు మెమో జారీ చేయుటకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాషా వాలంటీరు సింహాచలం తదితరులు పాల్గొన్నారు

# పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు




**గుమ్మలక్ష్మీపురం, జూలై 24, మేజర్ న్యూస్:** విద్యార్థుల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్. భాస్కరరావు ఆధ్వర్యంలో జూలై 21 నుండి అక్టోబర్ 31 వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు జిల్లా అంధత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి పర్యవేక్షణ లో నేత్ర పరీక్షలు నిర్వహించి, దృష్టి దోషం వున్న విద్యార్థులకు ఉచితంగా పరీక్షలను నిర్వహించిన అవసరమైన వారికి కళ్ళద్దాలను సరఫరా చేస్తున్నామని అన్నారు. ఇందులో భాగంగా గురువారం గుమ్మలక్ష్మీపురం మండలంలోని గొరడ ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు నేత్ర పరీక్షలు నిర్వహించి 3 గురు విద్యార్థులకు దృష్టి దోషం వున్నట్లు గుర్తించి వారికి త్వరలో కళ్ళ జోళ్ళు పంపిణీ చేస్తామని అన్నారు. ఈ కళ్ళ జోళ్ళు తో కంటి చూపు కాపాడుకోవడానికి శ్రద్ధ చూపాలని జీరు నగేష్ రెడ్డి కోరారు.ఈ కార్యక్రమంలో ఆప్తాల్మిక్ అసిస్టెంట్ సన్యాసమ్మ నేత్ర పరీక్షలు చేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎమ్. ఎల్. హెచ్. పి, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వ విద్యాలయం



**పాలకొండ, జూలై 24, మేజర్ న్యూస్:** గ్రంథాల యోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 135 వ జయంతి వేడుకలు గురువారం పాలకొండ శాఖా గ్రంథాలయములో జరిగాయి. తొలుత ఆయన చిత్రపటానికి ఇంచార్జి గ్రంథాలయాధికారి బబ్బురు గణేష్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణ 24 జూలై 1890లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం తాలూకా బిక్కవోలు మండలంలో జన్మించారు. గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతము విశేష కృషి చేశారు. గ్రంథాలయ ఉద్యమకారుడుగా ,గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచారని అన్నారు1919 నవంబరు 14 న చెన్నయ్ నగరంలో తొలి " అఖిల భారత పౌర గ్రంథాలయం" ను స్థాపించారు. అతను ప్రజా గ్రంథాలయమే ప్రజల విశ్వ విద్యాలయం " అని చాటి చెప్పారు.సహాయకుడు ఈశ్వర్ విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# ఘనంగా 'అయ్యంకి' జన్మదిన వేడుకలు




**గరుగుబిల్లి ,జులై 24, మేజర్ న్యూస్ :**మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మరియు గ్రంథాలయ పితా మహులు అయ్యంకి వెంకట రమణయ్య పుట్టినరోజు వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రంథాలయ పితా మహులు అయ్యంకి వెంకట రమణయ్య చిత్రపటంకు శాఖ గ్రంథాలయం నిర్వాహకులు నల్ల మధుసూదనరావు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం జరిగిన సమావేశంలో గ్రంథాలయ నిర్వ హకులు మధుసూదనరావు మాట్లా డుతూ గ్రంథాలయాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువ లేనివని విద్యార్ధులకు తెలియ జేశారు.అదే విధంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయులు మంత్రబుడ్డి సింహాచలంనాయుడు, మీసాల రాజశేఖర్, అధిక సంఖ్యలో విద్యా ర్థులు పాల్గొన్నారు

# అచ్యుతానందన్‌కు ప్రజాసంఘాల ఘన నివాళి




**గుమ్మలక్ష్మీపురం, జూలై 24 (మేజర్ న్యూస్):** కేరళ మాజీ ముఖ్యమంత్రి, ప్రజా ఉద్యమ నేత వి ఎస్ అచ్యుతానందన్ కు సిఐటియు ఆధ్వర్యంలో గుమ్మలక్ష్మీపురంలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ మాట్లాడుతూ.. దేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన పోరాటాలను నిర్మించిన ఘన చరిత్ర కలిగిన నేత వి ఎస్ అని కొనియాడారు. అచ్చుతానందం బాల్యం నుండే భూపోరాటాలను, కార్మిక వర్గ పోరాటాలను నిర్మించడంలో ఆయన కృషి ఎన లేనిదని కొనియాడారు. కేరళ ట్రావెన్ కోర్ జమీందారులకు వ్యతిరేకంగా నిర్వహించిన ప్రఖ్యాత పున్నప్రవైరాల భూ పోరాటం నడిపింది ఆయనే నని, దేశంలో భూ సమస్యకు పరిష్కారం చూపే దిశగా అనేక పోరాటాలను అచ్యుతా నందన్ నిర్మించారని, నవ కేరళ నిర్మాణంలో వీ ఎస్ అచ్యుతానందన్ కృషి ఎనలేనిదని అన్నారు.అలాంటి మహెూన్నతమైన వ్యక్తిత్వం కలిగిన ఆదర్శ కామ్రేడ్ కు ఘనమైన నివాళి అర్పించడం అంటే ఆయన ఆశీస్సుల సాధనకు కృషి చేయడమేనని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు కే.గౌరీశ్వరరావు, సత్యవతి, కస్తూరి, నిర్మల, కంటూ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణను పరిశీలించిన ఎంపీడీవో



**సీతానగరం, జూలై 24, మేజర్ న్యూస్:** మండలం లోని బూర్జ గ్రామ పంచాయతీలో ఇంటింటి చెత్త సేకరణ ఎంపీడీవో ఎంఎస్ ఎల్ఎన్ ప్రసాద్ గురువారం పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రీన్ అంబాసిడర్ ప్రతి ఇంటి దగ్గరికి వెళ్లే బుట్టల ద్వారా సేకరణ చేసి తడి చెత్త పొడి చెత్తను వేరు చేసి అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారుచేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలని సూచించారు. అనంతరం మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్ లో బ్లీచింగ్ కలిపి శుభ్రం చేయాలని సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఈవో పి ఆర్ డి కేకే కుమార్ వర్మ . గ్రామ సర్పంచ్ ఆర్ దాసు క్రాస్ మిత్రులు పాల్గొన్నారు

# ప్రతి ఒక్కరు సినిమా చూసి ఆదరించండి



**పాలకొండ, జూలై 24,మేజర్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా పవన్ కళ్యాణ్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూసిన హరిహర వీరమల్లు చిత్రం నేడు విడుదలైంది. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాలకొండ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అభిమానులు, జనసైనికులతో కలిసి థియేటర్ వద్ద సందడిగా సినిమా చూసారు. పాలకొండ లోని కోటదుర్గమ్మ ఆలయం నుండి థియేటర్ వరకు ర్యాలీగా వెళ్లి పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. మెగా అభిమానుల కోలాహలం మధ్య సాధారణ ప్రేక్షకుడిలా పవన్ కళ్యాణ్ సినిమాను ఆద్యంతం ఎంజాయ్ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అభిమానులు, జనసైనికులే కాక ప్రపంచం మొత్తం హరి హర వీరమల్లు చిత్రం కోసం వేచి చూసిందని గురువారం ప్రపంచవ్యాప్తంగా విడుదలయి హిట్ టాక్ తో నడుస్తుందని ఎమ్మెల్యే జయకృష్ణ అన్నారు. ఒక పక్క ప్రజాసేవ చేస్తూనే మరో పక్క ప్రొడ్యూసర్ నష్టపోకూడదు అని రెమ్యూనరేషన్ కూడా వదులుకున్న గొప్ప మనసున్న వ్యక్తి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. ఫైట్ సీన్స్ సినిమాకి హైలైట్ అని వాటిని స్వయంగా మా పవన్ కళ్యాణ్ గారే డైరెక్ట్ చేసారు అన్నారు. ప్రతి ఒక్కరు కుటుంబ సమేతంగా వచ్చి సినిమా చూసి రికార్డులు తిరగరాయాలని ఆయన ప్రజలను కోరారు.

# సిఐటియు అఖిల భారత జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 24, మేజర్ న్యూస్:** సిఐటియు అఖిలభారత జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి బి. వి. రమణ పిలుపునిచ్చారు. గురువారం గుమ్మలక్ష్మీపురం లోని గిరిజన భవనంలో మండల కన్వీనర్ కే. గౌరీశ్వరరావు అధ్యక్షతన జరిగిన సిఐటియు అనుబంధ రంగాల కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో కార్మిక వర్గం అనేక సమస్యలు ఎదుర్కొంటున్నదని, ఈ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. కార్పొరేట్లకు మేలు చేసేందుకు కార్మిక వర్గం యొక్క హక్కులను హరించేందుకు కేంధ్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూను కుంటున్నాయని, ఈ విధానాలకు వ్యతిరేకంగా బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించడంలో సిఐటియు అగ్ర భాగాన నిలిచిందని తెలిపారు. దేశంలో వివిధ రంగాల కార్మికులను,సంఘాలను ఐక్యం చేసి బలమైన కార్మిక వర్గ పోరాటాలను నిర్మించేందుకు డిసెంబర్ 31, జనవరి 1 నుండి 4 వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలు దోహదపడతాయని తెలిపారు. ఈ మహాసభలకు ముందుగా రాష్ట్ర, జిల్లా మహాసభలు నిర్వహించనున్నామని, అందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా మహాసభలు సెప్టెంబరు 13, 14 వ తేదీలలో పాలకొండలో జరుగుతాయని,ఈ మహాసభలను జిల్లాలోని కార్మిక వర్గం జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ కే. గౌరీశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు సత్యవతి ,కస్తూరి, నిర్మల,ఆర్. ఎందుదొర, కంటూ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో వైద్య శిబిరం



**సీతానగరం, జూలై 24, మేజర్ న్యూస్:** మండలం పెదంకలాం పరిధిలో గల లక్ష్మీ పురంలో గ్రామంలో పి హెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం గత రెండు రోజులు గా నిర్వహిస్తూ క్షేత్ర స్థాయి సిబ్బంది తో ఇంటింటికి తిరిగి లార్వా గుర్తించడానికి జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణతో సర్వలెన్స్ చేయడం జరిగింది. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ సీజనల్ జ్వరాలు వైరల్ జ్వరాలకు పారిశుధ్యమే ప్రధానాస్త్రమని జిల్లా సహాయ మలేరియా అధికారి సూర్యనారాయణ అన్నారు. డి ఎమ్ ఓ ఆదేశాల మేరకు గురువారం పెదంకలాం పి హెచ్ సీ పరిధిలో గల లక్ష్మీపురం గ్రామంలో జ్వరాల పరిస్థితిని పరిశీలించడానికి ,ఏ ఎమ్ ఓ . హెచ్ ఎస్ జయ గౌడు లార్వా సర్వే చేసి రిపోర్టును సమర్పించాలని సూచించారు.ఇంటి పరిసరాలు పొడిగా ఉన్నప్పుడే దోమల వృద్ధి కుంటుపడుతుంది . ప్రస్తుతం జ్వరాలతో బాధపడుతున్న బాధితులకు పరామర్శించి వారిలో ముగ్గురికి రక్త నమూనాలను సేకరించి పరీక్ష కోసం విజయనగరం పంపించారు. ఇవి వైరల్ జ్వరాలని ఆందోళన చెందవలసిన అవసరం లేదని ప్రజలకు చెప్పారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎమ్ ఎల్ హెచ్ పి హరిప్రియ, ఏ ఎన్ ఎమ్ లక్ష్మి, ఆరోగ్య కార్యకర్త ప్రసాద్ ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

# అరకొర ఎరువుల సరఫరాతో అన్నదాతల అవస్థలు

## రైతుల కష్టాలను పట్టించుకోని అధికారులు



**గరుగుబిల్లి ,జూలై 24, మేజర్ న్యూస్:** ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ఎరువుల కోసం కర్షకులకు కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో వరి ఉభాలు ముమ్మరంగా జరుగుతున్న నేపథ్యంలో రైతులకు అవసరమైన ఎరువులు పూర్తిస్థాయి లో సరఫరాకు వ్యవసాయ శాఖ అధికారులు తగు చర్యలు చేపట్టడం లేదని రైతులు అంటున్నారు.ఎరువు ల కోసం రైతులు పడుతున్న ఇబ్బం దులను వ్యవసాయ శాఖ అధికారు లు పట్టించుకోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా అరకొర ఎరువులు సరఫరా చేస్తుండడంతో అన్నదాత లు అవస్థలకు గురవుతున్నారు. ఎరువుల సరఫరాలో వ్యవసాయ శాఖ అధికారుల ముందస్తు ప్రణాళిక లు లేని కారణంగా భూములు తక్కువ ఉన్న అదేవిధంగా ఎక్కువ ఉన్న ఒక రైతుకు ఒక యూరియా, ఒక డిఏపి బస్తా సరఫరా చేస్తుండ డంతో ఏమి చేయాలో అర్థం కావడం లేదని అన్నదాతలు ఆందోళన చెందు తున్నారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి మండల పరిధిలోని ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలు ద్వారా డి ఏ పి మరియు యూరియా సరఫరా ప్రారంభించారు. అయితే ఎరువులు సరిపడినంత తెప్పించని కారణంగా ఆయా గ్రామాల రైతులకు రైతు సేవా కేంద్రాలు ద్వారా ఒక రైతుకు ఒక యూరియా, ఒక డి ఏ పి బస్తా ఇస్తుండడంతో ఏమి చేయాలో తెలియడం లేదని రైతులు పేర్కొం టున్నారు.గొట్టివలస, చినగుడబ, ఉల్లిభద్ర, పెద్దూరు, తదితర రైతు సేవా కేంద్రాల పరిధి లోని ఆయా గ్రామాల రైతులు ఎరువులు కోసం అధిక సంఖ్యలో తరలివచ్చారు. అయితే వ్యవసాయ శాఖ అధికారు లు తెప్పించిన యూరియా,డిఏపి బస్తాలు తక్కువ, రైతులు ఎక్కువ మంది రావడంతో వున్న మేరకు పంపిణీ పూర్తి చేశారు. దీంతో ఎరువులు అందని రైతులు తీవ్ర నిరాశతో వెనుదిరిగారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజా ప్రతి నిధులు పట్టించుకుని రైతులకు అవసరమైన ఎరువులను పూర్తి స్థాయిలో సరఫరా చేయాలని ఆయా గ్రామాల రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## హరి హర వీరమల్లు మొదటి ఆటకు జన సైనికులు, కురుపాం ఎమ్మెల్యే జగదీశ్వరి హాజరు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 24 (మేజర్ న్యూస్):** ప్రపంచవ్యాప్తంగా జనసేన పార్టీ అధ్యక్షులు,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నటించిన చారిత్రాత్మక చిత్రం హరిహర వీరమల్లు చిత్రంను మొదటి రోజు మొదటి ఆటకు కురుపాం నియోజకవర్గం సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు మరియు నియోజకవర్గ నాయకుల ఆహ్వానం మేరకు చిత్రంను వీక్షించడానికి ప్రభుత్వ విప్, కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి గురువారం పార్వతీపురం వెళ్లారు. కురుపాం ఏఎంసి చైర్మన్ కద్రక కళావతి మరియు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు వెంపటాపు భారతి, గుమ్మలక్ష్మీపురం తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, బిజెపి నాయకులు నిమ్మక సింహాచలం, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మూవీ చూసిన తర్వాత ఎంతో బాగుందని, ఒక చారిత్రక సినిమాను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేశారని ఈ చిత్రం దేశంలోనే ఉత్తమ చిత్రంగా ఆడాలని, సినిమా యొక్క విశేషాలను తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే జగదీశ్వరికి మరియు నాయకులకు కురుపాం నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త మల్లేశ్వర రావు మరియు వీర మహిళలు,కురుపాం నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## బదిలీపై వెళ్లిన సచివాలయ సిబ్బందికి ఘన సన్మానం



**గరుగుబిల్లి, జూలై 24, మేజర్ న్యూస్:** ఉద్యోగులకు బదిలీలు తప్పవని అయితే వారు పనిచేసిన కాలంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) అన్నారు. మండల పరిధి లోని రావుపల్లి గ్రామ సచివాలయం లో పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా ఇతర మండలాల సచి వాలయాలకు బదిలీపై వెళ్లిన ఉద్యో గులకు గురువారం గ్రామ సచివాల యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళుతున్న సచివాలయం వెటర్నరీ అసిస్టెంట్ మర్రాపు భారతి, ఏ ఎన్ ఎం గొట్టాపు జానకి, తదితర సచివాలయ సిబ్బం దికి గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్) దంపతులు శాలువ కప్పి ఘనంగా నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సర్పంచ్ మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రజలకు అంద జేయడంలో సచి వాలయ సిబ్బంది ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఈకార్యక్రమం లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ధ్యాన జగత్తుకు పత్రీజీ సేవలు చిరస్మరణీయం



**నెల్లిమర్ల, జూలై 24, మేజర్ న్యూస్:** ధ్యానాన్ని విస్తృతం చేయడంలో బ్రహ్మర్షి పితామహ పత్రీజీ సేవలు చిరస్మరణీ యమని ప్రముఖ పిరమిడ్ మాస్టర్, ధ్యాన శిక్షకులు దాట్ల రాయ జగపతిరాజు అన్నారు. నెల్లిమర్ల పట్టణ పరిధిలోని బృందావన్ వ్యాలీలో ఉన్న పిరమిడ్ ధ్యాన మందిరంలో పత్రీజీ స్మృతి స్మరణోత్సవం కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న జగపతిరాజు ధ్యాన జగత్తుకు పత్రీజీ అందించిన సేవలను కొనియాడారు. ధ్యాన విశిష్టతను విశ్వవ్యాప్తం చెయ్యడంలో ఆయన సఫలీకృతమయ్యారని చెప్పారు. పత్రి జెన్ పిరమిడ్ ధ్యాన మందిరం నిర్వాహకులు కృష్ణారెడ్డి, క్వాంటం లైఫ్ యూనివర్సిటీ సభ్యులు భానుమూర్తి.. పత్రీజీతో తమ అనుభవాలను వివరించారు. పత్రీజీ నిరాడంబరతకు నిదర్శనమని కొనియాడారు. ధ్యానం సర్వరోగ నివారిణి అని చెప్పారు. నిత్యం ధ్యానం చెయ్యడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం పొందవచ్చునని తెలిపారు. పిరమిడ్ మాస్టర్లు మొయిద ప్రకాశరావు, లెంక రాము, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల ఏర్పాట్లపై అపోహాలొద్దు

ఏపీఈపీడీసీఎల్ ఎస్ఈ మల్లికార్జునరావు



**పార్వతీపురం,జూలై 24 , మేజర్ న్యూస్ :** విద్యుత్ స్మార్ట్ మీటర్ల బిగింపుపై ఎటు వంటి అపోహలు అవసరం లేదని, వీటి వల్ల వినియోగదారులపై ఎలాంటి అదనపు ఛార్జీల భారం ఉండదని ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కె.మల్లికార్జునరావు స్పష్టం చేశారు.సందర్భంగా గురువారం స్థానిక జిల్లా విద్యుత్ కార్యాలయం లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారుల సేవలలో పారదర్శకతను మరింత పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం ఆర్ డి ఎస్ ఎస్ పథకంలో భాగంగా అన్ని రాష్ట్రాలలో స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ప్రారంభించిందని అందుకు అనుగుణంగా ప్రస్తుత మీటర్ల స్థానంలో స్మార్ట్ మీటర్లతో మార్చాలనే ప్రతిపాదనకు 2021 ఫ్రీ బ్రవరి లో ఏపీఈఆర్సీ ఆమోదం తెలిపిందని తెలిపారు. ఏపీఈఆర్సీ రెగ్యులేషన్ 2021 ప్రకారం ప్రభుత్వ, వాణిజ్య కేటగిరీల వినియోగదారులకు వీటిని బిగిస్తున్నామని చెప్పారు. వీటితోపాటు ఎక్కువ విద్యుత్ వినియోగం కలిగినగృహవినియోగదారులకు కూడా అమర్చుతున్నామని తెలిపారు. స్మార్ట్ మీటర్లను అమర్చే ముందు వాటి ప్రత్యేకతలు, ప్రయోజనాలపై విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు అవగాహన కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఎలాంటి అదనపు ఛార్జీల ఉండవు... స్మార్ట్ మీటర్ ఏర్పాటుసమయంలోవినియోగదారులువాటి ఖరీదుకానీ, ఛార్జీలు కానీ, మామూళ్లు కానీ చెల్లించవలసిన అవసరం లేదని ఎస్ ఈ తెలిపారు. అంతేకాకుండా విద్యుత్ బిల్లుతో పాటు నెలవారీగా ఎటువంటి ఇన్స్టాల్ మెంట్లు వసూలు చేయమని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటు వల్ల వినియోగదారులపై విపరీత భారాలు పడతాయనే ఆందోళన అవసరం లేదన్నారు. స్మార్ట్ మీటర్లు పాతమీటర్ల కంటే ఎక్కువ విద్యుత్ వినియోగాన్ని నమోదు చేయవని, వీటి కారణంగా బిల్లులు పెరిగే ప్రసక్తే లేదని ఉద్ఘాటించారు. మరింత పారదర్శకత పెరుగుతుంది. పాత మీటర్లతో పోలిస్తే స్మార్ట్ మీటర్ల ద్వారా మరింత పారదర్శకత పెరుగుతుందని ఎస్ ఈ పేర్కొన్నారు. వినియోగదారులకు ప్రస్తుత విద్యుత్ వినియోగాన్ని పర్యవేక్షించడానికి, వినియోగాన్ని సరిపోల్చుకోవడానికి స్మార్ట్స్ మీటర్లు సహకరిస్తాయన్నారు. స్మార్ట్ మీటర్ కన్స్యూమర్ యాప్ వినియె ద్వారా రోజంతా కనెక్ట్ అయి ఉంటాయని, ఫలితంగా వినియోగదారులు తమ వినియోగాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని చెప్పారు. పైగా అధిక వినియోగాన్ని నియంత్రించుకొంటూ విద్యుత్ బిల్లులను తగ్గించుకొనేందుకు" సహకరిస్తాయని అన్నారు. పవర్ ట్రిప్ అయిన సమయంలో త్వరితగతిన గుర్తించి తద్వారా విద్యుత్ సరఫరాను వేగంగా ప నరుద్ధరించేందుకు వీలు కలుగుతుందన్నారు. విద్యుత్ వినియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో వినియోగదారులకు వినియోగ అలెర్టను ఎప్పటికప్పుడు అందిస్తామన్నారు. సహాయపడటానికి సంబంధించిన వివిధ రకాల స్మార్టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి వారు నిర్ణయించిన టారీఫ్ ప్రకారమే విద్యుత్ బిల్లులు వసూలు చేస్తామని తెలిపారు. బిల్లు వివరాలను నేరుగా వినియోగదారుని మొబైల్ కు చేరవేస్తామని చెప్పారు. ఈ-బిల్ లో చెలియోగదారులు వినియోగించిన యూనిట్లు, వాటికి తెలియ చేస్తామన్నారు. విద్యుత్ వినియోగం, ఖర్చుపై పూర్తి నియంత్రణ వినియోగదారుల చేతుల్లో ఉండటం వలన విద్యుత్ యెయోగాన్ని మెరుగ్గా త్ వియోగాన్ని మెరుగ్గా ప్లాన్ చేయడంలో స్మార్ట్ మీటర్లు ఛార్జీలు మొదలైన వివరాలు సవివరంగావినియోగదారులకు సహాయకరిస్తాయన్నారు. వినియోగదారులు టోల్ ఫ్రీ నెంబర్ 1912 కు సంప్రదించవచ్చని ఎస్ ఈ కే.మల్లికార్జునరావు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఈ ఈ కె. గోపాలరావు నాయుడు తదితరులు పాల్గొన్నారు .

## చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి



**బొబ్బిలి, జూలై 24, మేజర్ న్యూస్:** గ్రామాల్లో చెత్త సేకరణ పై ఆయా సచివా లయం సిబ్బంది ప్రజ లకు అవగాహన కలి గించేందుకు కృషి చే యాలని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలి పారు. ఈ మేరకు ఆయన బొబ్బిలి మండలం చింతాడ గ్రామంలో గార్బేజ్ కలెక్షన్ తనిఖీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్త సేకరణ పంపిణీ పై ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రతిరోజు వీధులను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రీన్ అంబాసిడర్లు చెత్త సేకరణ తడి చెత్త పొడి చెత్త వేరు చేయించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు

## నేటి నుంచి రావివలస శ్రీసంతోషిమాత ఆలయంలో ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి జూలై 24, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని రావివలస గ్రామములోని శ్రీసంతోషి మాత ఆలయంలో శ్రావణ మాసం ప్రారంభం సందర్భంగా శుక్రవారం నుంచి వచ్చే నెల 23వ తేదీ వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. శ్రావణ మాసం సందర్భంగా శ్రీసంతోషిమాత ఆలయంలో అయి దు శుక్రవారాలు ప్రత్యేక పూజా కార్య క్రమాలను నిర్వహించనున్నారు. అదేవిధంగా వచ్చే నెల 8వ తేదీ మూడవ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతమును ఆలయ ప్రాంగ ణంలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పా ట్లు చేస్తున్నామని జైసంతోషి మాత సేవా సంఘం సభ్యులు తెలిపారు. శ్రావణమాసం సందర్భంగా కుంకు మార్చనలు జరుగుతాయని పేర్కొ న్నారు. ఆగస్టు ఒకటవ తేదీన శ్రీ సంతోషిమాత జన్మదిన వేడుకల ను నిర్వహించడం జరుగుతుందన్నా రు. ఆగస్టు 9వ తేదీన శ్రావణ పౌర్ణమి (రాఖీ జంజ్యాలపౌర్ణమి) సందర్భ ముగా ప్రాతఃకాలమున శ్రీసంతోషి మాత ఉత్సవమూర్తికి క్షీరాభిషేకం అనంతరం ప్రత్యేక పీఠంపై శ్రీసంతోషి మాతను ఆవాహనం చేసి కుంకు మార్చనలు తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించడం జరుగు తుందని వెల్లడించారు. శ్రావణ మాసం సందర్భంగా జైసంతోషిమాత ఆలయంలో ఆలయ ప్రధాన అర్చ కులు తామరపల్లి వెంకటలక్ష్మి నరసింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహిం చడం జరుగుతుందని సేవా సంఘం సభ్యులు పేర్కొన్నారు. పూజా కార్య క్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరిం చాలని కోరారు.

## సకాలంలో ఎరువులు అందకపోవడంతో రైతుల ఇబ్బందులు: లక్షం నాయుడు



**బొబ్బిలి, జూలై 24, మేజర్ న్యూస్:** మన రాష్ట్రంలో యూరియా సకాలంలో దొరకక రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. రైతన్న ఒక్క యూరియా బస్తాకు రోజులు తరబడి ఉన్న పరిస్థితి వచ్చినది. ఖరీఫ్ సీజన్ ఆరంభమై రెండు నెలలు కావస్తున్నది. ఉత్తరాంధ్రలో ఎక్కువ మెట్టు భూముల్లో మొక్కజొన్న పంట అధికముగా పండిస్తారు. ఇప్పుడు వర్షాలు పడుతున్నాయి. ఇదే అదునులో యూరియా వేయాలి. అదును తప్పితే పంట దిగుబడి తగ్గిపోతుంది అందుచేత ఇప్పుడు మొక్కజొన్న వరి ఆకు మడులకు యూరియా అత్యవసరము సకాలంలో యూరియా దొరకడం లేదు. దానితో రైతు సేవ కేంద్రాల వద్ద పడి కాపులు కాస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వచ్చిన కొద్దిపాటి యూరియాను అధికార పార్టీ నాయకులు యూరియాను దౌర్జన్యముగా తరలించకపోతున్నారు. ప్రతి రైతుకు అందవలసిన ఎరువులను కూడా పక్షపాతముగా వ్యవహరించడం తగదని రైతు సంఘం నాయకులు వేమిరెడ్డి లక్షం నాయుడు తెలిపారు. ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో యూరియా కోసం బాహాబాయిగా దాడులు చేసుకుంటున్నారు ఇటువంటి పాకడ లు గతంలో ఎన్నడు చూడలేదు అసలు ఈ రాష్ట్రం లో పాలన సాగుతుందా కూటమి ప్రభుత్వం అధి కారం లోకి వచ్చిన తర్వాత పాలనపై దృష్టి పెట్టకుండా కేవలం కక్ష రాజకీయాలపై వైపు మొగ్గు చూపుతున్నది అందువలన ఈ రాష్ట్ర రైతాంగాన్ని ఇన్ని కష్టాలు నష్టాలు చ వి చూడ వలసి వస్తున్నది ఇక ప్రైవేటు వ్యాపారులు ఒక 45 కేజీలు యూరియా బస్తా కంపెనీ రేట్ ప్రకారం సబ్సిడీ పోను 266 రూపాయల కు అమ్మాలి అటువంటిది వారు ఒక యూరియా బస్తా 350 నుండి 400 రూపాయల వరకు అమ్ముకుంటున్నారు అలా కాకుండా రైతుకు అవసరమున్న లేకపోయినా ఇంకొక ఎరువును అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు దీనివలన రైతుకు అనవసర ఖర్చు పెరిగిపోతున్నది కాబట్టి అధికారులు స్పందించి ఇటువంటి దోపిడీ వర్తుకులపై కఠిన చర్యలు చేపట్టాలి ఇటువంటి విధానాన్ని అరికట్టాలని కోరారు.

## తుమరాడలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ



**బలిజిపేట, జూలై 24, మేజర్ న్యూస్:** మండలం తుమరాడ గ్రామంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే జోగారావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను గాలికి వదిలి కేవలం పదవుల కోసమే చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఆరాటపడ్డారని చేశారు ఆడపడుచులకు 18 సంవత్సరాల నిన్న ఆడపడుచులకు 1500 రూపాయలు నెలనెలా ఇస్తామని మోసం చేశారు సరైన ధ్రువపత్రాలు లేవని తల్లికి వందనం ఎగ్గొట్టారని రైతన్నలు మోసం చేసి నడ్డి విరిచారని వారికి ఇవ్వాల్సిన అన్నదాత సుఖీభవ నేటికి ఇవ్వలేదు ఎక్కడ మౌలిక సదుపాయాలు కల్పించకుండా మాటలు గారడీ మాత్రమే చేస్తున్నారు ఈ ప్రభుత్వమని హెగ్డేవా చేశారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ తూర్పు కాపు చైర్మన్ శ్రీకాంత్ మండల ఎంపీపీ గుడివాడ నాగమణి వైస్ ఎంపీపీ సాయిరాం పాలవలస మురళి జెడ్పిటిసి రవి, శ్రీరామ్మూర్తి మరియు వివిధ గ్రామాల నుండి వచ్చిన సర్పంచులు ఎంపీటీసీలు, అభిమానులు పాల్గొన్నారు

## బుదరాయవలస సచివాలయ సిబ్బందికి ఘనంగా సత్కారం.!



**మెరక ముడిదాం, జూలై 24, మేజర్ న్యూస్:** ప్రతి ఉద్యోగి తాను పనిచేసే ప్రాంతంలో పొందే ప్రజాభిమానమే వారి పనితీరుకు గీటురాయిగా నిలుస్తుందని పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల బుదరాయవలస .సచివాలయంలో బదలీ అయిన సిబ్బందిని స్థానికులు, ప్రజాప్రతినిధులు గురువారం ఘనంగా సత్కరించారు. కార్యదర్శి షర్మిల, విలేజ్ సర్వేయర్ అశోక్, మహిళా పోలీసు లలిత, జనార్ధన్ లు ఇక్కడి సచివాలయంలో సేవలు అందిస్తూ ఇటీవల బదిలీ అయిన నేపథ్యంలో జరిగిన సత్కార కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ గంగయ్య, ఎంపీటీసీ సభ్యుడు తమ్మినాయుడు, బి జె పి మండల అధ్యక్షుడు సరిది. రామునాయుడు మాజీ జెడ్పీటీసీ సింహాచలం, మాజీ సర్పంచి రెడ్డి.వెంకటి , బాలి .మహేష్ తదితరులు హాజరై ప్రసంగించారు. బదిలీ అయిన ఐదుగురు ఉద్యోగుల సేవలను స్థానికులు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని వారు అన్నారు. ప్రజలతో నిత్యం మమేకమవుతూ స్నేహ సంబంధాలు ఏర్పరుచుకొని అందరి ఆదరాభిమానాలను పొందారని ప్రశంసించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎంతో చొరవ చూపారని కొనియాడారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో కీలకపాత్ర పోషించారని అభినందించారు. ఉద్యోగ జీవితంలో బదిలీలు సహజమని, కానీ, నిబద్ధత, సమర్ధతతో పని చేస్తే ప్రజలు గుండెల్లో పెట్టుకుంటారని పేర్కొన్నారు. అనంతరం, బదిలీ అయిన సచివాలయ సిబ్బందిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అంద జేశారు. తమపై చూపిన అభిమానానికి సత్కార గ్రహీతలు కృతజ్ఞతలు తెలిపారు.

## బాబు షూ్యరిటీ మోసం గ్యారెంటీ



**సీతానగరం జూలై 24 మేజర్ న్యూస్:** మండలం పరిధిలో గల పాపంవలస . ఇప్పలవలస గ్రామాలలో వైసిపి మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, స్థానిక గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు సమక్షంలో ఇంటింటికి వంచన కార్యక్రమం చేపట్టి చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తేస్తూ ప్రజలకు జరిగిన మోసాన్ని వివరిస్తూ సూపర్ సిక్స్ హామీలు అమలు జరిగేలా ప్రభుత్వం పై వత్తిడి తెచ్చి ప్రజల పక్షాన వైయస్సార్ కాంగ్రెసు పార్టీ నిలవడం జరుగుతుంది అని ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైసీపీ పార్టీ నాయకులు బలగ శ్రీరాములు. శంకర్రావు. గోపాల్. ముకుంద తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కొబ్బరి మొక్కలు పంపిణీ




**సీతానగరం, జూలై 24, మేజర్ న్యూస్:** మండలంలో ఎంపిక చేసిన 27 గ్రామ పంచాయతీలకు కొబ్బరి మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని ఉపాధి హామీ ఏపీవో బాలకృష్ణ తెలిపారు ఈ మేరకు ఆయన ఆధ్వర్యంలో ఆయా గ్రామాలకు కేటాయించిన కొబ్బరి మొక్కలు ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 27 గ్రామ్ పంచాయతీలకు చెరువుగట్టుపైన నాటేందుకు 9 వేల5 వందల60 కొబ్బరి మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని.చెరువుగట్టుపైన మొక్కలు నాటడం పూర్తయిన తర్వాత గ్రామపంచాయతీలో ఉన్న మహిళా సంఘాలకు ఎడాప్ట్ చేయడంతో పాటు వాటి సంరక్షణ బాధ్యతలన్నీ వాళ్లే చూసుకుంటారని వారికి మూడు సంవత్సరాల పాటు మెయింటెనెన్స్ ఇవ్వడం కూడా జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఈసీ సోమేశ్వరరావు. సాంకేతిక సహాయకులు శ్రీదేవి .లక్ష్మణరావు. కృష్ణారావు. క్షేత్రస్థాయి సహాయకులు అప్పలనాయుడు. సంఘుందొర. సత్యనారాయణ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎల్ కోటలో శ్రావణమాసం ప్రత్యేక పూజలు



**లక్కవరపుకోట, జూలై 24 ,మేజర్ న్యూస్:** లక్కవరపుకోట మండల కేంద్రంలో గల శ్రీ వీరభద్ర స్వామి వారి ఆలయంలో శ్రావణమాసం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వేద పండితులు ఆలయ ప్రధాన అర్చకులు అక్కా జోషుల శ్రీహరి శర్మ తెలిపారు ఈ మాసంలో ప్రతి మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి ఉదయం 7:30 నుంచి 9 గంటల మధ్య పాశుపత అభిషేకం అనంతరం పాశుపత హెూమం ఈనెల 29వ తేదీ వచ్చే మంగళవారం నుంచి 19/8 న వచ్చే చివరి మంగళవారం వరకు నిర్వహించడం జరుగుతుంది అని ఆలాగే ప్రతి మంగళవారం సాయంత్రం గ్రామదేవత శ్రీ పట్టాలమ్మ అమ్మవారి ఆలయంలో కాత్యాయనీ వ్రతం కుంకుమ పూజలు నిర్వహించడం జరుగుతుందని శ్రీ హరి శర్మ తెలిపారు ఆలాగే 16వ తేదీ సెప్టెంబర్ మాసం లో పట్టాలమ్మ అమ్మ వారి ఆలయం లో శ్రీ స్వయంవరం కళా పార్వతి హెూమం నిర్వహిస్తామని ప్రతి శుక్రవారం గ్రామంలోని దేవాలయాల్లో ఒక్కొక్క దేవాలయంలో ఒక్కో శుక్రవారం చొప్పున ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆగస్టు 5వ తేదీన పట్టాల అమ్మవారిని శాకాంబరీ దేవి గా అలంకరిస్తామని ఈ విధంగా పవిత్ర మాసంగాభావించే శ్రావణ మాసంలో ఈ విధంగా ప్రత్యేక పూజా కార్యక్రమా లు ఏర్పాటు చేయడం ద్వారా గ్రామస్తులను ధార్మిక పదంలో నడిపించి వారి కుటుంబాలకు భగవంతుని ఆశీస్సులు అందేలా గురు బృందం సభ్యులు గ్రామస్తుల సహకారంతో చిరు ప్రయత్నం చేస్తున్నట్లు అయన తెలిపారు ఈ పూజల్లో పాల్గొనదచ్చిన వారు తమ పేర్లను గురుబృందం కి తెలియజేస్తే పూజా సామాగ్రి పూజా సమయంవివరాలు తెలియజేస్తారని ఆయన అన్నారు

## టీడీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించిన ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గరుగుబిల్లి, జూలై 24 ,మేజర్ న్యూస్:** మండల పరిధిలోని లఖనాపురం గ్రామంలో అనారోగ్య కారణాలతో ఇటీవల మృతి చెందిన మాజీ ఎంపిటిసి పుచ్చల నీలయ్య, తెలుగుదేశం పార్టీ కార్యకర్త తలచిం తల పొట్టయ్య కుటుంబ సభ్యులను కురుపాం నియోజకవర్గ శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి పరామర్శించారు. ఈమేరకు కురుపాం నియోజకవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి గురువారం స్వగృహాలకు వెళ్లి కుటుంబ సభ్య లను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అదే విధంగా మృతి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు మరియు తెలు గుదేశం పార్టీ కార్యకర్తకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.అదే విధంగా పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే జగదీశ్వరి కుటుంబ సభ్యు లకు భరోసా ఇచ్చారు.ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు ముదిలిబాబు విజయవాంకుసం, నరేష్, సింహాచలం, భాస్కరరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## జిల్లాలో పీఎం జన్మన్ కార్యక్రమంలో 5000 ఇళ్లు మంజూరు

**గుమ్మలక్ష్మీపురం, జూలై 24 (మేజర్ న్యూస్):** మన్యం జిల్లాలోని పీఎం జన్మన్ కార్యక్రమంలో భాగంగా 5000 ఇళ్లు మంజూరైనట్లు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ తెలిపారు. గుమ్మలక్ష్మీపురం లో గురువారం విలేకరులతో మాట్లాడారు. 1600 ఇళ్లు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయని, 130 ఇళ్లు పూర్తయినట్లు చెప్పారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.39,000 చెల్లిస్తుంది అన్నారు. కొన్ని ప్రాంతాలలో ఇళ్లు మంజూరు అయిన జియో ట్యాగింగ్ సరిగ్గా జరగకపోవడంతో ఆన్లైన్లో మంజూరు అయినట్లు కనిపించడం లేదన్నారు. అంగన్వాడి భవనాల మరమ్మతుల కోసం సమీపంలో ఉన్న పాఠశాలల ఫండ్ నుండి రూ. 5000 చొప్పున ఖర్చు పెట్టడం జరుగుతుందన్నారు. భద్రగిరి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంచాల కొరత ఉందన్నారు. సమీపంలో ఉన్న 50 పడకల ఆసుపత్రి భవనం పూర్తి అయితే రోగులకు మెరుగైన సేవలు అందుతాయి అన్నారు. జిల్లాలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో తోటపల్లి ప్రాజెక్టు వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నాగావళి లో 4000 క్యూసెక్కులు నీటి ప్రవాహం ఉందన్నారు. రేషలైజేషన్ లో భాగంగా మూడు, నాలుగు, ఐదు తరగతుల పిల్లలను 100 మీటర్లు దూరంలో ఉన్న పాఠశాలల్లో విలీనం చేయడం జరుగుతుందన్నారు. ఒకటి రెండు తరగతులు ఉంటాయి తప్ప ఆ పాఠశాలలను తొలగించే ప్రసక్తే లేదన్నారు. రెండవ విడత నాడు నేడు లో నిలిచిపోయిన పాఠశాలల భవనాలు పూర్తి చేసినందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆశ్రమ పాఠశాలల్లో ఎ ఎన్ ఎం ల నియామకాలు లేవని అడిగిన ప్రశ్నకు సమాధానం సచివాలయంలో ఉన్న ఎ ఎన్ ఎం లు విద్యార్థులకు ప్రతిరోజు వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుందన్నారు.

## బంకూరి కుటుంబాన్ని పరామర్శించిన అలజంగి జోగారావు



**బలిజిపేట జూలై 24, మేజర్ న్యూస్:** మండలం, తుమరాడ గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు బంకూరి శ్రీనివాసరావు తండ్రి దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూ గత కొన్నాళ్లుగా మంచాన పట్టి బాధపడుతున్న విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆలజంగి జోగారావు మండల నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి పరామర్శించి జాగ్రత్తగా ఉండాలని, మేము అండగా ఉంటామని చెబుతూ వారికి ధైర్యాన్ని కల్పిస్తూ భరోసాను కల్పించడం జరిగినది. ఈ పరామర్శలో ఆయనతోపాటు మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, స్థానిక సర్పంచ్, జిల్లా ప్రధాన కార్యదర్శి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు తదితరులు వెంట పాల్గొన్నారు.

# ప్రమాద భరితంగా మారిన వంజరి కొండ రహదారి

- వర్షం కారణంగా
- రాకపోకలు నిషేధం
- లంబసింగి సర్పంచ్ శాంతి కుమారి, మాజీ సర్పంచ్ రఘునాథ్



చింతపల్లి జూలై 24 మేజర్ న్యూస్:- లంబసింగి నుంచి వంజరి కొండ రహదారి మీదుగా జీ. మాడుగుల వైపు రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నందున, అదే క్రమంలో వర్షం కారణంగా రహదారి నిర్మాణానికి వేసిన మట్టి జారుతుండడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున, ప్రయాణికులు, వాహన దారులు ఇటువైపు రాక పోకలను సాగించకుండా ఉండాలని, లంబసింగి సర్పంచ్ కొర్ర శాంతి కుమారి, మాజీ సర్పంచ్ రఘునాథ్ అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ, మండలంలోని లంబసింగి, తాజంగి, వంజరి, జి మాడుగుల మీదుగా పాడేరు వెళ్లే ప్రయాణికులు, వాహన దారులు ,వారం రోజుల వరకు ఇటువైపు రాకపోకలను మానుకోవాలని కోరారు.వర్షాల కారణంగా నిర్మాణంలో ఉన్న రహదారికి వేసిన పోత మట్టి కారణంగా వంజరి కొండ రహదారి (ఘాట్ రోడ్డు)లో ఇరువైపులా వేసిన మట్టి జారు తుండడం వలన ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున వారం రోజుల వరకు లమ్మసింగి నుండి జీ మాడుగుల ప్రయాణం చేసే వాహన దారులు ప్రత్యా మ్నాయ మార్గంగా లోతుగెడ్డ జంక్షన్ మీదుగా ప్రయాణం చేయాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

## డ్రైనేజీలు నిర్మించే వరకు ఇంకుడు గుంతలు తీసుకోవాలి డిప్యూటీ ఎండిఓ

### (సూర్య కథనానికి స్పందన)

సూర్య ఎఫెక్ట్

రావికమతం, జూలై 24, మేజర్న్యూస్: మండలంలో కేబీపీ అగ్రహారం పంచాయతీ కేంద్రంలో గురువారం డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి పర్యటించారు. డ్రైనేజీలు



లేక గ్రామస్తుల ఇక్కట్లు శీర్షికన నేటి దినపత్రిక సూర్య లో గురువారం ప్రచురితమైన కథనానికి స్పందించిన సీతారామస్వామి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలు ఇళ్ల ముందు ఉన్న డ్రమ్ముల్లో నీటిలో లార్వా ఉన్నట్లు గుర్తించారు. ఈ లార్వా ప్రమాదకరమైన అంటువ్యాధికి కారణం కాగలదని తెలిపారు. ఈ నీటిని పారపోసి డ్రమ్ములు బోర్లించాలని సూచించారు. గ్రామ మొత్తం బ్లీచింగ్ జల్లించారు.

## పారిశుద్ధ్య సిబ్బందిని సన్మానించిన డిప్యూటీ ఎండిఓ



రావికమతం, జూలై 24, మేజర్న్యూస్: మండలంలో పి. పొన్నవోలు పంచాయితీకి చెందిన పారిశుద్ధ్య సిబ్బందిని డిప్యూటీ ఎండిఓ సీతారామస్వామి గురువారం సన్మానించారు. పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీరా చిన రాజు, వంకర అప్పారావులు నిర్దేశించిన పనులు బాధ్యతగా నిర్వహిస్తున్నారని కొనియాడారు, ఇటీవల జెడ్ జెన్నవరం పంచాయతీలో నిర్వహించిన పారిశుధ్య పనుల్లో కూడా వీరు పాల్గొని పారిశుధ్యం మెరుగుకు కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. దీనికి కృతజ్ఞతగా సన్మానించుకోవడం ధర్మమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి. రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా

### టి డి ఆర్ బాండ్లు పంపిణీ



మునగపాక, జూలై 25, మేజర్న్యూస్: అనకాపల్లి బైపాస్ రోడ్డు నుండి అచ్యుతాపురం వరకు. రోడ్డు విస్తరణ పనులను18 సంవత్సరాల నుండి సాధ్యం కాని పనిని. కూటమి ప్రభుత్వ ఏర్పాటైన తర్వాత. స్థానిక ఎలమంచిలి శాసనసభ్యులు. సుందరపు విజయ్ కుమార్ సారధ్యంలో. రోడ్డు పనులు ప్రారంభం అవడం చాలా ఆనందదాయకమని. ప్రజలు హర్షం వెలిబుచ్చారు,రోడ్డు వెడల్పు పనులు. మొదలు పెట్టడం ద్వారా. రోడ్డు పక్క ఉన్న రైతులు. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ పిలుపుమేరకు. మునగపాక మండలంలో నాగులపల్లి గ్రామపంచాయతీ. జగ్గయ్యపేట అగ్రహారం లో ఉన్న స్థలాన్ని కోయిలాడ అనురాధజిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ , ఆర్డిఓ ఆయేషా చేతుల మీదుగా గురువారం టిడిఆర్ బాండ్ తీసుకోవడం జరిగింది. భవనం కోల్పోయిన బాధితురాలు కొయిలాడ అనురాధ మాట్లాడుతూ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఈ రోడ్డు విస్తరణ వలన ప్రమాదాలు జరగకుండా, పారిశ్రామికంగా మన ఊర్లో అభివృద్ధి చెందుతాయని, భూములు విలువ రేట్లు పెరుగుతాయని, ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ కోరిక స్థానిక ఎమ్మెల్యే ద్వారా తీరుతుందని ఆమె అన్నారు, ఈ రోడ్డు. పనులు అభివృద్ధి చేయడం ద్వారా .ఈ ప్రాంతం సరి వేగంగా అభివృద్ధి చెందుతుందని. ఎన్నో ప్రమాదాల. జరగకుండా. నివారించొచ్చు . రోడ్డు వెడల్పు ద్వారా. మన స్థలాలకు విలువ పెరుగుతుంది. అని నేను స్వచ్ఛందంగా టీడీఆర్ బాండ్. కలెక్టర్ చేతుల మీదుగా తీసుకున్నాను . ఈ యొక్క కార్యక్రమంలో. ఆర్డీవో ఆయేషా, తహసిల్దార్ పి సత్యనారాయణ, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు. దొడ్డి శ్రీనివాసరావు. పాల్గొన్నారు

## టిడిఆర్ బాండ్లు వద్దు పరిహారం చెల్లించాలని సంతకాల సేకరణ..




అచ్యుతాపురం, జూలై 24, మేజర్న్యూస్: అచ్యుతాపురం నుండి అనకాపల్లి రోడ్డు విస్తరణలో స్థలాలు ,భూములు, ఇల్లు, షాపులు కోల్పోతున్న బాధితులకు టిడిఆర్లు వద్దు గత ప్రభుత్వ నిర్ణయించిన రేట్ ప్రకారం పరిహారం ఇవ్వాలని హరిపాలెం తిమ్మరాజుపేట గ్రామాల నిర్వాసితులతో సమావేశాలు నిర్వహించి సంతకాల సేకరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రోడ్డు విస్తరణ నిర్వాసితుల సంఘం కో కన్వీనర్ కె రామ సదాశివరావు ,రైతు సంఘం జిల్లా నాయకులు కర్రీ అప్పారావు మాట్లాడుతూ వి ఎం ఆర్ డి ఏ ద్వారా టి డి ఆర్ బాండ్లు ఇస్తామని ప్రభుత్వం మాట మార్చింది బాధితులంతా టిడిఆర్లు వద్దని బాధితులంతా ఒకే మాటగా చెబుతున్నప్పటికీ మన గోడును వినిపించుకోవడం లేదు దీనివలన నిర్వాసితులంతా రోడ్డున పడతారు ఎవరెన్ని మాయ మాటలు చెప్పిన నమ్మకుండా పరిహారం కోసమే నిర్వాసితులంతా ఐక్యంగా ఉండాలని టిడిఆర్ వలన మధ్యవర్తులు ,బిల్డర్లు కు ఉపయోగం ఉంటుంది తప్ప నిర్వాసితులకు కాదని వెంటనే టిడిఆర్ ఆలోచన విరమించుకొని 2013 భూ సేకరణ చట్టం కింద పరిహారం చెల్లించాలని లేదంటే నిర్వాసితులందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము , కొండ్రపుసోము నాయుడు, ఎస్ కన్నమ్మ నాయుడు, బుద్ధ రంగారావు, బాబూరావు, శివ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కరణం సూర్య విశ్వనాథ్ జన్మదిన వేడుకలు



అచ్యుతాపురం, జూలై 24, మేజర్ న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ కుమారుడు కరణం సూర్య విశ్వనాథ్ జన్మదినం సందర్భంగా మామిడివాడ వైసీపీ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. అభిమానులు కేక్ కట్ చేసి ఆనందాన్ని పంచుకున్నారు.ఈ వేడుకల్లో ఎలమంచిలి నియోజకవర్గ యువజన అధ్యక్షులు సింయద్రి బుజ్జి రాంబిల్లి మండల వైసీపీ సీనియర్ నేత నెట్టెం సత్యనారాయణ, మండల అధ్యక్షుడు కిషోర్, జడ్పీటీసీ సభ్యుడు ధూళి నాగరాజు, కోఆప్షన్ సభ్యుడు ధూధి నరసింహమూర్తి, పలివెల అమృతవల్లి, ఉప్పులూరి నాయుడు, ధూళి వెంకీ, మోటూరు రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సూర్య విశ్వనాథ్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన యువ నాయకుడిగా ప్రజల్లో విశ్వాసాన్ని సంపాదిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఐక్యత, ఉత్సాహం, ఆత్మీయతతో వేడుకలు అట్టహాసంగా ముగిశాయి.

# కేజీబివిలో దొడ్డిదారిన అక్రమంగా బియ్యం తరలింపు

- హాస్టల్ సిబ్బందే అక్రమంగా ఆటోకు లోడు చేస్తున్న బియ్యం.
- జిల్లా అధికారులు, ఎమ్మెల్యే ఆదేశాలకు లెక్కచేయని యస్ ఓ ?
- పిల్లలు పొట్టకొడుతున్న పట్టించుకోని విద్యాశాఖ.
- ఎవరైనా నాకు డోంట్ కేర్ అంటున్న కాంట్రాక్ట్ యస్ ఓ






**కొత్తూరు, జులై 24, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప కస్తూరిభా బాలిక విద్యాలయం నుండి దొడ్డి దారిన అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని ఒక అజ్ఞాత వాసి రహస్యం గా తీసిన వీడియో సోషల్ మీడియా లో చక్కర్లు కొడుతున్న సంఘన తీవ్ర సంచలనం కలిగిస్తోంది. ఇటీవల కేజీబివి ని పాతపట్నం ఎమ్మెల్యేమామిడి గోవిందరావు ఆకస్మికంగా తనికీ చేసిన తర్వాత తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ స్పెషల్ ఆఫీసర్ ని మందలించారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా గా పనిచేయాలని ఆదేశించారు.పిర్యాదులు వస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఎమ్మెల్యే మందలించినట్లు తెలిసింది.వసప కేజీబివి ప్రత్యేక అధికారి తీరుపై అనేక పిర్యాదులు వెల్లు వెత్తుతున్నాయి. పిల్లలకు నాణ్యమైన భోజనం పెట్టడం లేదని ఆరోపణలు విన్పిస్తున్నాయి. ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు స్పెషల్ ఆఫీసర్ తప్పనిసరిగా డ్యూటీ ఉండాలి. కానీ స్పెషల్ ఆఫీసర్ విధులకు దుమ్మాకొట్టి వెళ్లిపోతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి. యస్ ఓ విధులు సక్రమంగా నిర్వహించక పోవడం వల్ల పాఠశాలనిర్వహణ పరిస్థితి చాలా అద్వాహ్న స్థితిలో ఉందని ఆరోపణలు ఉన్నాయి. స్పెషల్ ఆఫీసర్ వేధింపులకు ఉపాధ్యాయులు సిబ్బంది రెండు మూడు గ్రూపులు గా విడిపోయినట్లు సమాచారం. తల్లిదండ్రులు తమ పిల్లలకు చూసేందుకు వచ్చిన వారిని భయ పెడుతున్నట్లు ఆరోపణలు విన్పిస్తున్నాయి.తాజాగా వసప కేజీబివి పాఠశాలలో పనిచేస్తున్న సిబ్బందే విద్యార్థుల కోసం ప్రభుత్వం సరఫరా చేస్తున్న బియ్యం పేకెట్లు సిబ్బందే ఆటోలో ఎక్కిస్తున్న దృశ్యాలు రహస్యం గా తీసి వాట్సప్, సోషల్ మీడియా లో వైరల్ గా మారాయి. ఈ వీడియో చూసిన కొత్తూరు తహసీల్దార్ బాలకృష్ణ హుటాహుటిన పాఠశాల కు వెళ్ళేటప్పటికి బియ్యం ఆటో తరలిపోయింది.జిల్లా లో ఎమ్మెల్యే లందరూ తెలుసు నని ఏమీ చేయలేరని అంటున్నట్లు సమాచారం. గత కొంత కాలం నుండి కేజీబివి పై పత్రికలలో వార్తలు , పిర్యాదులు వచ్చిన జిల్లా సమగ్ర శిక్ష అధికారులు పట్టించుకొనే దాఖలాలు పట్టించుకోక పోవడం వలన కేజీబివి నిర్వహణ పడకేసిందన్న ఆరోపణలు విన్పిస్తున్నాయి. మండల పరిషత్ సర్వ సభ్య సమసవేశంలో ప్రత్యేక అధికారి అక్రమాల పై వైస్ ప్రసిడెంట్ తులసీ వర ప్రసాదరావు తో సహా ఎంపిటిసిలు సర్పంచ్ లు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తి చర్యలు కోసంజిల్లా కలెక్టర్ కు రిపోర్ట్ పంపించాలని సమావేశం తీర్మానించింది. మండల సమావేశంలో యస్ ఓ పై చర్చ జరిగిందంటే ఆమె అక్రమాలు ఏ స్తాయిలో ఉన్నాయో చెప్పనక్కరలేదని స్పష్టమౌతోంది.ఇప్పటికైనా సంభంధిత అధికారులు కేజీబివి నిర్వహణ పై దర్యాప్తు జరిపి పాఠశాల ను ప్రక్షాళన చేసి అక్రమాల కు పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని విద్యార్థినులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

## టిడిపి చేస్తున్న దందాలపై బహిరంగ చర్చకు సిద్ధం

### టిడిపి వ్యాఖ్యలపై వైసిపి బహిరంగ సవాల్



**ఆమదాలవలస, జూలై 24, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో టిడిపి చేస్తున్న అవినీతి అక్రమాలపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగ చర్చకు వైసిపి సిద్ధంగా ఉందని ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త చింతాడ రవికుమార్ తెలిపారు. ఆమదాలవలస వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి చేస్తున్న ఇసుక, మద్యం, భూ దందాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామని బహిరంగ సవాల్ చేశారు. ఇసుక విధానంపై మీకున్న సామర్థ్యం ఎంతో ప్రజలకు తెలుసునని ఆక్షేపించారు. ఎమ్మెల్యే ఇసుక అక్రమాలపై నేరుగా స్థలం సమయం ఇస్తే ఏ ఏ ప్రభుత్వాల హయాంలో ఎవరెవరు ఎంత దందా చేశారు అన్న విషయాన్ని చర్చించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న ఇసుక అక్రమాలపై నిజా నిజాలు నిగ్గు తేల్చుకొని అప్పుడు బయటకు వచ్చి బహిరంగ చర్చకు సిద్ధం కావాలన్నారు. పాతూరు వద్ద వాటర్ వర్క్స్ కు ప్రమాదం వాటిల్లుతుందని రేపటి తరానికి మనం ఏమందిస్తున్నామో తెలియజేయాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇసుకను దోచేయటం వలన పర్యావరణం, భూగర్భ జలాలకు ఎంత ప్రమాదమో మీకు తెలుసా అని ప్రశ్నించారు. నాగావళి నదిలో ప్రవహిస్తున్న నీటిని ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తాగునీటి వనరుగా ఉండటంతో ఇటువంటి ఇసుక తవ్వకాలు ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెట్టేస్తాయని గుర్తు చేశారు. ఇప్పటికే మీ దందాలకు అమాయకులైన ప్రజలు బలయ్యారని ఇంకా ప్రజల ఆరోగ్యాన్ని కూడా మింగేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని దీనిపై చర్చకు వైసీపీ సిద్ధమన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి బొడ్డేపల్లి రమేష్ కుమార్, బూర్జ మండల ప్రతినిధి గోవిందరావు, పట్టణ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, దుంపల శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.20 లక్షల చెక్కులు మంజూరు

### నియోజకవర్గ అభివృద్ధిపై ఎన్ ఈ ఆర్ చొరవ పై సీఎం ప్రశంస



**ఎచ్చెర్ల, జూలై 24, మేజర్‌న్యూస్:** శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని మర్యాదపూర్వకంగా కలుసుకొని నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మడ్డువలస రెండవ దశ పనులు, తోటపల్లి కాలువ రెండవ దశ పనులకు నిధులు మంజూరు చేయాలని అభ్యర్థించగా, ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎచ్చెర్ల లో నైపుణ్యాభివృద్ధి కేంద్రం స్థాపనకు సంబంధించిన ప్రతిపాదనపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి వెంటనే పనులు ప్రారంభించేందుకు అధికారులను ఆదేశించారు. అలాగే ముఖ్యమంత్రి సహాయనిధి కింద నియోజకవర్గానికి రూ.20 లక్షల విలువైన చెక్కులను మంజూరు చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో ఎమ్మెల్యే చూపిస్తున్న చొరవను ముఖ్యమంత్రి ప్రశంసించారు.

# భద్రయ్యపేట కిడ్నీ బాధితులను ఆదుకుంటాం

## భీమిలి ఎమ్మెల్యే గంటా హామీ

### గ్రామంలో ఆర్వో ప్లాంట్ పెట్టడానికి ముందుకు వచ్చిన కంచర్ల రాంప్రసాద్

**పద్మనాభం, జూలై 24, మేజర్‌న్యూస్:** రెడ్డిపల్లి పంచాయతీ భద్రయ్యపేట గ్రామంలోని కిడ్నీ బాధితులకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు హామీ ఇచ్చారు. గురువారం ఎంపీపీ స్కూల్ వద్ద కిడ్నీ బాధితులతో పాటు గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న వారు ఎప్పటి నుంచి అనారోగ్యం బారిన పడ్డారు, ఆహారపు అలవాట్లు, తాగు నీటి నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. వైద్య పరీక్షలు చేయించుకున్న వారిలో ఒక వ్యక్తికే సీరం క్రియాటిన్కెన్ 4 కు మించి ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు చెప్పారు. గ్రామస్తులు తాగుతున్న నీరు నాణ్యత ప్రమాణాల స్థాయికి తగ్గట్టుగానే ఉందని.. అయినా నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం రాజమండ్రి ల్యాబ్ కు పంపామని గ్రామీణ మంచినీటి సరఫరా అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. భద్రయ్యపేట ప్రజలు కిడ్నీ సమస్యతో బాధ పడుతున్న నేపథ్యంలో వారికి రక్షిత మంచినీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్ ఏర్పాటు చేయడానికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్నేహితుడు కంచర్ల రాంప్రసాద్ ముందుకు వచ్చారు. రేవిడి



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు, సిబ్బంది స్థానికంగా మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, వైద్య సాయం అందించారు. ప్రజలకు నడుం నొప్పి.. కాళ్ల నొప్పులు.. నీరసం వంటి లక్షణాలు ఉంటే రేవిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లకు సమాచారమివ్వాలని ఎమ్మెల్యే గంటా సూచించారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్లు కోరారు. నాణ్యమైన వైద్యంతో పాటు ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని కిడ్నీ బాధితులు కోరారు. స్థానిక నాయకులు కె.దామోదరరావు, కోరాడ రమణ, కాళ్ల నగేష్ కుమార్, తాత్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, కె.లక్ష్మీ, మొకర అప్పలనాయుడు, కాళ్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్కు అంతరాయం



**సబ్బవరం, జూలై 24, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం లో సబ్బవరం-01 సెక్షన్ పరిధిలోని 33/11 కె.వి సబ్బవరం సబ్ స్టేషన్ మెయింటెనెన్స్ పని జరుగుతుంది. కావున ( శుక్రవారం ) ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటలవరకు ఆయా ఫీడర్ పరిధిలోని సబ్బవరం, ఇరువాడ , ఆసకపల్లి, పైడివాడ,గొల్లలపాలెం, తవ్వవానిపాలెం, అమృతపురం పంచాయతీల పరిధిలోని గ్రామాల వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏ పి ఈ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా ,ఎస్ రామకృష్ణ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కసింకోట డివిజన్ వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# బంగారం అపహరణ

**సబ్బవరం, జూలై 24, మేజర్‌న్యూస్:** సబ్బవరం మండలం బాటచంగాలపాలెం లో ఓ మహిళ మెడలో బంగారం అపహరణ జరిగిందని సీఐ జి రామచంద్రరావు విలేకరులకు తెలిపారు, ఆయన తెలిపిన వివరాలు ప్రకారం బాడజంగాలపాలెం గ్రామానికి చెందిన ఓ మహిళ హైవే పక్కన సర్వీస్ రోడ్లో పనిచేసుకుంటూ ఉండగా అదే సర్వీస్ రోడ్లో ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు బైక్ పై వచ్చి తన మెడలో సుమారు రెండున్నర తులాల బంగారపు తాడును లాక్కొని వెళ్లిపోయారని బొల్లం నాగలక్ష్మి ఆమె బుధవారం సాయంత్రం ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు.

## రావిపాలెం బార్కు నిర్వాసితులతో
# అనకాపల్లి ఆర్డీవో సమావేశం



**అచ్యుతాపురం, జూలై 25, మేజర్‌న్యూస్:** రావిపాలెం గ్రామంలో బార్క్ సమస్యలపై ఆర్డీవో అధ్యక్షతన గ్రామసభ ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ఆర్డిఓ మాట్లాడుతూ డి పట్టా ల్యాండ్ కి 20 లక్షలు ఇస్తున్నారు రైతులందరూ ముక్తకంఠంతో వ్యతిరేకిస్తూ 60 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరడం జరిగింది పది సంవత్సరాలు సమయం వృధా అయ్యింది కోటి రూపాయలు కూడా ఎకరా వచ్చే పరిస్థితి లేదని కో ఆప్టిటీస్ నర్మల కుమార్ తెలియ చేయడం జరిగింది ప్రతి పశువుల పాక రైతుకి ఐదు సెంట్లు స్థలమని ఇమ్మని కోరడం జరిగింది గ్రామం ఉమ్మడ అవసరం కోసం పదరెకరాల కేటాయిస్తామని ఆర్డీవో గారు వాగ్దానం ఇచ్చారు.

## ఎంపిటీసీలు గౌరవ వేతనాలు మంజూరు చేయాలి






**అచ్యుతాపురం, జూలై 25, మేజర్‌న్యూస్:** ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులు వారంతా ప్రభుత్వం ద్వారా వచ్చే నిధులను గ్రామాల్లో సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి వేచేస్తూ ఉంటారు గ్రామ అభివృద్ధిలో భాగస్వాముగా నిలుస్తుంటారు వారే ఎంపిటీసీలు ప్రతి ఎంపిటీసీకి ప్రభుత్వ నెలకి ?3,000 గౌరవ వేతనం అందిస్తుంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇంతవరకు ఎటువంటి వేతనాలు అందించలేదు ప్రజాప్రతినిధులు పట్ల కూటమి ప్రభుత్వానికి ఎందుకంత నిర్లక్ష్యము అంటూ పలువురు ఎంపిటీసీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తమకు ప్రతి నెల ఇవ్వాల్సిన గౌరవ వేతనం మంజూరు చేయడంలో ప్రభుత్వ ఎందుకు చిన్న చూపు ప్రదర్శిస్తుందో అర్థం కావడం లేదనిచీమలపల్లి,ఆవసోమవారం ఎంపిటీసీలు నగిరెడ్డి నాగేశ్వరరావు ఈత బాబురావు వాపోయారు ఇచ్చే గౌరవ వేతనం తక్కు వైనప్పటికీ సకాలంలో అందించేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని వ్యక్తం చేశారు అందించేలా చూడాలని పలువురు ఎంపిటీసీలు కోరుతున్నారు.

## ఎస్ఐను కలిసిన మండల టిడిపి నాయకులు



**దేవరాపల్లి, జూలై 24, మేజర్‌న్యూస్:** ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్థానిక ఎస్ఐ వి.సత్యనారాయణని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువుతో సత్కరించి అభినందించారు. ఎస్ఐను కలిసిన వారిలో దేవరాపల్లి మండల టిడిపి అధ్యక్షులు పెద్దాడ వెంకటరమణ, మాజీ మండల ప్రధాన కార్యదర్శి శరభాన సూర్యనారాయణ, కొరుపోలు రామలింగస్వామి తదితరులు ఉన్నారు.

## వేములపూడి హైస్కూల్‌లో
# విద్యార్థులకు చట్టాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం




**నర్సీపట్నం, జూలై 24, మేజర్‌న్యూస్:** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నర్సీపట్నం ఎస్ డి పి ఓ పోతిరెడ్డి శ్రీనివాసరావు, రూరల్ సి ఐ శ్రీమతి రేవతమ్మ, రూరల్ ఎస్ఐ పి రాజారావు మండలంలోని వేములపూడి జిల్లా పరిషత్ హైస్కూల్ లో గురువారం వివిధ చట్టాలపై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పోక్సో చట్టం, బాల్య వివాహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, రోడ్డు ప్రమాదాల నివారణ, శక్తి యాప్ ద్వారా ప్రయోజనాలు, గంజాయి నిర్మూలనపై అవగాహన కలిగించారు. గంజాయి వినియోగం వల్ల వ్యక్తిగత జీవితం, కుటుంబం మరియు సమాజంపై పడే ప్రతికూల ప్రభావాలు, గంజాయి సంబంధిత కేసులు ( ఎన్ డి పి ఎస్ చట్టం), సైబర్ మోసాలు, అలాగే మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. యువతను, విద్యార్థులను గంజాయి వంటి మత్తు పదార్థాల నుండి పూర్తిగా విముక్తం చేయడమే పోలీసులు కలిగిన ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. మెరుగైన సమాజం కోరుకునే ప్రతి ఒక్కరూ పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.

## మాక్ డ్రిల్‌లో గాయపడిన పాపకు ఆర్థిక సహాయం



**గాజువాక, జూలై 24, మేజర్‌న్యూస్:** దువ్వాడ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిడిఎల్ కంపెనీ వద్ద ఈనెల 22వ తేదీన మాక్ డ్రిల్ నిర్వహించారు. డ్రిల్ జరుగుతున్న సమయంలో ఆరు సంవత్సరాల బాలిక ప్రమాదవశాత్తు గాయపడింది. గాయపడిన పాపను వెంటనే దువ్వాడ పోలీసులు విశాఖ హాస్పిటల్ దువ్వాడ లో చేర్పించి స్వంత ఖర్చులతో వైద్యం చేయించి పాపను ఇంటికి పంపించారు. అనంతరం బాలిక తదుపరి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.25 వేల రూపాయలను గురువారం అందజేశారు . పోలీస్, ఎన్ ఎస్ జి ,బీడీఎల్ కలిసి మొత్తంగా రూ. 50,000/ లను పాప వైద్య ఖర్చుల నిమిత్తం పాప తల్లిదండ్రులకు అందజేసినట్లు దువ్వాడ పోలీస్ స్టేషన్ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు.

# వ్యవస్థలను మేనేజ్ చేసి అడ్డగోలుగా మైనింగ్ దోపిడీ

**- జి కోడూరు రాళ్ల క్వారీ రద్దు చేయాలని దళిత రైతులు**
**రెండవ రోజు నిరాహార దీక్ష - సహాయం చేయండి అని**
**దళితులు మొరపెట్టుకున్న పట్టించుకోని అధికారులు**



**నర్సీపట్నం, జూలై 24, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లా,మాకవరపాలెం మండలం జి.కోడూరు సర్వే నెంబర్ 332లో ఉన్న రాళ్ల క్వారీని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దళిత రైతులు,దళిత సంఘాలు మరియు ప్రజా సంఘాలు బుధవారం నర్సీపట్నం ఆర్డీఓ కార్యాలయం వద్ద రెండవ రోజు నిరాహార దీక్ష చేపట్టాయి. జి.కోడూరు సర్వే నెంబర్ 332లో నిర్వహిస్తున్న రాళ్ల క్వారీ వల్ల స్థానిక రైతులు, ముఖ్యంగా దళిత సామాజిక వర్గాలకు చెందిన రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళనకారులు ఆరోపించారు. వ్యవస్థలను మేనేజ్ చేసి అడ్డగోలుగా మైనింగ్ దోపిడీ చేస్తున్నారని రెండు రోజులుగా ఆర్డీవో కార్యాలయం వద్ద నిరాహారదీక్ష చేస్తున్నప్పటికీ అధికారులు పట్టించుకోలేదని దళిత రైతులు ఆవేదన చెందారు. అక్రమ క్వారీని మూసే వరకు ఉద్యమం ఆపే పరిస్థితి లేదని దళిత నాయకులు అన్నారు. క్వారీ కార్యకలాపాల వల్ల దళిత రైతులు ఎంతో నష్టపోతున్నారని పరిసర ప్రాంతాల్లో గాలి కాలుష్యం, శబ్ద కాలుష్యం మరియు నీటి వనరుల కలుషితం పెరిగాయని వారు పేర్కొన్నారు. ఈ కారణంగా వ్యవసాయ భూములు దెబ్బతినడం, పంటల దిగుబడి తగ్గడం వంటి సమస్యలు తలెత్తాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాక, క్వారీ పేలుళ్ల వల్ల గ్రామాల్లోని ఇళ్లకు పగుళ్లు ఏర్పడుతున్నాయని, స్థానికుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే రాతివారిని రద్దు చేయాలని ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు మద్దతుగా ఏఐబిఎస్పి రాష్ట్ర కమిటీ సభ్యులు బహుజన బొట్ట నాగరాజు,కాంగ్రెస్ జిల్లా ఓబీసీ చైర్మన్ బొంతు రమణ,వైయస్సార్ కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్ల చంటి, సిపిఎం నాయకులు చిరంజీవి వివిధ ప్రజా సంఘాలు నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. ధర్నాలో పాల్గొన్న సంఘాల నాయకులు తమ డిమాండ్లు నెరవేరే వరకు ఆందోళన కొనసాగిస్తామని ప్రకటించారు. అవసరమైతే జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద కూడా ధర్నా చేపడతామని వారు హెచ్చరించారు. స్థానిక రైతుల జీవనోపాధిని కాపాడేందుకు అన్ని విధాలుగా పోరాటం చేస్తామని దళిత సంఘాల నాయకులు స్పష్టం చేశారు.

# ఉద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 135వ జయంతి ఉత్సవాలు



**పాతపట్నం, జూలై 24, మేజర్‌న్యూస్:** పాతపట్నం శాఖా గ్రంథాలయం నందు గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకట రమణయ్య 135వ జయంతి ఉత్సవాలు ఘనంగా జి. సాయమ్మ గ్రంథాలయ అధికారిని అధ్యక్షతన జరిగినవి. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా విశ్రాంత గ్రంథాలయ అధికారి కాళరాజు,రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు పాల్గొని అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటమునకు పువ్వుల మాలాంకరణ గావించారు. విద్యార్థుల్ని ఉద్దేశించి విశ్రాంత గ్రంథాలయ అధికారి కాళ్ళ రాజు, అయ్యంకి వారి గ్రంథాలయ సేవలు,మహాత్మా గాంధీ పిలుపు మేరకు జాతీయ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని పల్లె పల్లెకు చేరేటట్లు కరపత్రములు,గోడపత్రములు రాతపత్రములు ద్వారా గ్రామీణ ప్రాంతంలో ఉద్యమం చేరేటట్లు చేసిన సేవలను తెలియజేశారు. పారశెల్లి రామరాజు మాట్లాడుతూ..పిల్లలు ఆటపాటలతో పాటు గ్రంథాలయంలో గల పుస్తకాల్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠకులు దుర్గారావు,భోగేశ్వరరావు,ప్రవీణ్ శంకరు,వాసుదేవరావు, సహాయకులు సోమేశ్వరరావు పాల్గొనగా గ్రంథాల అధికారిని జి. సాయమ్మ వందన సమర్పణతో ముగిసినది.

## ఎరువులపై సమాచారం కొరకు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్



**శ్రీకాకుళం, జూలై 24, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఎరువుల సరఫరా, వినియోగం పై కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ప్రాజెక్టు నియంత్రణ విభాగంలో ఈ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి కోరాడ త్రినాథ స్వామి తెలిపారు. ఎరువుల లభ్యతపై లేదా ఇతర సంబంధిత సమాచారం కోసం రైతులు 9121863788 నంబరుకు సంప్రదించవచ్చన్నారు. ప్రస్తుతం జిల్లాలో సరిపడినంత ఎరువుల నిల్వలున్నాయని, ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అవసరానికి మించి ఎరువులను వినియోగించడం వల్ల నేల సారం తగ్గడంతో పాటు దిగుబడిపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని, రైతులు ఆ విషయంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.

## రుచికరమైన ఆహారాన్ని అందించాలి

### మున్సిపల్ కమిషనర్ రామారావు



**పలాస, జూలై 24, మేజర్‌న్యూస్:** అన్న క్యాంటీన్ కు వచ్చే పేదలకు నాణ్యతతో కూడిన రుచికరమైన ఆహారాన్ని అందించాలని పలాస కాశీబుగ్గ మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు. కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గల అన్న క్యాంటీన్ ను గురువారం కమిషనర్ రామారావు అకస్మాత్తుగా సందర్శించి క్యాంటీన్ నిర్వహణ,పారిశుధ్యం,ఆహార నాణ్యతలను నిశితంగా పరిశీలించారు.బెనిఫిషియర్స్ తో క్యాంటీన్లో ఆహార నాణ్యత,రుచులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.అన్న క్యాంటీన్ కు ఆహారం కొరకు విచ్చేసిన పేద ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా నాణ్యమైన ఆహారాన్ని,సేవా భావంతో అందించడం ద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని సిబ్బందిని ఆదేశించారు.స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ఇక్కడ అన్న క్యాంటీన్ లో అందిస్తున్న ఆహార నాణ్యతను,లభ్యతను ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారని,అదే రకంగా లబ్ధిదారుల ఫోన్ నెంబర్లను,ఆహార టోకెన్లను కూడా ఆన్లైన్ చేస్తున్నామని తెలిపారు. తద్వారా ప్రభుత్వం కూడా క్యాంటీన్ నిర్వహణకు సంబంధించి లబ్ధిదారుల ఫీడ్ బ్యాక్ ను తీసుకుంటుందని వివరించారు.

## బోటు ప్రమాదబాధితునికి తక్షణ ఆర్థికసాయం

### - కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

### - శాసనసభ్యులు గొండు. శంకర్



**గార, జూలై 24, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం మృత్యకారులకు అండగా ఉంటుందని శాసనసభ్యులు గొండు. శంకర్ అన్నారు. బందరువానిపేటలో జరిగిన బోటు ప్రమాదంలో తనువుచాలించిన బడి. గజేంద్ర కు శాసనసభ్యులు గొండు. శంకర్ తక్షణ ఆర్థికసాయంగా పదివేల రూపాయలను బాధిత కుటుంబానికి అందజేసి మాట్లాడుతూ కూటమిప్రభుత్వం పేదలపాటిపెన్నిధిని, కష్టం ఎక్కడుంటే అక్కడ ప్రభుత్వం నిలబడుతుందని ఎమ్మెల్యే గొండు. శంకర్ అన్నారు. బోటు ప్రమాద కుటుంబానికి భరోసాగా నిలుస్తూ, జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కు సమాచారమందించి ప్రభుత్వం నుండి కూడా సాయమందించేలా చొరవతీసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా. చంద్ర బాబు నాయుడు, మంత్రి లోకేష్ , ఉపముఖ్యమంత్రి కొణిదెల. పవన్ కళ్యాణ్ సైతం పేదల కష్టాలను తీర్చాలనే దృఢసంకల్పంతో ముందుకు వెళ్తున్నారని, తప్పకుండా మీకు అన్ని విధాలుగా ప్రభుత్వం ఆదుకుంటుందని, నా తరుపున హామీనిస్తున్నానన్నారు. ముత్యకారులకు, వేటకు వెళ్లే కుటుంబాలకు నేను అండగా ఉంటానని, నేను కూడా మీ కుటుంబసభ్యునని, మీ కష్టాలను దగ్గరుండిచూశానని తెలిపారు. బందరువానిపేట గ్రామానికే పరిమితం కాదని, జిల్లాలో ప్రతీ మృత్యకారునికి నేను అండగానిలుస్తానన్నారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చి భరోసా కల్పించారు. ప్రమాదానికి గల కారణాలను తెలుసుకొని, బోటుకు అయ్యే సామాగ్రిని అందించేందుకు ముందుకువచ్చారు. ఈ కార్యక్రమంలో గార అధ్యక్ష బృందం, మండల, గ్రామాధికారులు, స్థానికులు, మహిళానాయకులు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఆఫీసర్‌పై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు





**కొత్తూరు, జులై 24, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప కేజీబివి స్పెషల్ ఆఫీసర్ పై వచ్చిన ఆరోపణలు పై సమగ్ర శిక్ష జి సి డి ఓ వి ఉమ, జిల్లా కో ఆర్డినేటర్ గోవిందరావు సంయుక్తంగా దర్యాప్తు నిర్వహించారు. కెజిబివి కి సమగ్ర శిక్ష అధికారులు చేరుకొన్న సమయానికి స్పెషల్ ఆఫీసర్ పాఠశాలలో లేరు. అయితే మధ్యాహ్నం యస్ ఓ పాఠశాలకు హాజరయ్యారు. విద్యార్థినులను సమావేశ పరచి వివరాలు అడిగి తెలుసు కొన్నారు. యస్ ఓ పై వచ్చిన ఆరోపణలు పై ఉపాధ్యాయులను అడిగారు. సోషల్ మీడియా లో వైరల్ అయిన వీడియో పై సిబ్బందిని ప్రశ్నించారు. దర్యాప్తు పై సమగ్ర శిక్ష అధికారులను ప్రశ్నించగా యస్ ఓ కు ఉపాధ్యాయుల మధ్య సమన్వయ లోపం ఉన్నట్లు వెళ్ళడైనట్లు వారు తెలిపారు దర్యాప్తు నివేదికను సమగ్ర శిక్ష ఏ పి సి ఇస్తామని వారు తెలిపారు. ఇది ఇలా ఉండగా ఈనెల 19 న జరిగిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో కేజీబివి యస్ ఓ పై వచ్చిన ఆరోపణలు పై జరిగిన చర్చ పై పత్రికలలో వచ్చిన వార్తలు పై మండల విద్యా శాఖది కారి స్పెషల్ ఆఫీసర్ కు నోటీస్ జారీ చేశారు.

# 'బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ'



అక్కయ్యపాలెం, జులై 24, మేజర్‌న్యూస్: విశాఖపట్నం నియోజకవర్గం 43 వ వార్డు వేదిక ఫంక్షన్ హాల్ లో 43 వ నాయకులు దుప్పలపూడి శ్రీనివాస్, జక్కంపూడి సత్యనారాయణ, ఆడారి పారుపల్లి రవి గార్ల ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా వైస్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయ కర్త కె.కె.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె .కె రాజు మాట్లాడుతూ ప్రజల ఆశావాదాన్ని ఆసరాగా తీసుకొని ప్రజలను మోసం చేసిన నాయకుడు చంద్ర బాబు నాయుడు అని మండిపడ్డారు. అధికారం కోసం అమలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి చంద్రబాబు అన్ని వర్గాలకు మోసం చేశారని మండిపడ్డారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రైతులు, మహిళల సంక్షేమానికి నిరంతరం పాటుపడ్డారని చంద్రబాబు ఎన్నికల్లో అబద్ధం హామీలతో ప్రజలు మోసం చేశారని అన్నారు. ఎన్నికలు జరిగి సుమారు ఏడాదిన్నర గడుస్తున్నా ప్రజా సంక్షేమానికి సంబంధించిన పథకాలు ఏవి అమలు చేయకపోవడంతో ప్రజలు కూటమి ప్రభుత్వం పై తీవ్ర నిరాశ తో ఉన్నారని అబద్ధ హామీలపై కుటమి ప్రభుత్వా నాయకులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై వార్డులో ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలు, చేసిన మోసాలు ప్రజలకు వివరించాలని అన్నారు. అనంతరం 2024 ఎన్నికల్లో కూటమి నాయకులు ప్రజలకు ఇచ్చిన అబద్ధపు హామీలను, చంద్రబాబు చేసిన మోసాలను ప్రజలకు స్క్రీన్ మీద వీడియో రూపంలో ప వివరించి బాబు సూరిటి మోసం గ్యారెంటీ' కరపత్రంను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస్ గారు,43 వ వార్డు నాయకులు మహాదాస్యం గోపి, బాధ శ్రీనివాస్, పద్మశేఖర్, సూరబత్తుల తిరుపతి, రాణి, రమ, ఖాదర్, మౌనిక రెడ్డీ, సూర్యారావు, బాధ గణేష్, సతీష్, బీమారెడ్డి, భీమా, సన్యాసిరావు, కనకరావు, నర్సయ్య, మహిళా నాయకురాలు మళ్ళా శ్రీదేవి ,%శ్రీ%వార్డు నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బూత్ సభ్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడిని తల్లిదండ్రులకుఅప్పగించిన పోలీసు బృందం



కశింకోట, జూలై 24, మేజర్‌న్యూస్: మండలంలోని వెదురుపర్తి గ్రామానికి చెందిన ఉల్లింగుల గౌతం అనే విద్యార్థి స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 22న బుధవారం పాఠశాలకు వెళ్లి ఉదయం 11 గంటల సమయంలో వెదురుపర్తి గ్రామం నుండి బయలుదేరి వెళ్లిపోయినట్లు గౌతం తండ్రి శేఖర్ కసింకోట పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కసింకోట సీఐ అల్లు స్వామి నాయుడు, ఎస్సై లక్ష్మణరావు స్పందించి బాలుడు ఆచూకీ కోసం ఆరా తీయగా విద్యార్థి గౌతమ్ కశింకోట బజార్ వీధి మీదుగా, స్థానిక స్టేట్ బ్యాంకు, శ్రీ పడమటమ్మ ముఖద్వారం నుండి జాతీయ రహదారి 16 గూండా ఎలమంచిలి వైపు వెళ్లిపోయినట్లు సీసీ కెమెరాలు ద్వారా గుర్తించారు. వెను వెంటనే 24 గంటల్లోపు బాలుడి ఆచూకీ తెలుసుకొని సీఐ స్వామి నాయుడు, ఎస్సై లక్ష్మణరావు బాలుడు గౌతమ్‌ని గురువారం తల్లిదండ్రులకు అప్పగించారు.

## పి. పొన్నవోలులో కొత్త ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

(సూర్య కథనానికి స్పందన)

సూర్య ఎఫెక్ట్



రావికమతం, జూలై 24, మేజర్ న్యూస్: పి. పొన్నవోలు లో కాలిపోయిన విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ స్థానంలో కొత్తదానిని గురువారం అమర్చారు . ఈ ఈ పంచాయతీలో 3 ట్రాన్స్ఫార్మర్లు మూడు నెలల క్రితం కాలిపోయి లో ఓల్టేజీ సరఫరా అవుతుంది. ఈ విషయమై లిఖిత పూర్వకమైన ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించు కోనందున సబ్ స్టేషన్ ముట్టడికి నిర్ణయించుకున్నామని సర్పంచ్ వి రాజారావు నేటి దినపత్రిక సూర్యకు తెలియజేశారు ఈ మేరకు ఈనెల 22న సబ్ స్టేషన్ ను ముట్టడించున్న గ్రామస్తులు శీర్షికన పి. పొన్నవోలు లో విద్యుత్తు వెతలపై కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన ఈపీడీసీఎల్ ఆపరేషన్ నర్సీపట్నం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అప్పారావు, మాడుగుల సబ్ డివిజన్ ఏడి సురేష్ బాబు, స్థానిక ఏ ఈ శ్రీనివాసరావులు గురువారం ఒక ట్రాన్స్ఫార్మర్ కొత్తదాన్ని గ్రామానికి పంపించారు. ఇన్చార్జి లైన్మెన్ అశోక్ ఆధ్వర్యంలో దీనిని అమర్చారు. దీంతో కొంతవరకు లో ఓల్టిజీ సమస్య తీరిందని సర్పంచ్ వి రాజారావు తెలిపారు.

# భారత్లో బ్లాక్‌చెయిన్ మీట్

### కాప్సీ ఫార్సీడ్ బ్రస్ భం విశాఖపట్నలో ప్రారంభం



విశాఖపట్నం, జూలై 24 మేజర్‌న్యూస్: ప్రపంచంలోని ప్రముఖ బ్లాక్ చెయిన్ పర్యావరణ వ్యవస్థ, వర్చువల్ డిజిటల్ ఆస్తి మార్పిడి అయిన బినాన్స్, విశాఖపట్నంలో బినాన్స్ బ్లాక్ చెయిన్ యాత్ర 2025ను విజయవంతంగా ప్రారంభించింది. ఇది బ్లాక్ చెయిన్ అవగాహన, విద్య, బాధ్యతాయుతమైన స్వీకరణను నడిపించడానికి పరివర్తన కలిగించే, దేశవ్యాప్త ప్రయాణానికి నాంది పలికింది. ఈ రంగంలో విజయం సాధించడానికి అవసరమైన కీలక నైపుణ్యాలు, కమ్యూనిటీ ఆధారిత వృద్ధి ప్రాముఖ్యత, వ్యవస్థాపకులు సమ్మిళిత, స్థిరమైన పర్యావరణ వ్యవస్థలను ఎలా పెంపొందించుకోవచ్చో వక్తలు చర్చించారు. ఈ సందర్భంగా రికార్డెంట్ సహ వ్యవస్థాపకుడు అండ్ సీఈఓ విన్నీ పాట్రో మాట్లాడుతూ... తాము టెక్నాలజీలో అత్యంత పరివర్తన చెందిన కాలాల్లో ఒకదాని ద్వారా జీవిస్తున్నామన్నారు. బ్లాక్చయిన్ నుండి ఏఐ, వికేంద్రీకృత మౌలిక సదుపాయాల వరకు, ఆవిష్కరణ వేగం వేగవంతమవుతోందన్నారు. ప్రతి పరిశ్రమలో కొత్త అవకాశాలు ఉద్భవిస్తున్నాయన్నారు. డిజిటల్ ప్లాట్ఫారమ్ల తదుపరి తరంగం మరింత బహిరంగంగా, తెలివైనదిగా, వినియోగదారు-కేంద్రీ కృతంగా ఉంటుందన్నారు. ఇది డెవలపర్లు, వ్యవస్థాపకులకు మాత్రమే కాకుండా, మనం ఎలా జీవిస్తున్నాము, పని చేస్తామని, కనెక్ట్ అవుతామనే దాని భవిష్యత్తును రూపొందించాలని చూస్తున్న ఎవరికైనా ఉత్తేజకరమైన సమయమన్నారు.

# నేను పోస్ట్ మాన్ మాత్రమే

## : జోన్ 6 జోనల్ కమిషనర్ శేషాద్రి



గాజువాక, జులై 24, మేజర్‌న్యూస్: నేను పోస్ట్ మాన్ ను మాత్రమే అని జోన్ 6 గాజువాక జోనల్ కమిషనర్ బి.ఆర్ శేషాద్రి అన్నారు. గాజువాక బీసీ రోడ్ లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి దర్జాగా నిర్మాణం చేపట్టిన కబ్జాదారులపై ఏమి చర్యలు తీసుకున్నారని మేజర్ న్యూస్ ప్రతినిధి కమిషనర్ ను ప్రశ్నించారు. గాజువాకలో ప్రభుత్వ భూముల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలపై కమిషనర్ ను వివరణ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విషయమైనా తన దృష్టికి వచ్చినప్పటికీ తాను చేసేది ఏమీ లేదని, తన వద్దకు వచ్చిన విషయాలను సంబంధిత అధికారులకు పంపే పోస్ట్ మాన్ డ్యూటీ మాత్రమే తనదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకొచ్చే ఫిర్యాదులు, ఇతర శాఖల నుంచి వచ్చే విషయాలను తిరిగి సంబంధిత అధికారులకు పంపడమే జోనల్ కమిషనర్ గా తన ఉద్యోగం అన్నారు. అక్రమ నిర్మాణాల విషయమై అసిస్టెంట్ సిటీ ప్లానర్ తో మాట్లాడాలని ఆయన చెప్పడం విశేషం. ఈ నేపథ్యంలో జోనల్ కమిషనర్లు అలంకారప్రాయంగా మారారని చెప్పక తప్పదు. గ్రేటర్ మహా విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో జోనల్ కమిషనర్ల పాత్ర ఏమీ లేదని గతంలోనూ, ప్రస్తుతం జోనల్ కమిషనర్లు వాపోతూనే ఉన్నారు.

# విద్యార్థినులకు 'చారిటీ బాక్సు' సాయం

## – అక్కచెల్లెళ్ళ ఉన్నత చదువులకు చేయూత

## – ఫీజుల నిమిత్తం రూ.50 వేలు అందజేత



విశాఖపట్నం, జూలై 24 మేజర్‌న్యూస్: ఇద్దరూ ఆడపిల్లలే పుట్టారన్న కారణంతో భర్త నిరాదరణకు గురైన ఓ తల్లి తన పిల్లల ఉన్నత చదువుల కోసం 'చారిటీ బాక్సు'ను ఆశ్రయించింది. పెద్దమ్మాయి బీఎస్సీ నర్సింగ్, రెండో అమ్మాయి హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతున్నారు. వీరిద్దరి చదువుల నిమిత్తం చారిటీ బాక్సు ప్రతినిధులు గురువారం మొదటి దఫా రూ.యాభై వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా చారిటీ బాక్సు కోశాధికారి పొట్నూరు వెంకట శివప్రసాద్ మాట్లాడుతూ ఎంతగా ఆధునికత వైపు పరుగులు పెడుతున్నా ఆలోచనలలో ఇంకా మార్పు రావడం లేదన్నారు. ఇప్పుడు ఆడ, మగ అనే తేడా లేదని చెప్పారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలు కూడా అన్ని రంగాలలో దూసుకుపోతున్నారన్నారు. అయినా, ఆడ పిల్లలు పుట్టారన్న ఉద్దేశంతో భార్యను, పిల్లలను వదిలేయడం ఆవేదన కలిగిస్తుందన్నారు. ఈ విషయంలో సమాజంలో మార్పు రావాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు.చారిటీ బాక్సు ప్రతినిధి పొట్నూరు వెంకట రమణ మాట్లాడుతూ తల్లిదండ్రుల నీడన ఆనందంగా బతకాల్సిన పిల్లలు ఇలా నిరాదరణకు గురికావడం బాధాకరమన్నారు. ఇటువంటి చర్యలను ఎవరూ హర్షించరన్నారు. లింగ భేదాన్ని తుడిచి పెట్టాలన్నారు. లింగ సమానత్వానికి మద్దతుగా నిలవాలన్నారు. ఆడపిల్లల పట్ల వివక్షత తొలగించనంత వరకు సమాజాభివృద్ధి సాధ్యం కాదన్నారు. అట్టడుగున ఉన్న వారికి అండగా నిలవడమే చారిటీ బాక్సు లక్ష్యమన్నారు. నిరాశ్రయులు, అభాగ్యుల కన్నీరు తుడవాలన్న ఉద్దేశంతో అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లక్కోజు నూకరాజు పాల్గొన్నారు. వసతి గృహానికి ఫ్యాన్ వితరణ పెదవాల్తేరులో ఉన్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహానికి చారిటీ బాక్సు ఆధ్వర్యంలో ఒక ఫ్యాన్ అందజేయడం జరిగింది. ఈ వసతి గృహంలో ఉన్న ఫ్యాన్ గత కొన్ని రోజులుగా పని చేయడం లేదు. దీంతో ఆ హెూమ్ మేనేజర్ వినతి మేరకు ఈ ఫ్యాన్ ఇచ్చాం.

# 4 కిలోల గంజాయి పట్టివేత



**టెక్కలి, జులై 24, మేజర్‌న్యూస్:** స్థానిక పోలీసులు నిర్వహించిన దాడుల్లో 4.075 కిలోల గంజాయితో నలుగురిని అరెస్టు చేశారు. హైవే పరిధిలో ఉన్న బీహార్ దాబా జంక్షన్ దరిలో పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రం సౌత్ 24 పరగణాల జిల్లా గొసాబా, పశ్చిమ ఆరంపూర్ గ్రామాలకు చెందిన గోపాల్ సర్దార్, సుమన్ దాస్, మహాదేబ్ నాయక్, సుమన్ మండల్ 4.075 కేజీల గంజాయిని రెండు మోటార్ సైకిళ్లపై తరలిస్తున్నట్టు గుర్తించారు. వారిని అదుపులోకి తీసుకుని పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితులు బెంగళూరులో పెయింటింగ్, ఫుడ్ డెలివరీ బాయ్ పనులు చేస్తూ చెడు వ్యసనాలకు బానిసయ్యారు. దీంతో ఒడిశాలోని జాజిపూర్ పరిధిలో గంజాయి కొని బెంగళూరులో విక్రయించేందుకు తీసుకువెళుతుండగా పోలీసులు అరెస్టు చేశారు.

# అచ్చుతానందన్ మృతి సిపిఎం పార్టీకు తీరని లోటు




**పలాస, జూలై 24, మేజర్‌న్యూస్:** సిపిఎం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు,కేరళ మాజీ ముఖ్యమంత్రి వి యస్ అచ్చుతానందన్ మృతి సిపిఎం పార్టీకు తీరని లోటని ఆయన ఆశయ సాధనకై కృషి చేయడం ద్వారానే ఆయనకు ఘనమైన నివాళులు అర్పించిన వారమవుతామని పలువురు వక్తలు అన్నారు.కాశీబుగ్గ లో గల సిపిఎం కార్యాలయంలో గురువారం సంతాప సభ నిర్వహించారు.ముందుగా ఎపి జీడి రైతు సంఘం జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్ కుమార్,సిపిఎం నాయకులు ఎన్ గణపతి అచ్చుతానందన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అచ్చుతానందన్ అనారోగ్యంతో మృతి చెందారని,కార్మికుడు,నాయకుడుగా పార్టీలో చేరి ముఖ్యమంత్రి స్థాయికి ఎదిగారని గుర్తు చేశారు.ప్రస్తుతం సిపిఎం పార్టీలో పోలిట్ బ్యూరో సభ్యుడుగా కొనసాగారని,ఆయన మృతి సిపిఎం పార్టీకి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో బత్తిని ప్రసాద్,తెప్పల రాజు,జుత్తు.లోకనాదం,జుత్తు.రాజారావు,యన్.ఢిల్లేశ్వరి,జె భాగ్యలక్ష్మి, జి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్పై డ్వామా పీడీ విచారణ



**పాతపట్నం, జూలై 24, మేజర్‌న్యూస్:** మండలంలోని బూరగాం ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కుమారి పుల్లాయ్ అక్రమాలకు పాల్పడ్డారంటూ గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు బూరంగాం గ్రామ సచివాలయంలో ఎంపీడీవో పి.చంద్ర కుమారి సమక్షంలో గ్రామ సభ నిర్వహించి, పీడీ బి. సుధాకరరావు విచారణ చేపట్టారు. విచారణ నేపథ్యంలో రెండు వర్గాలు విడిపోయి, ఇరువర్గాల మధ్య తోపులాట ఏర్పడింది. సర్పంచ్ ప్రతినిధి ప్రహారాజపుల్లాయ్పై పలువురు చేయి చేసుకున్నారు. దీంతో పోలీసులు జోక్యంతో సద్దుమనిగింది. ఉపాధి పనులకు వెళ్లకుండా ఫీల్డ్ అసిస్టెంట్ భర్త క్రిష్ణపుల్లాయ్ పేరుతో తన ఖాతాలో జబ్బులు జమఅవుతున్నాయని, ఫీల్డ్ అసిస్టెంట్ జాబ్ కార్డులకు, ఉపాధి పని కల్పించడానికి డబ్బులు అడుగుతుందని గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై పీడీ ఉపాధి వేతనదారులను ఒక్కొక్కరిని పిలిచి విచారణ చేపట్టారు. ఫీల్డ్ అసిస్టెంట్ నివేధిక తయారు చేసి, ఉన్నతాధికారులకు నివేధిస్తున్నట్లు పీడీ తెలిపారు. ఏపీఓ సురేష్, ఎస్ఐ బి.లావణ్య, సర్పంచ్ బిజిలిపుల్లాయ్, లోలుగు నర్సునాయుడు, గ్రామ పెద్దలు, వేతనదారులు పాల్గొన్నారు.

# మత్స్య శాస్త్రవేత్త బాలకృష్ణకు రాష్ట్ర స్థాయి అవార్డు




**ఆమదాలవలస, జూలై 24, మేజర్‌న్యూస్:** కృషి విజ్ఞాన కేంద్రంలో మత్స్య శాస్త్రవేత్త డాక్టర్ సిహెచ్ బాలకృష్ణ రాష్ట్ర స్థాయిలో ఉత్తమ శాస్త్రవేత్తగా అవార్డు అందుకున్నారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం 57 వ స్నాతకోత్సవంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా ఈ అవార్డును విజయవాడలో గురువారం అందుకున్నారు. ఆక్వా కల్చర్ లో నూతన సాంకేతిక పద్ధతులను రైతులకు వివిధ విస్తరణ, శిక్షణకార్యక్రమాల ద్వారా శాస్త్రవేత్త బాలకృష్ణ అందజేశారు. చేపల, రొయ్యల సాగులో వచ్చే వ్యాధులను సకాలంలో గుర్తించడం వాటి నివారణలో రైతులకు సహకార మత్స్య సహకార సంఘ సభ్యులకు అవగాహన కల్పించి సూచనలు అందించారు. జిల్లాలో చేప పిల్లల పెంపకాన్ని ప్రోత్సహించి, పరిశోధనలు, ప్రముఖ జర్నల్ లో పరిశోధన పత్రాలు సమర్పించారు. వీటన్నింటినీ పరిగణించి ఉత్తమ శాస్త్రవేత్తగా ఎంపిక చేయడం జరిగింది. ఉత్తమ శాస్త్రవేత్త అవార్డు అందుకున్న బాలకృష్ణను కెవికె ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కే.భాగ్యలక్ష్మి, ఇతర శాస్త్రవేత్తలు, కుటుంబ సభ్యులు, మిత్రులు అభినందించారు.

# మెలియాపుట్టి గ్రంథాలయంలో అయ్యంకి జయంతి



**మెలియాపుట్టి, జూలై 24, మేజర్‌న్యూస్:** గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 135వ జయంతి వేడుకలు గురువారం మెలియాపుట్టి గ్రంథాలయంలో జరిగాయి. తొలుత ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి అనురాధ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె మాట్లాడుతూ... అయ్యంకి వెంకటరమణ 24 జులై 1890లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం తాలూకా బిక్కవోలు మండలంలో జన్మించారు. గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతము విశేష కృషి చేశారు. గ్రంథాలయ ఉద్యమకారుడుగా, గ్రం థాలయ పితామహుడుగా పేరుగాంచారని అన్నారు. గాంధీ పిలుపుమేరకు స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని పల్లె పల్లెకు చేర్చారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో నీలిమ ,జయంతి ,హేమలత తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య జయంతి వేడుకలు



**కోటబొమ్మాళి, జూలై 24, మేజర్‌న్యూస్:** గ్రంథాలయోద్యమ పితామహుడు అయ్యంకి వెంకటరమణయ్య 135 వ జయంతి వేడుకలు గురువారం కోటబొమ్మాళి శాఖా గ్రంథాలయములో జరిగాయి. తొలుత ఆయన చిత్రపటానికి ఎంపీపీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి కె. రామక్రిష్ణ మాట్లాడుతూ అయ్యంకి వెంకటరమణ 24 జుల్కై 1890లో తూర్పుగోదావరి జిల్లా రామచంద్రాపురం తాలూకా బిక్కవోలు మండలంలో జన్మించారు. గ్రంథాలయ ఉద్యమంలో జీవితాంతము విశేష కృషి చేశారు. గ్రంథాలయ ఉద్యమకారుడుగా ,గ్రంథాలయ పితామహుడుగా పేరుగాంచారని అన్నారు. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయులు దుర్గాప్రసాద్ గారు గ్రంథాలయ సహాయకులు సూరమ్మ , విద్యార్థులు పాఠకులు పాల్గొన్నారు.

# కొత్తూరు సచివాలయ ఉద్యోగులకు సన్మానం



**కొత్తూరు, జులై 24, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండల కేంద్రం లో పని చేస్తూ బదిలీ పై వెళ్ళినసచివాలయ ఉద్యోగులను మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు, యంపిడిఓ నీరజ సన్మానించారు. స్థానిక సచివాలయం లో పనిచేస్తున్న డిజిటల్ అసిస్టెంట్ శ్రావణ్ రాజు , వెల్ఫేర్ అసిస్టెంట్ కుప్పిలి లక్ష్మీనారాయణ , ఆర్థికల్చర్ అసిస్టెంట్ కే బి యస్ దివాకరరావు,చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు సర్పంచ్ పడాల కృష్ణవేణి పాల్గొన్నారు. గ్రామస్తులు సమక్షంలో నిర్వహించారు.మండల అధికారులు, సిబ్బంది, కూటమి నేతలు పాల్గొన్నారు.

# భారత వాయు సేన ఉద్యోగాలకు దరఖాస్తు

## జిల్లా ఉపాధి కల్పనాధికారి కె. సుధ



**శ్రీకాకుళం, జూలై 24, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వానికి చెందిన సికింద్రాబాద్ కమాండింగ్ ఆఫీసర్ వారు, అగ్నిపథ్ వాయు కంబాటెంట్ నోటిఫికేషన్‌ను విడుదల చేశారని, దీనికింద భారతీయులైన స్త్రీ, పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నారని, జిల్లా ఉపాధి కల్పనాధికారి కె. సుధ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు 02 జూలై 2005 మరియు 02 జనవరి 2009 మధ్య జన్మించినవారు అర్హులన్నారు. ఇంటర్ (MPC గ్రూప్) లేదా, డిప్లోమా (పాలిటెక్నిక్) లేదా ఇంటర్ ఒకేషనల్ లో 50% మార్కులు మరియు ఇంగ్లిష్‌లో కనీసం 50% మార్కులు కలిగి ఉన్న వారు ఈ నెల 31వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు https://airmenselection.cdac.in, https://agnipatvayu.cdac.in వెబ్ సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## పెదబరడ ఆశ్రమ పాఠశాలలో టెన్త్, ఇంటర్మీడియట్ ఓపెన్ అడ్మిషన్స్

**- ఈ నెల 30 వరకు గడువు.**

**- కో ఆర్డినేటర్/ ప్రధానోపాధ్యాయుడు చంద్రబాబు**




**చింతపల్లి, జూలై 24, మేజర్‌న్యూస్:** చింతపల్లి మండలంలోని పెదబరడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో టెన్త్, ఇంటర్మీడియట్ ఓపెన్ అడ్మిషన్స్ జరుగుతున్నట్లు పాఠ శాల కోఆర్డినేటర్, ప్రధానో పాధ్యాయులు వంతల చంద్రబాబు ఒక ప్రకటనలో తెలిపారు ఈ మేరకు. ఈ నెల 30 వ తేది వరకు గడువు ఉన్నట్లు ఆయన వివరించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఆయన కోరారు. పూర్తి వివరాలకు 8332936703, 7569225462 నెంబర్ లకు ఫోన్ చేసి, వివరాలు తెలుసుకోవచ్చునని ఆయన అన్నారు..

## 87వ వార్డులో ఎలక్ట్రికల్ ఏఈతో పర్యటించిన కార్పొరేటర్ జగన్



**గాజువాక, జులై 24, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డు పరిధిలో ఎలక్ట్రికల్ ఏఈ వీరరాజు తో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం (జగన్) గురువారం వార్డ్ లో పర్యటించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ వార్డులో లో వోల్టేజ్ తో ఇబ్బంది పడుతున్న ప్రాంతాలను పరిశీలించి అక్కడ తక్షణమే కొత్త ట్రాన్స్ఫార్మర్లు వేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రజలకు అవసరమయ్యే ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు విజయరామరాజు, మాజీ హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా వర్ధంతి



**భీమునిపట్నం, జూలై 24, మేజర్‌న్యూస్:** స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గుర్రం జాషువా వర్ధంతి సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సురేఖ,అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కి సురేఖ గారు మాట్లాడుతూ గుర్రం జాషువా నవయుగ కవి చక్రవర్తి అని అనగారిన వర్గాల నుంచి వచ్చిన కవి కవిత్వాన్ని ఆయుధంగా చేసుకొని మూఢాచారాలు పై తిరగబడ్డారని ఈ సందర్భంగా ఆమె తెలియజేశారు.

# కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా ఐక్య ఉద్యమాలను మరింత బలోపేతం చేయాలి

## - పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి



**ఉక్కునగరం, గాజువాక, జులై 24, మేజర్‌న్యూస్:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేడు దేశంలోనూ రాష్ట్రంలోనూ విద్య,వైద్యం, మౌలిక వసతులు, ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటీకరణ చేస్తున్న సందర్భంగా దానికి వ్యతిరేకంగా ప్రజలు, కార్మిక వర్గం పెద్ద ఎత్తున ఐక్య ఉద్యమాలను మరింతగా బలోపేతం చేయాలని పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణమూర్తి పిలుపునిచ్చారు. గురువారం స్టీల్ సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కునగరం స్టీల్ సిఐటియు కార్యాలయంలో సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆర్ నారాయణమూర్తి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్యం, మౌలిక వసతులు, ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీకరించడం వంటి ప్రజా,కార్మిక వ్యతిరేక చర్యలను మరింత వేగంగా అమలు చేస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. విద్యను కార్పొరేటీ కరణ చేయడం ద్వారా భవిష్యత్ తరం అంధకారంలోకి వెళుతుందని ఆయన వాపోయారు . సరైన సమయంలో వైద్యం ప్రజలకు అందకపోవడంతో తమ విలువైన ప్రాణాలను వారు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు అవసరమైన ఉపాధిని కల్పిస్తున్న ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రైవేటు వారికి అప్పగించడం ద్వారా ఉపాధిని కోల్పోయి ప్రజలు ఉగ్రవాదం వైపు మరులుతారని తద్వారా దేశంలో అశాంతి నెలకొని ప్రజలు శాంతిని కోల్పోతారని ఆయన అన్నారు. కనుక ప్రజలకు వీటిపై అవగాహన కల్పించవలసిన గురుతర బాధ్యత మేధావులు, కవులు, కళాకారులు, కార్మిక వర్గం తీసుకొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

స్టీల్ సిఐటియు గౌరవాధ్యక్షులు జె అయోధ్యరామ్ మాట్లాడుతూ దేశంలోనే కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ స్టీల్ ఉద్యమం జరుగుతుందన్నారు . ఇది పుట్టింది మొదలు నేటి వరకు ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్య పోరాటాలతో ప్రతిఘటిస్తోందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ పోరాటానికి పీపుల్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి తమ సహకారాన్ని అందించడం ద్వారా ఈ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేశారని ఆయన అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్లాంట్ ను ఒక ప్రయోగశాలగా మార్చి నిర్వీర్యం చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ సమయంలో కార్మిక వర్గం లో ఉద్యమం పట్ల జరుగుతున్న అపోహలను దూరం చేయడానికి మేధావులు, కవులు, కళాకారులు ముందుకు రావాలని ఆయన అభ్యర్థించారు. మన అభ్యర్థనను మన్నించిన కార్మిక పక్షపాతి అయిన ఆర్ నారాయణ మూర్తి మన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయడానికి సహకరించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఈ ఉద్యమం ద్వారా భావితరాలకు ఉపాధి లభిస్తుందని కనుక దీనిని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి యు రామస్వామి, కె గంగాధర్, పుల్లారావు, కె బాలశౌరి, శ్రీనివాస్, లోకేష్, ఆర్ రాజేశ్వరరావు, మహేష్, వి ప్రసాద్ తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ఖరీఫ్ సీజన్ కు సాగు నీరు ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టాలి

## మండలి సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 24, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఖరీఫ్ రైతాంగానికి అవసరమైన పూర్తస్థాయిలో సాగునీరు అందించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ నీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ అధ్యక్షతన జిల్లాలో ఖరీఫ్ కు సంబందించి రైతులకు సాగునీరు అందించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై అనకాపల్లి, యలమంచిలి, వి మాడుగుల శాసనసభ్యులతో మరియు నీటిపారుదల శాఖ మరియు వ్యవసాయ శాఖ అధికారులతో జిల్లా సాగు నీటి పారుదల సలహా మండలి సమావేశం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ జలాశయలాల నుండి సాగు నీరు విడుదల చేయుటకు తేదీలు ఖరారు చెయ్యడం జరిగిందని తెలిపార. ముందుగా రిజర్వాయర్లల్లో నీటి నిల్వలు పెంచి శివారు ప్రాంతాలకు సైతం నీరు చేరేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ ఖరీఫ్ సీజనులో సాగునీటికి ఎక్కడ ఆటంకం కలగకుండా తక్షణమే అవసరమైన చోట మరమ్మత్తులు చెయ్యాలని అధికారుల ను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి రైతులకు అవసరైన సూచనలు సలహాలు అందించాలనలి అన్నారు . ఉత్తరాంధ్ర సుజాల స్రవంతి మరియు పోలవరం ఎడమ కలువ పనుల ప్రరోగతి పై సమీక్షించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామక్రిష్ణ మాట్లాడుతూ శారదా నాదిపై పాడైన ఆనకట్టలు మరియు గేట్లు, కాలువ షట్టర్లు వంటి వాటికీ వెంటనే మరమ్మత్తులు చేయించాలని కోరారు. సమాసంలోనే పాల్గొన్న మాడుగుల శాసన సభ్యులు బండారు సత్యన్నారాయణ మూర్తి మాట్లాడుతు ఎన్టీఆర్ మరియు ఊటీ గెడ్డ జలాశయల మిగులు పనులు త్వరతగతిన పూర్తిచేయ్యాలన్నరు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ మాట్లాడుతూ సాగునీటి కాలువలు చెరువులను అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లా కలెక్టర్ చొరవతో జిల్లా ఖనిజా నిధులతో అనకాపల్లి, అచ్చుతాపురం, మునగపాక మండలాల్లో పూడిక తీత పనులు చేయించి కాలువల పునరుద్దరణ చేసినందుకు జిల్లా సాగునీటి సంఘాలు ఆధ్యక్షులు, ఉప అధ్యక్షులు హర్షం వ్యక్తం చేసినారు. ఈ సమావేశంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా నీటి పారుదల శాఖ పర్యవేక్షణ ఇంజనీర్ స్వర్ణ కుమార్, కార్యనిర్వహణ ఇంజనీర్ ఎ. త్రినాథ్, నర్సీపట్నం ఆర్డీఓ వి వి రమణ, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రావు, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి జి రామ రావు, జలవనరుల శాఖ ఇంజనీళ్లు మరియు సాగునీటి సంఘాల అధ్యక్షులు ఉప అధ్యక్షులు మరియు ప్రోజెక్ట్ కమిటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు పొంగుతున్న వాగులు...

### ఇబ్బందులు పడుతున్న మారుమూల గ్రామాల ప్రజలు.





**చింతపల్లి, జులై 24, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఏజెన్సీ లో గత కొద్ది రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా వాగులు పొంగి పొర్లుతున్నాయి. ఈ. మేరకు మారుమూల గిరిజన గ్రామాలకు సరి అయిన రహదారి సౌకర్యాలు లేక, వాగు లను దాట లేక మన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఏజెన్సీలో విపరీతంగా కురుస్తున్న వర్షాలు కారణంగా వాగులు అధికంగా పొంగి పొర్లుతున్నాయి. దీంతో, ప్రధాన రహదారి నుంచి మారు మూల గ్రామాలకు వెళ్లే కొన్ని రహదారులు వాగులపై ఆధారపడి ఉన్నాయి. కొన్ని చోట్ల, ప్రజల సౌక ర్యార్థం గ్రామాలకు వెళ్లే మార్గ మధ్యలో ప్రభుత్వం కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణాలు చేపట్టి ప్రయాణ సౌకర్యం కల్పించినా, మరికొన్ని గ్రామాలకు పూర్తి స్థాయిలో రహదారి సౌకర్యాలు లేవు. .ప్రస్తుతం కురు స్తున్న వర్షాలు కారణంగా వాగులు పొంగి ప్రవహిస్తుండటంతో మన్య ప్రజలు రోజు వారీ అవసరాల కోసం కూడా బయటకు రాలేని పరిస్థితి నెలకొంది. .అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు చేరుకోవడమూ కష్టంగానే మారింది. ముఖ్యమైన పనులన్నీ వాయిదా వేస్తూ, వాగులు ఎప్పుడు తగ్గుతాయా ? అని, ఆయా గ్రామాల ప్రజలు ఎదురు చూస్తున్నారు. మన్య ప్రాంత పరిస్థితులపై ప్రభుత్వ అధికారుల దృష్టిసారించి, పూర్తిస్థాయిలో రహదారి సౌకర్యాలు, కల్పించాలని, ఆయా ప్రాంతాల గిరిజనులు కోరుచున్నారు.

### పేద ప్రజల సంక్షేమమే

## కూటమి ప్రభుత్వ లక్ష్యం

### సుపరిపాలన ప్రచారంలో గంటా



**పద్మనాభం, జులై 24, మేజర్‌న్యూస్:** పేద ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం పద్మనాభం మండలం సుంకరపేటలో ఇంటింటికి వెళ్లి ఆయన ప్రజలను కలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే సంక్షేమం ఆగిపోతుందని ఎన్నికల్లో వైసీపీ విష ప్రచారం చేసిందన్నారు. అధిక పెన్షన్.. ఇంట్లో పిల్లలందరికీ తల్లికి వందనం.. మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు.. ఇలా చెప్పిన ప్రతి హామీ అమలు చేసి ప్రజల మన్ననలు పొందామని తెలిపారు. మొదటి ఏడాదిలో అందించిన సంక్షేమ పథకాలతో పాటు.. చేపట్టిన అభివృద్ధి పనుల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. పథకాలు అందుతున్నాయా, లేదా అని ఆరా తీయడం సహా స్థానికంగా ఉన్న సమస్యలను కూడా అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కోరాడ రమణ, మాజీ జెడ్పిటిసి కసిరెడ్డి దామోదరరావు, కాళ్ల నగేష్ కుమార్, తాట్రాజు అప్పారావు, బి.ఆర్.బి. నాయుడు, పద్మనాభం ఎంపీటీసీ కంటుబోతు లక్ష్మీ నాయుడు, కాళ్ల సత్యనారాయణ, పాండ్రంగి అప్పలరాజు, రామరాజు, మొకర అప్పలనాయుడు, కంటుబోతు ఎర్రి నాయుడు, నందీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మార్టూరులో పొలం పిలుస్తోంది కార్యక్రమం



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 24, మేజర్‌న్యూస్:** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా మార్టూరు గ్రామంలో స్థానిక సర్పంచ్ రెవిన్యూ నాయుడు అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి పి రంగాచారి మాట్లాడుతూ వరి నారుమడులను పరిశీలించిన పెదప జింకులోపం కనుగొన్నట్టు గ్రామసభలో పాల్గొన్న రైతులకు తెలిపారు. దీని నివారణకు జింక్ సెల్ఫీ ఐదు గ్రాములు లీటర్ నీట్ కి కలిపి 50 లీటర్ల జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చేసినట్లయితే జింక్ లోపాన్ని సవరించవచ్చని తెలియజేశారు మరియు పశుగ్రాసానికి యూరియా వాడొద్దని దానివల్ల అనర్థాలు పశు వులకి అలాగే మనుషులకు అనారోగ్యాలు వస్తాయని చెప్పారు దమ్ము చేసేటప్పుడు వారిలో కచ్చితంగా ఒక ఒక బస్తా డి ఏ పి మరియు 20 కేజీలు పొటాషిని వేసినట్లయితే వారిపై నాణ్యంగా ఎదుగుతుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రావణి జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

### భద్రయ్యపేట కిడ్నీ బాధితులకు

## నాణ్యమైన వైద్యం అందిస్తాం

### భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్



**పద్మనాభం, జూలై 24, మేజర్‌న్యూస్:** మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో గల భద్రయ్యపేట గ్రామంలోని కిడ్నీ బాధితులను భీమిలి జనసేన పార్టీ ఇంచార్జ్ డాక్టర్ పంచకర్ల సందీప్ పరామర్శించారు. గ్రామంలో ఉన్న కిడ్నీ బాధితులకు నాణ్యమైన వైద్యం అందించే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఎంపీపీ స్కూల్ వద్ద కిడ్నీ బాధితులతో పాటు గ్రామస్తులతో ఆయన మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా ఉద్దానం ప్రాంతంలో కిడ్నీ బాధితుల కోసం పనిచేసిన అనుభవం తనకు ఉందని, భద్రయ్యపేట గ్రామంలో కూడా అదేవిధంగా పనిచేస్తానని ఆయన తెలిపారు. అంతేకాకుండా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కుటుంబాలకు ప్రభుత్వం నుండి అన్ని విధాలుగా సహాయం అందేలా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లి, పూర్తి పరిష్కారం అందేలా చూస్తానని ఆయన గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అంతవరకు కూడా గ్రామంలో ఉన్న ప్రజలందరూ వైద్యుల సూచన మేరకు వైద్య పరీక్షలు చేయించుకుని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భీమిలి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురిమిన రామస్వామి నాయుడు(శ్రీను), జనసేన బూత్ కన్వీనర్ శాఖరి శ్రీనివాసరావు, విశాఖ జిల్లా జనసేన ప్రోగ్రామ్ కమిటీ నెంబర్ వి.బి.నాయుడు,పద్మనాభం మండల జనసేన నాయకులు సోమేశ్వరరావు,ముద్దాడ సూరప్పడు,నల్లి బంగారు నాయుడు,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ పర్యటన సందర్భంగా భారత్-యుకె ఎఫ్‌టిఎ

## 'మేక్ ఇన్ ఇండియా'కు కొత్త శకం: టివిఎస్ మోటార్



**విశాఖపట్నం, జూలై 24 మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల అధికారిక బ్రిటన్ పర్యటన సందర్భంగా భారత్-యుకె స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ)పై సంతకం చేయడాన్ని టివిఎస్ మోటార్ కంపెనీ ఈరోజు స్వాగతించింది. ఈ మైలురాయి ఒప్పందం 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 60 బిలియన్ డాలర్ల నుండి 120 బిలియన్ డాలర్లకు రెట్టింపు చేస్తుందని భావిస్తున్నారు మరియు ప్రధానమంత్రి విక్షిత్ భారత్ దార్శనికతను సాకారం చేసుకోవడంలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగు.ముఖ్యంగా భారత ప్రభుత్వ ప్రధాన 'మేక్ ఇన్ ఇండియా' చొరవ కింద, భారతీయ తయారీ మరియు డిజైన్ కోసం కొత్త ప్రపంచ సరిహద్దులను తెరవడానికి ఎఫ్‌టిఎ సిద్ధంగా ఉంది. టివిఎస్ మోటార్ కంపెనీకి, ఐకానిక్ బ్రిటిష్ బ్రాండ్‌ను వ్యూహాత్మకంగా కొనుగోలు చేసిన తర్వాత, యుకెలో నార్టన్ మోటార్‌సైకిల్స్ యొక్క కొత్త శ్రేణిని ప్రారంభించడానికి సిద్ధమవుతున్న సమయంలో ఈ ఒప్పందం వస్తుంది. ఈ ఎఫ్‌టిఎ ను స్వాగతిస్తూ, టివిఎస్ మోటార్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సుదర్శన్ వేణు మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోడీ యొక్క విక్షిత్ భారత్ దార్శనికత మరియు భారతదేశాన్ని ప్రపంచ తయారీ మరియు డిజైన్ శక్తి కేంద్రంగా మార్చాలనే ఆయన అచంచలమైన నిబద్ధత మాకు ఎంతో ప్రేరణనిచ్చింది. భారత్-యుకె స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేయడం ఒక కీలకమైన క్షణం - ఇది భారతీయ కంపెనీలు 'మేక్ ఇన్ ఇండియా'ను ప్రపంచానికి తీసుకెళ్లడానికి కొత్త సరిహద్దులను తెరుస్తుంది. ఈ సంవత్సరం కొత్త నార్టన్ వాహనాలను ప్రారంభించడం పట్ల మేము చాలా సంతోషిస్తున్నాము, ఇది భారతదేశం మరియు UK మధ్య వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా ప్రయోజనం పొందుతుంది. ఇది మా ప్రపంచ ఆశయాలకు శక్తినిస్తుంది మరియు ప్రపంచ స్థాయి ఉత్పత్తులు మరియు బ్రాండ్‌లను నిర్మించాలనే మా సంకల్పాన్ని బలపరుస్తుంది."భారత్-యుకె ఎఫ్‌టిఎ భారతీయ కంపెనీలు తమ ప్రపంచ పాదముద్రను విస్తరించడానికి అపారమైన అవకాశాలను సృష్టిస్తుందని మరియు ఒక పెద్ద వేదికపై దేశం యొక్క ఆవిష్కరణ మరియు ఇంజనీరింగ్ నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి అపారమైన అవకాశాలను సృష్టిస్తుందని టివిఎస్ మోటార్ విశ్వసిస్తుంది.

## మోసకారి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలంతా నిలదీయాలి: శంబంగి



**బొబ్బిలి, జూలై 23, మేజర్ న్యూస్:** ప్రజలను మోసం చేసే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని ఆ కూటమికి చెందిన నాయకులు గ్రామాల్లోకి వస్తే ఆరు గ్యారంటీ లు ఎక్కడ అని నిలదీయాలని మాజీ ఎమ్మెల్యే శంభంగి వెంకట చిన అప్పలనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే శంభంగి పట్టణం లోని నాలుగు వ వార్డు లో విస్తృత ప్రచార కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అబద్ధాలు ఆడి మోసాలతో అధికారం చేపట్టడం చంద్రబాబు నాయుడును మించిన నేత ప్రపంచంలోనే ఉండరంటూ తీవ్రంగా విమర్శించారు. గత ప్రభుత్వ పథకాలను కాపీ కొట్టి, జగన్ ప్రవేశపెట్టిన అమ్మ ఒడిని కూడా కాపీ కొట్టి ఎన్నికల్లో బూటకపు హామీలను ప్రచారం చేసి తీరా అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే బుద్ధి చెప్పాలంటూ ఆయన పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు కావస్తున్న సూపర్ సిక్స్ పథకాల్లో ఏ ఒక్క పథకం కూడా ప్రజలకు అందన పరిస్థితి ఏర్పడి ప్రజలకు మోసం చేసిన ఘనపాటి చంద్రబాబునాయుడు ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఒంటరిగా పోటీ చేస్తే అధికారంలోకి రానని ముందే గ్రహించిన చంద్రబాబు నాయుడు జనసేన, బిజెపి పార్టీతో జతకట్టి సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తానని చంద్రబాబు ఫోటోతో పాటు పవన్ కళ్యాణ్ ఫోటోలతో బాండ్లను తయారు చేసి అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలన్నీ తమది గ్యారెంటీ అని ఎన్నికల హామీలను ప్రచారం చేసిన చంద్రబాబు నాయుడు ఒక్క పథకమైన అమలు చేయలేక పోయాడని విమర్శించారు. తల్లికి వందనం పథకం కూడా వైకాపా ధర్నాలు చేసి నిరసన కార్యక్రమాలు చేపట్టడం వల్లే అరకొర నిధులు విడుదల అయ్యాయని, అవి కూడా 67 లక్షల మందికి పథకం లబ్ధి చేకూర్చాల్సి ఉండగా 17 లక్షల మందికే వేసి మిగిలిన వారికి మొండి చేయి చూపెట్టారంటూ కూటమి ప్రభుత్వ తీరును శంభంగి ఎండగట్టారు. వైకాపా అధికారంలో లేకపోయినప్పటికీ, ఎమ్మెల్యేగా తాను ఓడిపోయినప్పటికీ గ్రామ గ్రామానికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన మోసాలను, ప్రజలకు జరిగిన అన్యాయాలను వివరించేందుకే గ్రామాలను సందర్శిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలు అమలయ్యే వరకు వైకాపా ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుందని ప్రజలు కూడా అప్రమత్తంగా వ్యవహరించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా మద్దతుదారులకే ఓట్లేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చై ర్మన్ సావు వెంకట మురళి కృష్ణ, కౌన్సిలర్ చోడిగంజి రమేష్ నాయుడు, వార్డు ఇన్ చార్జి కాసా వేణుగోపాల్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు ఇంటి గోపాలరావు, ఆయా వార్డు కౌన్సిలర్ లు, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## జాయింట్ ఎల్.పి.ఎం వన్ టైం ఫీజు మినహాయింపు గడువు పొడిగింపు



**అనకాపల్లి, జూలై 24 మేజర్‌న్యూస్:** జాయింట్ ఎల్.పి.ఎం ( ల్యాండ్ పార్సిల్ మ్యాప్) సబ్ డివిజన్ కొరకు ఆన్లైన్‌లో (మీ సేవ/గ్రామ, వార్డు సచివాలయం) ద్వారా దరఖాస్తు చేసిన అభ్యర్థులకు, గతంలో అమలులో ఉన్న వన్ టైం ఫీజు మినహాయింపు గడువు మరొక ఆరు నెలలు, అంటే తేది 31.12.2025 వరకు పొడిగించబడిందని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ (లాండ్స్-IV) శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వారు G.O. Rt. No.755, తేది 23.07.2025 ద్వారా ఉత్తర్వులు జారీ చేసినట్లు పేర్కొన్నారు. కావున, ఈ వన్ టైం ఫీజు మినహాయింపు ప్రయోజనాన్ని పొందేందుకు జిల్లాలో అర్హులైన దరఖాస్తుదారులు నిర్ణీత గడువులోగా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

## సమాజ సేవలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలి



**రామభద్రపురం, జూలై 24 మేజర్ న్యూస్:** గ్రామపంచాతీలలో ఇళ్ల పన్నుల వసూళ్లకు ప్రత్యేక పోర్టల్లోను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని డిప్యూటీ ఎంపీడీవో మరడ వెంకటరమణ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఆగస్టు 1 నుంచి ఆన్లైన్ ద్వారా ఇంటి పన్నుల వసూళ్లు చేపడతామని తెలిపారు. దీనిపై పంచాయతీరాజ్ కమిషన్ నుంచి ఆదేశాలు వచ్చాయని, స్వర్ణ పంచాయతీ పోర్టల్లో యజమాని వివరాలు, ఆధార్, మొబైల్ నెంబరు ఆన్లైన్ చేసి నిర్ధారించుకుంటామని తెలిపారు. దీనిపై పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. అలాగే గ్రామ పంచాయతీల్లో అపారిశుధ్యం నిర్మూళనకు ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ వర్షాకాలంలో వ్యాధులు రాకుండా ఉం డేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా మంచినీటి పథకాల క్లోరినేషన్ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ చొక్కాపు శ్రీరాములునాయుడు పాల్గొన్నారు.

## బాబు షూరిటీ-మోసం గ్యారంటీ



**మెంటాడ, జూలై 24 మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమంలో భాగంగా గురువారం జయతి, ఇప్పలవలస, చింతాడవలస వైయస్సార్సీపి మండల పార్టీ అధ్యక్షులు రాయపల్లి రామారావు ఎంపీపీ రెడ్డి సన్యాసినాయుడు పాల్గొన్నారు. వైసీపీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు మేనిఫెస్టోనులో అబద్దాల హామీలు ఇంటింటికి తిరుగుతూ ప్రజలకు గుర్తుకు చేస్తూ చంద్రబాబు గారు చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొకటి ప్రజలకు వివరించి అందుతునాయా అని అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఫించన్లు తప్ప ఏ పథకం అందడం లేదని మహిళలు మండల నాయకులు దృష్టికి తీసుకువచ్చారు. వైసీపీ సాలురు నియోజకవర్గమహిళ అద్యక్ష్యులు సిరిపురపు నాగమణి యువజన అధ్యక్షుడు పొట్టింగి అచ్చుత రావు వైస్ ఎంపీపీలు సారిక ఈశ్వరరావు, పొట్టింగి దుర్గ సీనియర్ నాయకులు లెంక రత్నాకర్, సర్పంచ్ బెవర మహీశ్వరి, వీరునాయుడు బాయి అప్పారావు, గేదిల సతీష్ గేదిల రామకృష్ణ వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు లచ్చిరెడ్డి అప్పలనాయుడు ఉప సర్పంచ్ కలిశెట్టి నారాయణరావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యూ జెడ్10ఆర్ స్మార్ట్‌ఫోన్ ఆవిష్కరణ

### అధిక పని తీరు కలిగిన స్మార్ట్‌ఫోన్ బ్రాండ్

**విశాఖపట్నం, జూలై 24 మేజర్‌న్యూస్:** ఐక్యూ తన తాజా స్మార్ట్‌ఫోన్ ఐక్యూ జెడ్10ఆర్ ను ఈ రోజు అధికారికంగా ఆవిష్కరించింది. సృష్టించడాన్ని, వ్యక్తీకరించడాన్ని, పంచుకోవడాన్ని ఇష్టపడే కొత్త తరం కంటెంట్ క్రియేటర్ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ఈ డివైస్ కెమెరా, పనితీరు, డిజైన్ పరంగా పూర్తిగా లోడెడ్ అనుభూతిని అందిస్తుంది. ఐక్యూ జెడ్10ఆర్ ముఖ్యంగా దాని సెగ్మెంట్‌లో అగ్రస్థానంలో నిలిచే 32ఎంపీ 4కే ఫ్రంట్ కెమెరాతో అందరినీ ఆకర్షిస్తోంది. ఇది అద్భుతమైన సెల్ఫీలు, వ్లాగ్స్, రీల్స్ కోసం అత్యుత్తమంగా పని చేస్తుంది. ఇందులో ఏఐ ఎరేజ్, ఏఐ ఫొటో ఎన్హాన్స్, మల్టీ ఫోకస్ పోర్ట్రెట్, అండర్ వాటర్ మోడ్ వంటి స్మార్ట్ కెమెరా ఫీచర్లు అందుబాటులో ఉన్నాయి. వీటి వల్ల ఎప్పుడైనా ఎక్కడైనా కంటెంట్ సృష్టించడం ఎంతో సులభం అవుతుంది.

## హామీలు ఘనం..పరిపాలన శూన్యం

### బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో బడ్డు కొండ





**పూసపాటిరేగ, జూలై 24, మేజర్ న్యూస్:** మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వాన్ని ఆ నాయకులు గ్రామాల్లోకి వస్తే ప్రభుత్వ పథకాలపై ప్రజలు నిలదీయాలంటూ మాజీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల వైకాపా ఇన్చార్జ్ బడ్డుకొండ అప్పలనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. వైకాపా అధిష్టానం ఆదేశాల మేరకు మండలంలోని పూసపాటి పాలెం, కొప్పెర్ల, వెల్దురు, తిప్పలవలస, కోనాడ, లంకలపల్లి పాలెం పంచాయితీలలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ ప్రచార కార్యక్రమం గురువారం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో కూటమి ప్రభుత్వ పాలనపై బడ్డుకొండ విరుచుకుపట్టారు. జగన్ ప్రభుత్వంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయగా, సూపర్ సిక్స్ పేరుతో ఆరు హామీల పేరుతో బాబు అబద్ధపు హామీలతో గద్దినెక్కాక ఆ హామీలు ఏమయ్యాయి అంటూ బడ్డు కొండ ప్రశ్నించారు. చంద్రబాబు పగ్గాలు చేపట్టి 14 నెలల వ్యవధి అయినప్పటికీ ఒక్క తల్లికి వందనం తప్ప మిగిలిన పథకాల ఊసే ఎత్తడం లేదని బొడ్డు కొండ విమర్శించారు. ఒక్క తల్లికి వందనం పథకం కూడా వైకాపా చేసిన పోరాట ఫలితమేనని, ఆ పథకం కూడా రాష్ట్రంలో 67 లక్షల మంది లబ్ధిదారులకు వేయాల్సి ఉండగా, 17 లక్షల మందికే తల్లుల ఖాతాల్లోకి వేసి మిగిలిన వారికి ముందు చేయి చూపడం చంద్రబాబు మోసానికి తార్కాణం అన్నారు. మిగిలిన పథకాలు కూడా వెయ్యకుండా మోసం అంటూ అబద్దపు పాలనతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం కూటమి ప్రభుత్వం చేస్తుందని ఈ మోసకారి ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు ప్రజలకు అండగా ఉంటాం అంటూ బడ్డు కొండ భరోసా ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశామంటూ ఓటమి నాయకులు గ్రామాల్లో ప్రచారం చేస్తున్నారని, ఏ పథకాల్లో అమలు చేశారో ప్రజలు నాయకులను నిలదీయాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉండగా జగన్ ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, మరి ఇప్పుడు అధికారంలో ఉన్న లోకం నాగ మాధవి 100 రోజుల్లో 100 కంపెనీలు తెచ్చి ?5,000 మందికి ఉపాధి కల్పిస్తానని హామీలు ఇచ్చి మోసాలతో ఎమ్మెల్యే అయ్యారని నియోజకవర్గానికి ఎన్ని కంపెనీలు వచ్చాయో నిరుద్యోగ యువతకు చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా బడ్డుకొండ ఎమ్మెల్యే బూటకపు హామీలను తప్పుపట్టారు. అమెరికా నుంచి వ్యాపారం చేసుకునేందుకు వచ్చిన ఎమ్మెల్యే వ్యాపార వ్యామోహమే తప్ప సామాన్యుల కష్టసుఖాలు ఏమి తెలుస్తాయంటూ విమర్శించారు. కొందరు సర్పంచులు ఏదో ఆశించి జనసేన పార్టీలో చేరినప్పటికీ వెళ్లిన వారి కైనా ప్రభుత్వ నిధుల ద్వారా ఆ గ్రామాల అభివృద్ధి చెందాయ అని ఆ నాయకులను ప్రశ్నించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆ ప్రజా ప్రతినిధులు అంతా రహదారులు, సచివాలయాలు, మౌలిక సదుపాయాలతో కూడిన అభివృద్ధిని చేసినప్పటికీ ఆ నాయకులు ఇప్పుడు వారి లబ్ధి కోసం పురుగు పంచన చేరడం ఎంతవరకు సమంజసం అన్నారు. ప్రజలు ఇవన్నీ ఆలోచించి సచ్ఛీలత గల నాయకులను, గ్రామాల అభివృద్ధికి అందుబాటులో ఉండే నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైకాపా మద్దతుదారులను ఎన్నుకోవాలని ఈ సందర్భంగా బడ్డ కొండ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా మండల అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు, ఎంపీపీ ప్రతినిధి మహంతి శ్రీనివాసరావు, జడ్పిటిసి ప్రతినిధి జనార్ధన రావు, వైస్ ఎంపీపీలు రమేష్, చంటి రాజు, వైకాపా ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు, నాయకులు పుప్పాల లక్ష్మీనారాయణ, బావిశెట్టి నారాయణరావు, త్రినాధరావు, సర్పంచులు కొత్తకోట శ్రీరామ్, జిల్లా మత్స్యకార సహకార సంఘం అధ్యక్షులు చిన్నప్పన్న తదితరులు పాల్గొన్నారు.